VISALAANDHRA VIJAYAWADA Phone No. 374

నూతన విద్యా సంవత్సరం! వెంటనే చేరండి!!
కామేశ్వర్ ట్యుటోరియల్ కాలేజి
కామేశ్వరి ఆండుకో మేడమీద - రాజగోపాలాచారి వీధి.
విజయవాడ - 2.
ఆంధ్ర మెట్రిక్ - ఎస్. ఎస్. ఎల్. సి.
తరగతులకు శిక్షణ యివ్వబడును.
ఉద్యోగులకు, ఇతరులకు రాత్రి తరగతులు ప్రత్యేకం.
ఇతర వివరములకు
పి. వి. ఆర్. శర్మ, ప్రిన్సిపాల్

26.4.59
700256

DIGAMBARLAL
Abid Road,
HYDERABAD-DN
NEWSPAPER SUPPLIER

విశాలాంధ్ర

సంపుటి 8 | విజయవాడ • ఏప్రిల్ 26 1959 • ఆదివారం | సంచిక 17

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టరు నెం. 193

ఆంధ్రప్రదేశ్‌లో అంతట ప్రదర్శనం — ఒకే ఒక ఆట
ఈ సదవకాశం జారవిడిచినా మళ్ళీ దొరకదు
ఏలూరు ఎగ్జిబిషన్ థియేటర్‌లో
(ఎగ్జిబిషన్ మైదానం)
ది 30-4-59 రాత్రి 9-30 గం.లకు గురువారం
గౌ॥ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు (ఎం. పి.) అధ్యక్షత
శ్రీ ఉదయ శంకర్ పార్టీవారి
నృత్యనాటిక ప్రదర్శనములు
రేట్లు రు 10/-, రు 5/-, రు 3/-, రు 1/-
మీ టిక్కెట్లు ముందుగానే రిజర్వు చేసుకొనండి
అధ్యక్షులు A. వీరాస్వామిరాజా.

చైనా సైన్యాధిపతికి లేఖలు వ్రాసినట్లు దలైలామా ఒప్పుకోలు

ఈ విషయం తనతో చెప్పారని ముస్సోరీ పత్రికా గోష్ఠిలో ప్రధాని నెహ్రూ వెల్లడి

టిబెట్ సమస్యా పరిష్కారానికి తోడ్పడే వాతావరణాన్ని సృష్టించడమే ప్రభుత్వ విధానమని వివరణ

ముస్సోరి, ఏప్రిల్ 24

టిబెట్‌లోని చైనా మిలిటరీ కమాండర్‌కు తాను లేఖలు వ్రాసిన మాట నిజమేనని దలైలామా తనతో చెప్పినట్లు ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

టిబెట్టులోని చైనా సైన్యాధిపతికి దలైలామా లేఖలు వ్రాసినమాట నిజమేనా అని ఒక విదేశీ విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు. శనివారం దలైలామాతో నెహ్రూ సమావేశం జరిపిన తర్వాత యీ పత్రికా గోష్ఠి [illegible].

"అయితే ఈ విషయమై (లేఖల విషయమై) నేనాయన్ను అడగలేదు. ప్రసంగవశాత్తూ యీ ప్రస్తావన వచ్చింది" అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ప్రశ్న: దలైలామా ఏమిచెప్పారో మీరు తెలుపుతారా?

నెహ్రూ: ఓ, అలాగే; ఆ లేఖలు వ్రాయడానికి రెండు కారణాలున్నాయని దలైలామా నాకు చెప్పారు. ఈ విషయమై నేనాయన్ను ప్రశ్నించలేదు. అయితే అన్నింటికంటె ప్రగాఢ [illegible] నేను ఊహిస్తున్నాను. ఏమంటే, ఆయన చాలాక్లిష్టదశలో చిక్కుకున్నట్లు నాకు తోస్తోంది. ఓవైపున చైనా వారితో సంబంధాలు తెగిపోకుండా చూడాలని ఆయన ప్రయత్నిస్తూ వచ్చారు. ఫలితంగా ఏదో ఒక పరిష్కారం కుదురుతుందని ఆయన ఆశించినట్లు తోస్తుంది. కాని పరిస్థితి విషమించింది. [illegible] ఏమి చేయాలో తోచక ఆయన ఆ విషయమై [illegible] వ్రాశారు.

ప్రశ్న: [illegible] టిబెట్ స్థానిక ప్రభుత్వం [illegible] ఏర్పడ్డాయా?

నెహ్రూ: స్థానిక మంత్రివర్గంలో [illegible] దలైలామా ఒక వైపున చైనా వారితో సంబంధాలు తెగిపోకుండా ప్రయత్నిస్తూ వచ్చారని, మరోవైపు టిబెట్ అధికారాలు, సంప్రదాయాలు అన్నిటినీ కాపాడుకోవాలని కోరుకున్నారని నేను అభిప్రాయపడుతున్నాను. అటువంటి అంతర్గత కలవరం ఆయనలో చెలరేగిందని నా అభిప్రాయం.

"మార్చి 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు దలైలామా, ఆయన పరివారమూ లాసా విడిచివెళ్లాలని ఉద్దేశంతో వున్నట్లు కన్పించదు. ఆరోజు రాత్రి 10 గంటల తర్వాతనే వారు లాసానగరం విడిచిపెట్టారు.

ఏదో ఒక పరిష్కారం కోసం ఆయన ఆశ పెట్టుకున్నారు. తేజ్‌పూర్‌లో దలైలామా చేసిన ప్రకటనను బట్టి, దలైలామా భవనంపై కాల్పులు ప్రారంభించారు (ఇందుకు కారణం ఏమైనా కానివ్వండి), దలైలామా, ఆయన పరివారంపై ఈఘటన ప్రభావం చాలావుందని చెప్పవచ్చును. ఆతర్వాత వారు రెండుగంటల్లో భవనంవిడిచివెళ్లి పోయారు. శాస్త్రానికివారు తమతో ఎక్కువ వస్తువులు కూడా తెచ్చుకున్నట్లు కన్పించదు.

"దలైలామా, నేను చక్కగా సంభాషించుకున్నాం. ఇది చాలా ఉపయోగకరమైనదని నేను భావిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రశ్న: అంతకుముందు పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, దలైలామాను చూడ్డానికి పంచన్‌లామాను ఆహ్వానించవలసిందిగా మీరుచేసిన ప్రకటనను దలైలామాకు చెప్పారా?

నెహ్రూ: క్షమించండి. ఈ విషయం ఆయనతో చెప్పడమే మర్చిపోయాను (నవ్వు)! నేను విషయం తెలియచేద్దా మనుకున్నాను గాని, నిజంగా మర్చిపోయాను.

ప్రశ్న: ఈ వార్తను దలైలామా పత్రికల్లో చూస్తారులెండి.

[illegible] కూడా వచ్చారు.

ప్రశ్న: దలైలామా లాసా విడిచి వస్తున్నప్పుడు దలైలామా ఫొటోగ్రాఫర్ ఆయన్ని ఫొటో తీసిన చిత్రాన్ని మీరు చూశారా?

నెహ్రూ: అటువంటి విషయం నాకు తెలియదు.

ప్రశ్న: టిబెట్ సమస్యా పరిష్కారం గూర్చి మీరు దలైలామాతో ఏమైనా చర్చించారా?

నెహ్రూ: పరిష్కారం అనేది తలనుంచి పుట్టదు. దేశంగాని పరిష్కారానికి దారితీసే వాతావరణాన్ని సృష్టించడానికి తగ్గ అవకాశాన్ని సృష్టించడం మాత్రం చెయ్యగలం.

అట్లాచేసి సమావేశం నాలుగు గంటలు పట్టిందని కాని సంభాషణ జరిగిన కాలం మాత్రం వాస్తవానికి రెండు గంటలేనని శ్రీ నెహ్రూ చెప్పారు. మిగతా రెండు గంటలు అనువాదాలకే తీసుకొన్నారు.

టిబెట్‌లో సంస్కరణల ప్రసక్తి

టిబెట్‌లో సంస్కరణలు కావాలని దలైలామా వాంఛిస్తున్నారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, టిబెట్‌లో సంస్కరణలు రావాలనే కోరుకుంటున్నట్లు దలైలామా ఇండియాకు వచ్చినప్పుడు నాతో చెప్పారు. టిబెట్ ఆధ్యాత్మికంగా బాగా అభివృద్ధి చెందిన దేశమని, కాని సాంఘికార్థికంగా అంతగా వెనుకబడ్డ దేశమని కూడా ఆయన నాతో చెప్పారని శ్రీ నెహ్రూ అన్నారు. ఆనాడు చెప్పిన విషయాన్నే ఆయన ఈనాడూ చెబుతున్నారు.

ప్రశ్న: దలైలామాతో మీరు మరో సారి సమావేశం జరుపాలనుకుంటున్నారా?

నెహ్రూ: మరో సమావేశాన్ని ఏర్పాటు చేసుకోలేదు. అయితే బహుశా నేను మరికొంత కాలం తర్వాత తిరిగి కలుసుకోవచ్చునన్నారు.

ఆ తర్వాత శ్రీ నెహ్రూ తన గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ, టిబెట్ సమస్య చాలా క్లిష్టమైనదిగా, ప్రమాదకరంగా తయారైందన్నారు. దలైలామాకట్ల ప్రజలు అన్నిరకాల సానుభూతిని ప్రకటించవచ్చునని, కాని ఆయన తన ఆశ్రమాన్ని ఏవిధంగానూ దుర్వినియోగం చేయరాదని చెప్పారు. దలైలామా మన శాంతికి, స్వాతంత్ర్యానికి ప్రజలు అవకాశం యివ్వాలన్నారు.

"ఎవరేమి చెప్పినా పంచశీల సూత్రాలు శిరోధార్యమైనవే. భారతదేశం పంచశీల మార్గం నుండి ఒక్కఅడుగు కూడా వెనుకకు వేయదని శ్రీ నెహ్రూ అన్నారు. ఈమధ్య గురించి ఇతరులు చెప్పే విషయాలను అంగీకరించవలసిన అవసరం ఉండదు. ఏది ఏమైనప్పటికీ పంచశీల సూత్రాలను మేము గౌరవిస్తాము అని ఉత్తరోత్తరా గౌరవించగలమని నా అభిప్రాయం అన్నారు.

దలైలామాకు స్వాతంత్ర్యం వుండాలని, అనుమతిస్తే ముస్సోరీలో ఎక్కడికి వెళ్లాలన్నా వెళ్ళవచ్చునని, అవసరమైతే ముస్సోరీ బయటికి కూడా వెళ్ళవచ్చునని తాను దలైలామాతో చెప్పినట్లు నెహ్రూ తెలియజేశారు.

కేంద్రమంత్రి కుమారుని, అరెస్టు?

ఎగుమతి - దిగుమతి వ్యాపారంలో జరిగిన కుంభకోణం దృష్ట్యా

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కేంద్రప్రభుత్వంలోని ఒకమంత్రి కొడుకుని స్పెషల్ పోలీసుశాఖవారు అరెస్టుచేసినట్లు తెలుస్తోంది.

ఈ అరెస్టు న్యూఢిల్లీ అశోకహోటల్ వద్ద శుక్రవారంనాడు జరిగినట్లు తెలుస్తోంది. ఎగుమతి - దిగుమతి వ్యాపారానికి సంబంధించిన అనేక అక్రమాలలో ఇతని హస్తం వున్నట్లు కన్పించడంతో ఈ అరెస్టు సంభవించిందని తెలియవచ్చింది.

అరెస్టయిన వ్యక్తిని యిక్కడినుంచి బొంబాయికి తీసుకువెళ్ళినట్లు కూడా తెలుస్తోంది.

టిబెటన్ వసనగల్లో మోసగాళ్ళు!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

దలైలామా తరఫున తేజ్‌పూర్‌లో వెలువడ్డ ప్రకటనకు సంబంధించిన విషయాలు యిప్పుడిప్పుడే మరికొన్ని బయట పడుతున్నాయి. ఈ విషయాల్ని గూర్చి "న్యూఏజ్" వారపత్రిక "డైరీస్టు" యిలా వ్రాస్తున్నారు:

"దలైలామాతరఫున తేజ్‌పూర్‌లో వెలువడ్డ ప్రకటనను టిబెటన్ భాషలో చదివినవారు దలైలామాతో వున్న రిమ్‌షీహుర్ కాంగ్ లాకాంగ్. దీన్ని ఇంగ్లీషులోకి తర్జుమా చేసినవారు జగ్మె పందాపాంగ్.

"'రిన్‌షి' దలైలామా బృందంలో 'జూనియర్ ఆఫీసరుగా' ఎంపికచేసుకున్నారు". నా స్నేహితుడొకడు వుండబట్టలేక "మీ పూర్వచరిత్ర ఏమిటని" ఆయన్ని అడిగాడు. ఇందుకు, దలైలామాతో కలిసి తాను 1956 లో భారతదేశానికి వచ్చానని, అప్పటినుండి తిరిగి టిబెట్ వెళ్ళలేదని ఆయన పెద్ద గొప్పగా చెప్పుకున్నాడు! పందాపాంగ్ మాదిరిగానే ఇతనుకూడా కాలింపాంగ్‌లోనే నివసిస్తున్నట్లు తెలుస్తోంది

అంతట నా స్నేహితుడు ఈవిషయమై ఒక ప్రభుత్వ ఉన్నతాధికారిని కూడా అడుగగా, ఈ ఇద్దరూ దలైలామాతో వచ్చినవారు కారని, "బహుశా వారు కాలింపాంగ్ నుండే వచ్చివుండాల"ని ఆయన చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలో పుల్లి ఏరుకుంటున్న ఒకభారతీయున్ని పాక్ పోలీసులు దౌర్జన్యంగా ఎత్తుకు పోయారు.

ఆంధ్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 24

హైదరాబాద్ కృష్ణా నిర్మాణబోర్డు చట్టాన్ని ఆంధ్రకు కూడా వర్తింపచేసే విషయమై ఆంధ్ర మంత్రివర్గం నేడు చర్చ జరిపింది

ఈ చట్టాన్ని గతంలో హైదరాబాద్ ప్రభుత్వం చేసినప్పటికీ అది అమలులోకి రాలేదు. అందుచేత బోర్డును ఏర్పరచలేదు. ఈ చట్టాన్ని ఆంధ్రకు కూడా వర్తింపచేసిన తరువాత బోర్డును ఏర్పాటుచేస్తారు. ఈ చట్టం రాబోయే ఆంధ్ర శాసనసభ సమావేశాలలో చర్చకు వస్తుంది.

మంత్రివర్గ సమావేశంలో వేతనాల కమిటీ సిఫారసులపై మంత్రివర్గ ఉపసంఘ నివేదికను చర్చించలేదు. ఈ నివేదిక ఇంకా సంసిద్ధంకాలేదని తెలుస్తున్నది.

మంత్రివర్గ సమావేశం యీసారి మే నెలలో విశాఖపట్నంలోని వాల్తేరు కొండలపైనగల విశ్రాంతి భవనంలో జరుగుతుందని తెలుస్తోంది. సముద్రమట్టానికి వాల్తేరు ఐదువందల అడుగుల ఎత్తున ఉండటంవలన ఇక్కడ వేడి చాలా చల్లగా ఉంటుందనీ, మధ్యతరగతి ఉద్యోగులకు కూడా సౌకర్యాలు కల్గించనున్నారనీ తెలుస్తోంది (వి. వి)

బరౌని నూనె శుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

రష్యా సాయంతో బీహార్ రాష్ట్రంలో బరౌనివద్ద నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పే విషయమై సోవియట్ ప్రభుత్వంతో భారతప్రభుత్వం తుది సంప్రదింపులను కొనసాగించనున్నదని నేడు లోక్‌సభలో గనులు, ఇంధనాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాళవ్యా తెలియజేశారు.

ఇతర దేశాలు చెప్పిన షరతులకంటే సోవియట్ షరతులు భారతదేశానికి చాలా అనుకూలంగా వున్నాయని కూడా మంత్రి చెప్పారు.

రష్యా - నేపాల్ ఆర్థిక ఒడంబడికపై సంతకాలు

ఖాట్మండు, ఏప్రిల్ 24

నేపాల్ - సోవియట్ ఆర్థిక సహాయ ఒడంబడికపై నేపాల్ రాజధాని ఖాట్మండులో నేడు ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒడంబడిక ప్రకారం సోవియట్ యూనియన్ 3 కోట్ల రూపాయల మేరకు నేపాల్‌కు ఉచితంగా సహాయం చేస్తుంది.

ఒడంబడికపై నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ [illegible], భారత నేపాల్ దేశాల్లోని సోవియట్ రాయబారి [illegible] సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ప్రకారం సోవియట్, నేపాల్‌లో ఒక జలవిద్యుత్కేంద్రాన్ని, ఒక పంచదార ఫ్యాక్టరీని, సిగరెట్ యంత్రంతో సహా ఒక సిగరెట్ ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. నేపాల్ దేశంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలుపుతూ ఒక రోడ్డును నిర్మించేందుకు సర్వే చేయడానికి, ఒక హాస్పిటల్ నిర్మాణంలో సహకరించేందుకూ కూడా సోవియట్ అంగీకరించింది.

కేరళలో కులకక్షల నివారణ పద్ధతి

తిరువనంతపురం, ఏప్రిల్ 23

తిరుమార్ జిల్లాలోని మన తాలా, కుజదయ్యూర్ ప్రాంతాలలో కుల కక్షలవల్ల ఏర్పడ్డ పరిస్థితిని గూర్చి విచారించడానికై కేరళ న్యాయమంత్రి శ్రీ కృష్ణయ్యర్ రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో ఒక సమావేశం జరిపారు. పరిస్థితి విషమించకుండా తగు చర్యలు తీసుకోడానికి ఈ సమావేశం ఉద్దేశింపబడ్డది.

కాంగ్రెసు, ముస్లింలీగు, పి. యస్. పి., కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

చర్చల అనంతరం సమావేశంవారు పరిస్థితిని అదుపులో వుంచడానికి ఈ క్రింది మూడు సూత్రాలను అంగీకరించారు.

1. కుల ప్రచారం, (ముస్లిం [illegible]) వారు ఎట్టి ఊరేగింపు జరుపరాదు, (2) సాయంత్రం 4, 5 గంటలకన్నా తప్ప తిరిగి [illegible] ఏ రోడ్డైనా సరే ఊరేగింపు తీయవచ్చు (3) ప్రొద్దు గ్రుంకిన తరువాత ఊరేగింపులు సాగనివ్వకూడదన్న విషయమై శాంతిభద్రతల దృష్ట్యా అధికారులు చర్చిస్తారు

ఇరాక్ సౌష్ఠవానికి కమ్యూనిస్టుపార్టీ పథకం

బాగ్దాద్, ఏప్రిల్ 24

ఇరాక్ రిపబ్లిక్ రాజధాని బాగ్దాద్‌లో శాంతి దళాల మహాసభ ఇటీవల బ్రహ్మాండంగా జరిగింది. కాసిం ప్రభుత్వ సుస్థిరతకు ఈ మహాసభ విజయం మరింత దోహదం చేసింది.

ఈ శాంతి దళాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రముఖపాత్ర వహించింది.

కాసిమ్ ప్రభుత్వాన్ని బలపరుస్తూన్న ప్రధాన సంస్థలైన జాతీయ ఐక్య సంఘటన సంస్థలో కమ్యూనిస్టుపార్టీ ముఖ్యపాత్రను నిర్వహిస్తోంది. నేషనల్ డెమొక్రటిక్ పార్టీ, కుర్దు డెమొక్రటిక్ పార్టీలు కూడా అందులో చేరి వున్నాయి.

జాతీయ ఐక్య సంఘటనను అన్ని విధాలా బలపర్చడమే కమ్యూనిస్టుపార్టీ తన ప్రధాన కార్యక్రమంగా పెట్టుకుంది. నాజర్ వాదులను బలహీనపరచడం ద్వారా, ఇరాక్ ప్రజా విప్లవాన్ని పూర్తిగా సంరక్షించేందుకుగాను బాత్ పార్టీని, ఇస్తిక్‌లాల్ పార్టీని కూడా ఈ ఐక్య సంఘటనలో చేర్చుకోవచ్చునని కమ్యూనిస్టు నాయకులంటున్నారు.

ఆర్థిక విధానంగురించి కమ్యూనిస్టుపార్టీ సూచన

ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు సాలెమ్ ఆదిల్ దేశంలో అమలు జరపవలసిందిగా తాము కోరుతూన్న ఆర్థిక విధానాన్ని ఇటీవల ప్రకటించారు. అందులో ఈ దిగువ అంశాలున్నాయి

ఇరాక్ నాణ్యాన్ని స్టెర్లింగ్ మారకం ఒప్పందాలనుండి విడుదల చేయాలి. ఇరాక్ నాణాన్ని బాగా బలపరచాలి. దేశంలోని విదేశీ మూలధనంపై [illegible] అజమాయిషీ [illegible]. గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వామ్య వ్యవస్థను రద్దుచేయాలి. దేశద్రోహులుగా తయారయిన పెద్ద భూస్వాముల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. సాధారణ రైతుల, చిన్న భూస్వాముల ప్రయోజనాలకు హాని కలిగించకుండానే కౌలుదార్లకు కనీస పరిమితులను అమలు జరపాలి. నిరుద్యోగం నుండి కార్మికులకు పూర్తి రక్షణను కల్పించాలి. వారి వేతనాలను పెంచి, పని పరిస్థితులనూ జీవన పరిస్థితులనూ మెరుగు పరచాలి. గతంలో ప్రభుత్వాలు విధించిన అక్రమ పన్నులన్నింటినీ రద్దుచేయాలి.

సోవియట్, చైనా, ఇతర సోషలిస్టు దేశాలతో ఆర్థిక సంబంధాలను బలపరచుకోవాలి.

ఇది సోషలిస్టు కార్యక్రమం కాదనీ, రిపబ్లిక్‌ని సర్వ శక్తులతో బలపరచి, దాని రక్షణకు సర్వదా సంసిద్ధంగా ఉంచేలా దేశభక్తియుత వర్గాలన్నిటినీ ఐక్యపరచే కార్యక్రమం మాత్రమేనని సాలెమ్ ఆదిల్ తన ప్రకటనలో తెలిపారు.

ఇరాక్ శాంతి విధానం గురించి బాగ్దాద్ రేడియో

"శాంతిస్థాపన విషయంలో ప్రజల దృక్పథంతో పూర్తిగా ఏకీభవించే విధానాన్ని ఇరాక్ చరిత్రలో తొలిసారిగా ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తున్నద"ని బాగ్దాద్ రేడియో తన ప్రసారంలో పేర్కొన్నది.

శాంతివిధాన ఉద్యమాన్ని ప్రధాని కాసిం బలపరచడం, ఇటు ప్రజల దృక్పథమూ, అటు ప్రభుత్వ దృక్పథమూ, ఏకీభవించాయనేందుకు అద్భుత నిదర్శనమని ఆ రేడియో వ్యాఖ్యానించింది.

దేశంలో సాంఘిక, ఆర్థిక సంస్కరణలను ముఖ్యంగా వ్యవసాయ సంస్కరణలను అమలుపరచడంతో, జాతీయార్థిక వ్యవస్థ అభివృద్ధి పొందేందుకు అవకాశం ఏర్పడమే జూలై 14 విప్లవం లక్ష్యం. ఇంటా, బయటా శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడే ఈ లక్ష్యాలు నెరవేరగలవని బాగ్దాద్ రేడియో నొక్కి చెప్పింది. ఉత్తమమైన ఈ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకోవడంవల్లనే ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రస్తుత శాంతి సాధక విధానాలను అనుసరిస్తూంవన్నది.

భారతదేశ ఆర్థిక అభివృద్ధిని గురించి అమెరికాలో సభ

వాషింగ్టన్, ఏప్రిల్ 24

భారతదేశ ఆర్థిక అభివృద్ధిని గురించీ, దానికి విదేశాల నుండి ఎలాంటి తోడ్పాటు అవసరమనే విషయాన్ని గురించీ చర్చించేందుకు వచ్చే మాసంలో వాషింగ్టన్‌లో ఒక సమావేశం జరుగబోతూంది. అందులో భారత, అమెరికా అధికారులూ, ఇతర ప్రముఖులూ ఆసక్తితో పాల్గొంటారు. ఆ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం అనే ఒక ప్రయివేటు సంస్థ ఆధ్వర్యాన యీ సమావేశం జరుగుతుంది.

భారతదేశ సహనం బలహీనతవలనకాదు

ఈ సంగతి గుర్తించాలని పాక్‌కు రక్షణ మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

సరిహద్దు సంఘటనలపై భారతదేశం ప్రదర్శిస్తున్న సహన వైఖరిని దేశ బలహీనతగా అపార్థం చేసుకోవద్దని పాకిస్తాన్‌ను హెచ్చరిస్తూ నేడు రాజ్యసభలో భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగించారు.

భారత సైనిక దళాలు సంసిద్ధంగానే ఉన్నవనీ, ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ఆ పరిస్థితి నెదుర్కొనేందుకు సైన్యాల కొరత వుండదనీ ఆయన చెప్పారు.

రాజ్యసభలో ఆర్థిక ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సాగుతూన్న సందర్భంలో రక్షణ మంత్రి కలుగజేసుకుని, పాకిస్తాన్ సైన్యాలు 'తుకేర్ గ్రామ' స్వాధీన పరచుకున్న [illegible] యందుపై సభలో తలెత్తిన విమర్శల నుద్దేశించి సభికులను ఈ విధంగా ప్రశ్నించారు.

అంతా, మూడు వందల ఎకరాల భూ భాగంపై మన హక్కులను కాపాడుకునేందుకు మనం యుద్ధం చేయడానికి సభవారు ఇష్టపడతారా? అని ప్రశ్నిస్తూ ఆయన ఈ విధంగా చెప్పారు

మనం ఆ భూ భాగాన్ని వదులుకోలేదు. దానివిషయంలో మరో వ్యూహం తీసుకున్నాం. దాన్ని గురించి ఇక్కడ చర్చించడం సరియైనది కాదు అనుకుంటాను.

కాశ్మీర్ విషయ సంఘటనపై, భారత సాయుధ దళాలు ఏమీ చేయలేకపోయాయని [illegible] సందర్భంలో వచ్చిన విమర్శకు శ్రీ కృష్ణమీనన్ సమాధానమిస్తూ, భారత సైనిక దళాలు యుద్ధానికి ఉత్సాహంగా లేవన్నారు. ఎటువంటి రెచ్చగొట్టే సందర్భంలో భారతప్రభుత్వం యుద్ధానికి తలపడటం ప్రభుత్వ విధానం కాదు. సాయుధ దళాల విధ్యుక్తధర్మం దేశ సరిహద్దులను సంరక్షించడం అని రక్షణ మంత్రి చెప్పారు.

ఒరిస్సాలో మిశ్రమ మంత్రివర్గ సమస్య

సంప్రతింపులకు గణతంత్ర పరిషత్ సంసిద్ధత

భువనేశ్వర్, ఏప్రిల్ 24

ఒరిస్సా రాష్ట్రంలో కాంగ్రెస్, గణతంత్రపరిషత్‌ల మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం విషయమై చర్చించేందుకు రెండు రోజులుగా జరుగుతూన్న గణతంత్ర పరిషత్ కార్యవర్గ సమావేశం నేడు ముగిసింది.

ఒక ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపైనే యిలాంటి మిశ్రమ మంత్రివర్గం ఆధారపడగలదని ముఖ్యమంత్రికి తెలియజేయడానికీ, ఉమ్మడి కార్యక్రమం విషయమై కార్యవర్గం అభిప్రాయాలు కూడా అతనికి తెలియజేయడానికీ గణతంత్ర పరిషత్ శాసనసభా పార్టీ నాయకుడైన ఆర్. యన్. సింగ్‌దేవ్‌కి అధికారం యిస్తూ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో యీ క్రింది అంశాలున్నాయి:

రాష్ట్ర రాజకీయ జీవితంలో ప్రస్తుత అస్థిరపరిస్థితులను కొనసాగనివ్వరాదు.

గణతంత్ర పరిషత్, ప్రజాసోషలిస్టు పార్టీలు కలిసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచాలన్న ప్రయత్నం నెరవేరలేదు. [illegible] అస్థిరతనూ, మైనారిటీ పార్టీ పాలననూ అంతమొందించేందుకు యితర మార్గాలను, [illegible] అన్వేషించవలసి వుంది.

కాంగ్రెస్ - గణతంత్ర పరిషత్ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం గురించి ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, ఆర్. యన్. సింగ్‌దేవ్‌కి చేసిన సూచన, ఉమ్మడి కార్యక్రమానికి కూడా కాంగ్రెస్ అంగీకరించే పక్షంలో ఆలోచించబడగలదు.

తెలంగాణా రాజకీయ బాధితులు

హైదరాబాద్, ఏప్రిల్ 24

ఇతర ప్రాంతాలలో యిచ్చినట్లుగా తెలంగాణా రాజకీయ బాధితులకు కూడా భూములు, యితర సౌకర్యాలు యివ్వాలని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీకి తెలంగాణా రాజకీయ బాధితుల తరఫున ఒక మెమొరాండం సమర్పించారు.

బస్సు ప్రమాదంలో 18 గురి మృతి

మద్రాసు, ఏప్రిల్ 23

నిన్న సాయంకాలం ప్రయాణీకుల బస్సు ఒకటి మద్రాసు రాష్ట్రంలోని కుంభా - కరముదై రోడ్డులో పయనిస్తూ, ఎనభై అడుగుల పల్లంలోకి దొర్లింది. బస్సులోని ప్రయాణీకులలో 18 మంది వెంటనే చనిపోయారు. చాలామంది తీవ్రంగా గాయపడ్డారు.

విజయవాడ - ఈశ్వర మహల్‌లో
నేడు 2 ఆటలు రాత్రి 7 గం, 10 గం.లకు
ప్రపంచ విఖ్యాతిగాంచిన
శ్రీ ఉదయశంకర్, అమలాశంకర్‌గార్లు
ప్రదర్శించే నాట్య ప్రదర్శనములు
రేట్లు: 10/-, 5/-, 3/-, 1/-
మొదటి రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగ్. సీటింగ్ రిజర్వేషను కలదు.
27, 28 తేదీల ఒక ఆట మాత్రమే రాత్రి 7 గంటలకు

EMPLOYMENT FOR
S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE
పరిశ్రమలలో ఒక మూడు మాసాల శిక్షణ నిమిత్తం దరఖాస్తులు కోర బడుచున్నవి. మద్రాస్, హైదరాబాద్, విజయవాడ, తిరుచునాపల్లి, మధురై లలో [illegible] పరిశ్రమలలో చక్కటి ఉద్యోగం.
[illegible] యువతీయువకులకు [illegible] టీచర్. [illegible] మద్రాస్, విజయవాడ, మధురై లలో [illegible] దరఖాస్తు. ప్రాస్పెక్టసు [illegible] ఒక రూపాయి [illegible] Principal, Madras College Of Engineering, 79, Swaminaiken Street, Chintadripet, Madras. 2 [illegible] పంపుడి

తీరుతెన్నులు

మన దేశంలో పాలకవర్గపార్టీ కాంగ్రెసు గతంలోగల భుజకీర్తిని పారాయణం చేస్తూ కూర్చుంటేనే సరిపోదు. బాధ్యతను నిర్వహించాలి సాంఘిక న్యాయాన్ని సమకూర్చాలి కాంగ్రెసుపార్టీ సాంఘిక న్యాయాన్ని గురించి ప్రకటనలు, ప్రబోధాలు కొల్లలుగా చేస్తున్నది. కాని ఆచరణలో పీడించే వర్గాల ప్రయోజనాలనే కాపాడుతోంది. చేసే ప్రబోధం, యుగధర్మం సాంఘిక న్యాయాన్ని చేకూర్చడం కాగా జమా ఖర్చుల విషయంవచ్చే సరికి "అక్కడ ఆ ప్రాజెక్టు కట్టాను, ఇక్కడ యీ ఫ్యాక్టరీని నిర్మించాను, కనుక సంతోషించి సంతృప్తి పడండి" అని ఉపదేశిస్తోంది

మాటలకు చేతలకు మధ్యగల యీ వ్యత్యాసం, వైరుధ్యం దేశాభివృద్ధికి అనేకవిధాలుగా అవరోధం చేస్తోంది ప్రజలను ఉత్సాహపరచడంలేదు చివరకు కాంగ్రెసుపార్టీలోనే ఆశయాల యెడ ఉత్సాహంలేని ముఠాతగాదాలు నానాటికీ అన్ని రాష్ట్రాల్లోనూ విజృంభించి వికృతరూపం దాల్చుతున్నాయి.

◆ ◆ ◆

నవభారతాన్ని కాంగ్రెసు పార్టీ పరిపాలిస్తుండగా, నవచైనాను పరిపాలిస్తున్న ప్రజానీకానికి నాయకత్వం వహిస్తున్నది కమ్యూనిస్టుపార్టీ. ప్రస్తుతం సమావేశమవుతున్న చైనా జాతీయ ప్రజాసభముందు చైనా ప్రభుత్వం 1959 లక్ష్యాలను నివేదించింది. ఒక్క సంవత్సరంలో ఆ దేశం సంకల్పించిన పురోభివృద్ధి లక్ష్యాలతో పోల్చితే మన రెండవ ప్రణాళిక ఐదేళ్ళ లక్ష్యాలూ మరుగుజ్జు రూపాల్లో మనకు కానవస్తున్నాయి

1959 బడ్జెటు అంచనాల్లో చైనా ప్రభుత్వ ఆదాయం 24 శాతం పెరగగా ఖర్చులో 27 శాతం పెరుగుదల కానవస్తోంది నిరుటికన్నా రక్షణ వ్యయం 16 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. అయితే సాంఘిక సంక్షేమ కార్యకలాపాల వ్యయంలో 32 శాతం ఎక్కువవుతోంది మొత్తం ఖర్చులో 61 శాతం డబ్బును ఆర్థిక పునర్నిర్మాణంకొరకే చైనా ప్రభుత్వం ఖర్చుచేస్తోంది

1958 వ సంవత్సరంలో చైనా సాధించిన అభివృద్ధి అపూర్వం, [illegible] కూడాను. కాగా యీ సంవత్సరం అలాంటి లక్ష్యాలనే మళ్ళీ సంకల్పిస్తోంది 58 కంటే 59లో జాతీయాదాయాన్ని 40 శాతం పెంచడానికి చైనా పూనుకుంటోంది. మనం మొత్తంఅయిదేళ్ళ ప్రణాళికా కాలంలోనూ సాధించదలచింది 25 శాతం అభివృద్ధి అదీ అనుకున్న మేరకు జరగడంలేదు

110 లక్షల టన్నులనుండి 180లక్షల టన్నులకు ఉక్కు ఉత్పత్తిని పెంచడానికి చైనా నిశ్చయించుకున్నది 56 నుండి 61 వ సంవత్సరానికి మనం కాంక్షించిన అభివృద్ధి 13 లక్షల టన్నుల నుండి 45 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిని మాత్రమే చైనాబొగ్గు ఉత్పత్తి 1958లో 27కోట్ల టన్నులు కాగా 59 లో 38 కోట్ల టన్నులవరకూ ఆ ఉత్పత్తి పెరుగుతుందని పొరుగు దేశం అంచనా వేసుకుంటోంది. మన ప్రణాళిక ఆశించిన ఉత్పత్తిలక్ష్యం 3 కోట్ల 80 లక్షల టన్నులనుండి 6 కోట్ల టన్నులవరకూ పెంచాలనేదే విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని 2700 కోట్ల కిలోవాట్ గంటలనుండి 4000 కోట్లకు యీ సంవత్సరం పెంచాలనిచైనాఅంచనావేసింది. భారతదేశంలో 1100 కోట్ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతూండగా దానిని 2200 కోట్లకు పెంచాలని ప్రణాళిక ఆశించింది

చైనా ఆహారధాన్యాల ఉత్పత్తి 57 లో19 కోట్ల టన్నులు కాగా 58లో 35 కోట్ల టన్నులవరకూ పెరిగింది. 59 లో 52 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని ప్రస్తుతం చైనా సంకల్పించింది. భారతదేశంలో ప్రణాళికా కాలం అయిదేళ్ల లోనూ 6 కోట్ల 20 లక్షల టన్నుల నుండి ఆహార ఉత్పత్తిని 8 కోట్ల టన్నులవరకు పెంచుకోవాలనుకున్నాం ఇప్పటికి వనగూడింది 7 కోట్ల టన్నులు మాత్రమే.

చైనా ఒకరంగాన్ని విడిచి మరొక రంగాన్ని అభివృద్ధి చేయడంలేదు ఒక దానిపై కేంద్రీకరించి మరొకదాన్ని నిర్లక్ష్యంచేయడం లేదు పెద్ద చిన్న పరిశ్రమలను, పారిశ్రామికాభివృద్ధిని వ్యావసాయికాభివృద్ధిని, కేంద్రీకృత పరిశ్రమలనూ వికేంద్రీకరణ పట్టీలను, చేతివృత్తులనూ, అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ సర్వతోముఖాభివృద్ధి గమ్యంగా పెట్టుకుంటోంది చైనాలో ఎక్కడికక్కడ కట్టెలపొయ్యిలలో తయారయ్యే ఉక్కు కూడా మంచి సరుకుగానే వున్నదని భారత ప్రతినిధివర్గం గమనిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ అభివృద్ధిశక్తిని ఇంకా పెంపొందించుకొని పెద్ద జనాభాగల తమదేశ ప్రజల అవసరాలను తీర్చవచ్చునని చైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మూడవ ప్రణాళిక లక్ష్యాలనుగురించి చర్చ జరుగుతున్న యీ సమయంలో భారత ప్రజల అవసరాలను తీర్చుకొనేందుకు మనం ఏవిధంగా ఏలక్ష్యాలను చేపట్టాలో ఆందోళనపడి ఆలోచించవలసిన సమయం ఇది. పాలకవర్గపార్టీ తన బాధ్యతను నిర్వహించడంలో ఎంతగా విఫలమైందో గుర్తించడమూ అవసరమే.

◆ ◆ ◆

నాగపూర్ తీర్మానాలు సూచించిన ఆశలు ఆచరణలోకి వస్తున్నట్లు యింతవరకు తోచడంలేదు. 1959 లో వ్యవసాయ సంస్కరణలను, గరిష్ట పరిమితి శాసనాలనూ కాంగ్రెసు ప్రభుత్వాలు పూర్తిచేయవలసియున్నది కాని రాష్ట్రప్రభుత్వాలు యీ గరిష్ట పరిమితి విషయంలో ఎక్కడ ప్రారంభించి ఎక్కడ తేలతాయో చెప్పడం ఎవ్వరికీ సాధ్యంగావటంలేదు.

మైసూరు ప్రభుత్వం రు 36 వందల నికరాదాయాన్ని ఆధారం చేసుకొని గరిష్ట పరిమితిని నిర్ణయం చేస్తానంటున్నది కాని ఆంధ్ర ప్రభుత్వం రు 36 వేల నికరాదాయానికి అవకాశం కల్పిస్తూ ఒక బిల్లును ఎజెండాలో వుంచింది. మద్రాసు ప్రభుత్వం నూరు ఎకరాలకు తక్కువ పరిమితి వుండదని వాగ్దానం చేసింది! ఒరిస్సా ప్రభుత్వం 33 స్టాండర్డు ఎకరాలకు అంటే దాదాపు వంద మాగాణి యకరాలకు పరిమితిని పెడతానని చెబుతోంది

ఈ వ్యత్యాసాల మాటేమిటని ప్రశ్నిస్తే కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ ఎక్కడికి అక్కడ ఆ పరిస్థితులున్నాయని సంజాయిషీ చెబుతున్నారు. ఆయనకు ఒరిస్సా ప్రభుత్వం ప్రతిపాదించిన పరిమితి బాగా నచ్చిందట. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన "అపరిమిత" బిల్లే ఆయనకు నచ్చగా యిక నచ్చనిదేముంటుంది?

పరిమితి నిర్ణయాల్లోగల వ్యత్యాసాలమాటటుంచండి. ఇందులో ఏ ఒక్క ప్రభుత్వమైనా పరిమితికిపైబడిన భూమిని తీసుకుని పేదలకు భూవసతి కలిగించుదామని మనస్ఫూర్తిగా అనుకుంటున్నదాలంటే ఆ దృష్టి కంచు కాగడాలతో వెదకినా కానరావడంలేదు.

కేరళ ప్రభుత్వ ప్రతిపాదనలపై కాంగ్రెసు, ప్రజా సోషలిస్టుపార్టీలు తీసుకుంటున్న వైఖరి యీ సందర్భంలో గమనార్హం. 15 స్టాండర్డు యకరాలు లేక 22½ మాయాలు మాగాణి యకరాలకు పరిమితిని ప్రతిపాదించింది కేరళ ప్రభుత్వం. దాన్ని నూటికి కాదనలేక ప్రతిపక్ష పార్టీలు మరొక మార్గాన పేదలకు భూమి మిగలకుండా చేసే పథకాన్ని ప్రతిపాదిస్తున్నారు పరిమితి చట్టం ఆమోదించబడిన అనంతరం సంవత్సరంవరకు పరిమితికి మించిన భూమిని అమ్ముకోవడానికి భూస్వాములకు అవకాశం వుండాలని వాదిస్తున్నారు అసలు రహస్యం అక్కడే వున్నది. భూస్వాములచేత భూములు అమ్మించి సొమ్ము చేయించడమూ లేక దున్నుకునేవాడికి పరిమితికి మించిన భూమిని ఒప్పగించడమా? ఏది నాగపూర్ తీర్మానాల లక్ష్యం? ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం "సాధ్యమైనంత ఎక్కువగా మిగులు భూమిని పేదలకు అందించేట్లు వ్యవసాయ సంస్కరణలను అమలు జరపాల"ని యీ మధ్య చేసిన తీర్మానానికి విలువేమిటి? ఈ పగటిని, కాంగ్రెసు కోరుతున్నట్టయినా "వ్యవసాయ కార్మిక సహకార క్షేత్రాలకు మిగిలే భూమి ఏమిటి?

నాగపూర్ కాంగ్రెసు కొన్ని నిర్దిష్ట ఆదేశాలను యిచ్చినా ఆచరణలో కాంగ్రెసు ప్రభుత్వాలు అలవాటు తప్పడంలేదు. పాలకవర్గ పార్టీ మాటలకూ చేతలకూ మధ్యగల అగాధాలు అలాగే కొనసాగుతున్నాయి.

* * *

ప్రజలను మధ్యపెట్టే పరిపాలన వర్ధిల్లదు. అటువంటి ప్రయత్నం చేసే పాలకవర్గపార్టీ ఆశయదీక్షతో అనుచరులను ఉత్సాహపరచలేదు పదవులతో కాలక్షేపం చేయదలిస్తే ముఠా కక్షలూ తప్పవు. పార్టీ అంతర్గత తగాదాలూ పెచ్చరిల్లక మానవు.

దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెసు పార్టీ అంతర్గతకక్షలకు ఆలవాలమై యున్నది. ఆంధ్రప్రదేశ్ లో ఒక ముఖ్యమైనభాగం కాంగ్రెసునుండి చీలిపోయింది. ఈనష్టాన్ని పూడ్చుకునేందుకు 1955 నుండీ బహిష్కృతులుగా వుండిపోయిన నేమవలిస్టులను మళ్ళీ యిముడ్చుకోవడానికి నిర్ణయించుకున్నది.

ఒరిస్సాలో మంత్రివర్గాన్ని నిలుపుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసి దస్సిపోయిన హరేకృష్ణమెహతాబ్ గణతంత్ర పరిషత్తుతో విలీనం పొందటానికి "నీకే తప్ప [illegible]"ని ఆ పార్టీయెదుట నిలిచారు కాగా కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ అల్లూరి హైదరాబాద్ నుండి గణతంత్ర పరిషత్తు వచ్చి తమ ప్రాపల నిలిచిన స్వప్రగల్భాలు పలుకుతున్నారు. ఏమైనప్పటికీ ఈ సమస్యపై ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెసులో అలజడి బయలుదేరింది ఒక జిల్లా కాంగ్రెసుకమిటీ అసమ్మతి తెలిపినట్లు కూడా వార్త

పంజాబులో పార్టీని రక్షించుకునేందుకు అకాలీలతో కొంతకాలం కాంగ్రెసు విలీనం పొందింది అది కాస్తా యిప్పుడు బెడిసి కూర్చున్నది.

ఉత్తరప్రదేశ్ లో అంతర్గత కక్షలు, వైమనస్యాలు పరాకాష్ట చెంది ఆరుగురు మంత్రులు మంత్రివర్గంనుండి గతంలో నిష్క్రమించారు పోగా రివెన్యూ శాఖామంత్రి శ్రీ చరణ్ సింగ్ ఇప్పుడు వైదొలగారు మధ్యప్రదేశ్ లో మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలంటూ సంతకాలఉద్యమం ఒకటి కాంగ్రెసు శాసన సభ్యుల్లోనే బయలుదేరింది సంతకాలు చేసినవారి సంఖ్య 85 మంది బీహార్ లోనూ కాంగ్రెసుపార్టీ అనేక ముఠా తగాదాలతోనూ కుల తగాదాలతోనూ కొనసాగుతోంది. ఉప ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమికి కృషి చేసిన కాంగ్రెసువాదుల సంఖ్య పెరుగుతోంది పార్టీలోనే ప్రతిపక్షంగా ఏర్పడిన కాంగ్రెసుపార్టీ సభ్యులు అసంతృప్తితోనూ, అసమ్మతి గానూ ఈ మధ్యనే కాంగ్రెసు కమిటీ సమావేశంనుండి 'వాకవుట్' చేశారు. బెంగాల్లో కాంగ్రెసు కమిటీ ఎన్నికలు అక్రమంగా జరిగాయనే ఫిర్యాదులను ఒక ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీ పరిశోధిస్తోంది

పాలకవర్గ పార్టీగా లేకపోయినా కేరళలో కాంగ్రెసుపార్టీ ముఠాలు అనేక రాష్ట్రాల్లోని కాంగ్రెసు ముఠాలను తలదన్నుతున్నాయి. ఒకముఠాకు వ్యతిరేకంగా మరొకముఠా ఆఫీసులకు తాళాలుకూడా వేసుకున్నాయి. చివరికి ఎలాగో ఎన్నికలు జరుపుకున్నారు కాంగ్రెసుకు వ్యతిరేకంగా సి. పి. రామస్వామి అయ్యర్ తో భుజాలు కలిపిన ఘనుల్నీ, హిందూ మతోద్ధరణకు మత సంస్థనొక దాన్ని నిర్మించిన "లౌకిక రాజ్యాభిమానిని" ఇప్పుడు కేరళ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు

ఈ తీరున్నాయి పాలకవర్గపార్టీ కార్యకలాపాలు! —రవి

కేరళ వ్యవసాయ సంస్కరణల బిల్లు

శాసన సభలో చర్చ

తిరువనంతపురం, ఏప్రిల్ 23

కేరళ వ్యవసాయ సంస్కరణ బిల్లుకు త్వరలో రాష్ట్రపతి ఆమోదముద్ర లభించాలంటే బిల్లులోని అంశాలు రాజ్యాంగానికి విరుద్ధంగా లేకుండా వుండేటట్టుచూడ్డానికిగాను బిల్లును నిపుణుల పరిశీలనకు నివేదించాలని నేడు రాష్ట్ర శాసనసభలో బిల్లుపై చర్చలో పాల్గొంటూ కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. టి. చాకో ఒక సూచన చేశారు.

బిల్లులోని కొన్ని అంశాలు రాజ్యాంగానికి విరుద్ధంగావున్నాయన్నారు. ఇవ్వాళ పూర్వకంగా జరి, భూమి మార్పిళ్ళను నిషేధిస్తున్న బిల్లులోని అంశం భారత రాజ్యాంగంలోని 19 వ నిబంధనకు విరుద్ధమని వాదించారు. రబ్బరు, టీ, కాఫీ తోటలకు సంబంధించిన అంశం శాసనసభ చర్చించదగ్గది కాదన్నారు. ఈ పరిశ్రమ అభివృద్ధి అంతా కేంద్ర అధికారానికి సంబంధించినదని యిందుకాయన ఒక సాకు చూపించారు

బిల్లులో నిర్దేశించబడ్డ కమతాల పరిమితి కేవలం "ప్రజల్ని మోసం" చెయడానికి వుద్దేశించినట్టిదని వాదించారు.

ముఖ్యమంత్రిగారే అభ్యుదయకరమైనదని చెప్పిన నాగపూర్ తీర్మానాల్ని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందా అని శ్రీ చాకో ఒక ప్రశ్న లేవనెత్తారు.

శ్రీ నారాయణకురుప్ (పి ఎస్ పి) బిల్లు ముసాయిదా గందరగోళంగా వుందన్నారు. బిల్లు మరింత పటిష్టవంతంగా వుండాలంటే దానిలో కొన్ని మార్పులు చేయాలన్నారు.

శ్రీ రాఘవన్ మీనన్ (కాం) "నిరుపేద భూస్వాములు"కు కూడ బిల్లులో తగు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

చర్చకు రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరి ఏప్రిల్ 27 వ తేదీన సమాధానమిస్తుంది

కాంగ్రెసు సంస్థలో చురుకు తనం లోపిస్తున్నమాట నిజం

ప్రదేశ్ రాజకీయసభలో శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25

కాంగ్రెసు సంస్థలో చురుకుతనం లోపిస్తున్నదని నేడిక్కడ ప్రారంభమైన ప్రదేశ్ రాజకీయ మహాసభ విషయ నిర్ణయసభలో ప్రసంగిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారన్నారు.

ఆయన ఇంకా ఇలాఉపన్యసించారు ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరవాత యిలాంటి మహాసభ జరగడం యిదే మొదటిసారి.

"ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీ ఏదైనా సమర్థవంతంగా పని చేయాలంటే, అది తన విధానాలతో, కార్యక్రమంతో ప్రజల మనస్సును ఆకర్షించగలగాలి ఆకట్టుకోగలగాలి. సంస్థవిస్తృతం కావటమే కాక, సుశిక్షితంగావుండాలి. కాంగ్రెసుకు అట్టి కార్యక్రమముంది సంస్థ కూడా సుసంఘటితమై వుంది కానిక్రమశిక్షణ ఇంకాబాగావుండాలి. నిజానికి కాంగ్రెసు భవిష్యత్తు మండలస్థాయిలో వేసే పునాదిపైఆధారపడివుంది.

"కాంగ్రెసు స్వరాజ్యాన్ని సాధించింది. ప్రజాస్వామికవిధానాల ద్వారా సోషలిస్టు సమాజాన్ని నిర్మిస్తానని కాంగ్రెసు మాట యిచ్చింది

"రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన కాంగ్రెసు చేతుల్లోవుంది. కాబట్టి కాంగ్రెసు ప్రభుత్వంలో జరిగే లోపాలకు కాంగ్రెసుసంస్థపై ప్రభావం వుంటుంది దీనిని సరిదిద్దుకోవాలంటే కాంగ్రెసు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించుటయే కాక, పరిపాలనలోని లోపాలను దిద్దగలిగేదిగా కూడా వుండాలి. కాంగ్రెసే అధికారంలో వుండటంమూలంగా, సంస్థలోకూడ సభ్యులకు ఒక యిబ్బందివుంది ఇతరుల్లాగా బజారునపడి బహిరంగంగా ఆందోళన జరపటానికి వీలులేదు సంస్థలో "ఊపు" "చురుకు" లేకపోవటానికి ఇదే కారణ మనుకుంటాను. కాంగ్రెసువాదు లెవరైనా కొన్ని ప్రజా సమస్యలపట్ల విమర్శచేస్తే, ప్రభుత్వంలోని కాంగ్రెసువారు వారిని అపార్థం చేసుకోరని ఆశిస్తాను. విమర్శ సరిగా వుంటేనే ప్రజాస్వామ్యం జయప్రదం అవుతుంది నిజానికి సరైన విమర్శ, నిర్బంధంలేని విమర్శే ప్రజాస్వామ్యానికి రక్తనాళం లాంటిది

మొత్తంమీద అంతా చేసే విమర్శ ఒకటి వుంది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ ఉండవలసినంత చురుగ్గా లేదని, క్రొత్త అవసరాలకు తగ్గట్టుగా రూపొందించబడలేదని అందరూ అంటున్నారు "రెడ్ టేపిజం" ప్రభుత్వపు కాలయాపనా తత్వం, సంభకత్తడిలా నిమ్మకు నీరెత్తినట్లు స్థబ్దంగా వుండే ధోరణి ఇంకా విమర్శకు తావిస్తూనే వుంది. నవీనప్రభుత్వాల్లో యీ కుంభకర్ణ తత్వాన్ని, పనులను బంగేసే తత్వాన్ని నిర్మూలించటానికి ఒకటే మార్గం వుంది. అధికారాన్ని వికేంద్రీకరించి, పరిపాలనా వ్యవస్థను ప్రజాస్వామికం చేయటం పంచాయతీ, సహకార సంఘాలు మన ప్రజాస్వామ్య రథపు రెండు చక్రాలై, మనను సోషలిస్టు గమ్యానికి చేరుస్తాయి

ఈ రెండు సంస్థలను బలపరచవలసిన ఆవశ్యకత గురించి నాగపూర్ తీర్మానం ఉద్ఘాటించింది. ఈ తీర్మానాన్ని అమలు జరపటంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడదని, ముందడుగు వేస్తుందని ఆశిస్తాను ప్రతి కాంగ్రెసువాది ఈ రెండు గ్రామీణ సంస్థల వికాసానికి తన శక్తిని ధారపోయాలి.

ఆర్థిక వ్యవస్థలను జాతీయం చేసే కార్యక్రమం పెరుగుతోంది ప్రభుత్వరంగం విస్తరిస్తోంది కాని పరిపాలనా వ్యవస్థకు ఇంకా యీ క్రొత్తబాధ్యతలవుత్సాహం, ప్రభావం సోకలేదు. అందుకే అక్కడక్కడ యింకా లోపాలు వుంటున్నాయి. అవినీతి, లంచగొండితనం ఇంకా వినబడుతూనే వున్నాయి. కొంతమంది వీటిని గోరంతలను కొండంతలుగా చేస్తున్నమాట నిజమే. అయినా దుబారాలను, అవినీతిని అరికట్టే సరైన సదుపాయాలు తగినంతగా లేవనే విషయాన్ని మనం మరచిపోకూడదు ప్రభుత్వ వ్యవహారాల్లో ఈ లోపాలకు దిద్దే విధానాల గురించి మనం ఆలోచించాలి.

మనదేశం ఒక కొత్త యుగంలో ప్రవేశిస్తోంది. ఇప్పుడు మనం పాత కొత్తల సంధిలో వున్నాం. జమీందారీ వర్గ వసాహతు స్వామ్యంనుంచి పాత గ్రామ్య వ్యవస్థను మారుస్తున్నాం. పాతబడిన రీతులు, భావాలు పోవాలి. స్వాతంత్ర్యమనబడిన 100 కి 70 మందికి వ్యవసాయం జీవనాధారం. జాతీయ ఆదాయంలో సగం వ్యవసాయం ద్వారానే వస్తోంది. అభ్యుదయదాయకమైన భూసంస్కరణలను ప్రవేశపెట్టి, వ్యవసాయ రంగంలో క్రొత్తవ్యవస్థలను ఏర్పాటు చేయకపోతే, ప్రజాబాహుళ్యం దారిద్ర్య దైన్యాల్లోంచి బైటపడలేరు. భూకమతాల గరిష్ఠ ప్రమాణాలు, సహకార వ్యవసాయం వ్యవసాయ రంగంలోని ముఖ్య కార్యక్రమాలు. వీటిని ఎంత త్వరగా అమలుజరిపితే అంత మంచిది అఖిల భారత కాంగ్రెసు పెట్టిన వ్యవధిలోపల యీ కార్యక్రమాన్ని పూర్తిచేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను సహకార వ్యవసాయం గురించి అనవసర వాగ్వివాదం కొంత జరుగుతోంది ప్రజల్లో అపోహలు కల్పించటానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి సహకార వ్యవసాయమనేది స్వచ్ఛందంగా, నిర్బంధరహితంగానే జరుగుతుందని కాంగ్రెసు పదే పదే స్పష్టంగా చెప్పుతూ వుంది. కాంగ్రెసువాదులంతా విమర్శలకు లోనవకుండా, ప్రతి పంచాయతీలోను సేవాసహకార సంఘాలను మూడేళ్ళలోపు, వీలైతే ఇంకా ముందు ఏర్పాటుచేయటానికి కృషి చేయాలి.

పరిపాలనా యంత్రంలో సంస్కరణలు అవసరం

పత్రికలు ఇష్టంవచ్చినట్టు విమర్శించకుండా చట్టం తేవాలని

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రసంగం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25

భారతదేశంలో సామ్యవాదమంటే ఏమిటో వివరిస్తూ పాతపరిపాలనాయంత్రంలో సంస్కరణలు తేవాలనీ, పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిమితంచేస్తూ చట్టంచేయాలనీ నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయమహాసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది. మహాసభను కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభించారు.

తొలుత ఖమ్మంజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు గారు ప్రతినిధులకు, ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

మహాసభ కధ్యక్షత వహించిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యిలా వుపన్యసించారు

ప్రజాస్వామిక పద్ధతులతో మన దేశంలో సామ్యవాద సహకార ప్రజా సంక్షేమ వ్యవస్థను నిర్మించడం కాంగ్రెసు యొక్క ఆశయం. శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంత స్థాపకులు, సామ్యవాదమంటే ఉత్పత్తి పంపిణీ సాధనాలపై సామూహిక యాజమాన్యం వహించడమని నిర్వచించారు. అది గాక మరొక వివరణకూడావుంది అదేమంటే, వ్యక్తిగత ఆస్తిని రద్దుచేయడం అందుకు కొంత నిర్బంధం అవసరమనే పూర్వభావన అందులోవుంది. కనుక వ్యక్తిగత ఆస్తి అంతర్థానం కావాలని అంటే అది సముచిత నిర్వచనం అవుతుంది. పెట్టుబడిదారీ విధానంయొక్క అభ్యుదయకరపాత్ర క్షీణించుకూంట పెట్టుబడిదారీ విధానంవల్ల సమాజానికేమాత్రమూ ప్రయోజనం లేకపోతే అది తప్పకుండా అంతర్థానమవాలి అదే సామ్యవాదం అనుకనున్న తర్కం

"సాంఘికాభ్యుదయానికి వ్యక్తి అభివృద్ధి కొలబద్ద. వ్యక్తికున్న అవకాశాలు అభివృద్ధి అయ్యేందుకు సహకార సాంఘిక సంబంధాలు తోడ్పడతాయి వ్యక్తులు సహకార సంఘాలు నిర్మించుకొని, లాభాలకోసం ఉత్పత్తిచేయటం గాక మానవావసరాలకు ఉత్పత్తి చేస్తారు, వ్యక్తి స్వేచ్ఛను తమ ప్రధానాశయంగా దృష్టి సంధించుకొంటారు. వ్యక్తుల అభివృద్ధి అవకాశాలపై వున్న నిర్బంధాలన్నీ అంతరించడమే "స్వేచ్ఛ"గా నిర్వచించబడింది.

కాంగ్రెసు అభ్యుదయకర సిద్ధాంతాన్ని అవలంబించినప్పటికీ చాలా మంది కాంగ్రెసు సభ్యులు దానిపట్ల వుత్సాహాన్ని ప్రదర్శించక పోవడం ఆశ్చర్యకరమైన విషయం అసలువారికి సామ్యవాద సహకార ప్రజాసంక్షేమ రాజ్యాంగ మంటేనూ, క్రమబద్ధమైన ఆర్థిక విధానాన్ని అమలుజరపడమంటేనూ అర్థం కానట్లుంది దూరదృష్టి కరువై, సామ్యవాద నినాదమూ; పంచవర్ష ప్రణాళికా ప్రయత్నాలూ కాంగ్రెసు సభ్యులలో అవసరమైన విశ్వాసాన్ని ఉత్సాహాన్ని కలిగించనట్లగుపిస్తున్నది. కాంగ్రెసు ఆశయాలను బలపరచడంమాత్రం చాలదు. దానితోపాటు ఆలోచించడం ఆచరించడం అనే బాధ్యతకూడా తమకున్నదని ప్రతికాంగ్రెసువాదీ గుర్తించితీరాలి కాంగ్రెసువాదులు చాదస్తులు కారాదు

పత్రికా స్వాతంత్ర్యానికి పరిమితులు పెట్టాలి

పత్రికా స్వాతంత్ర్యాన్ని అవకాశంగా తీసుకొని దేశమంతటా కొందరు పత్రికా రచయితలు అధమ శ్రేణిలో పత్రికా రచన చేస్తున్నారు అలాగే వాక్స్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం మొదలగునవికూడా దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకోకుండా, దుర్వినియోగం చేయబడుతున్నాయి. అలాంటివారి ఆట కట్టించుటకు చర్యలు తీసుకోవాలి లేకపోయినట్లయితే వారిచర్యలు ప్రజాస్వామ్యం యొక్క పురోగతికి ప్రమాదకారణాలు కాగలవు కనుక నిరాధారమైన వ్యక్తి దూషణలతోను, అభివృద్ధి నిరోధక అభిప్రాయాలతోనూ సాగించే పత్రికా రచనలను అరికట్టేందుకు చట్టరూపేణా సాధనం కావలసిన బాధ్యత ప్రభుత్వం మీదవుంది

పరిపాలనా యంత్రం

మన ప్రస్తుత ప్రజాస్వామిక వ్యవస్థకు తగినట్లుగా పరిపాలక యంత్రాన్ని నిర్మించలేదన్నది సామాన్యంగా వినవస్తున్న సంగతే బ్రిటిషువాళ్లు వివిధ స్వల్పవిషయాలకూ సంబంధించిన నిరంకుశ నిబంధనల్ని లెక్కకుమించి సృష్టించి తయారుచేసి మనకప్పగించి పోయారు వలసప్రజల్ని పాలించే విధానంలో అవి రూపొందించబడ్డాయి. మనం స్వాతంత్ర్యంపొందిన యీ కొద్దికాలంలోనూ ఆ నిరంకుశ నిబంధనల్ని అలాగే వుంచాము నిస్సంశయం. ప్రస్తుత వ్యవస్థలో బ్రిటిష్ వారు వుపయోగించిన [illegible] లేదు లేవు అడుగుమూలంగా దురదృష్టవశాత్తూ అవినీతి, అవకతవకలు, పనిలో ఆసక్తి లేకపోవడం వుత్పన్నమయ్యాయి ప్రభుత్వోద్యోగుల్లో కొందరి యొక్క యీ వైఖరివల్ల ప్రజలకెంతో యిబ్బంది కలుగుతూంది. కనుక పరిపాలనా యంత్రాన్ని క్రమబద్ధంచేసి, దానిలోని అవినీతిపరుల్ని, అయుక్త స్వభావం గలవారిని తగినరీతిగా అదుపులో వుంచేందుకై త్వరలో చర్యలు తీసుకోవాలి ప్రజాప్రభుత్వం యొక్క పరిపాలనా యంత్రాంగం "ధిస్మాయక హస్తం" లాగా వుందని ప్రజలు ఫిర్యాదు చేసేదాంట్లో యధార్థంగా కొంత సత్యముంది. కనుక పరిపాలక యంత్రంలోని అసమర్థత అవినీతి సమూలంగా పెకిలించబడకపోతే ప్రజాస్వామికంలో ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది అసలు దాని ఉనికికే ప్రమాదం వాటిల్లవచ్చు కూడా అని వుపన్యసించారు.

అటుతర్వాత భూసంస్కరణలపైనా, సహకార వ్యవసాయంపైనా నాగపూర్ కాంగ్రెసు చేసిన తీర్మానాలను [illegible]

భారత రక్షణమంత్రికి పాక్ జవాబు

కరాచీ, ఏప్రిల్ 23

పాకిస్తాన్ లో ఒక భారతీయ కాన్ బెర్రా జెట్ విమానాన్ని కూల్చివేయడం గురించి రక్షణశాఖమంత్రి కృష్ణ మీనన్ పార్లమెంటులో చేసిన ప్రకటనకు జవాబుగా పాక్ విదేశాంగశాఖ నేడొక సుదీర్ఘ ప్రకటన చేసింది.

పాకిస్తాన్ రక్షణల రహస్యాలను తెలుసుకోవడానికే ఈవిమానం వచ్చిందన్న తమ వాదననే పాక్ ప్రభుత్వం ఈ ప్రకటనలోకూడా మరొకసారి ఏకరువుపెట్టింది

ఆ విమానంలోని వైమానికులను బెదిరించి, బాధపెట్టి, వారినుండి పాక్ అధికారులు వాఙ్మూలాలు తీసుకున్నారని కృష్ణమీనన్ చెప్పిన మాటలు నిజంకావని ఈ ప్రకటనలో అన్నారు. తమ ఈ వాదనను బలపరచుకోవడంకోసం, ఆ వాఙ్మూలాల ఫొటోలను కూడా ప్రచురించ

కేరళ శాసనసభ ప్రశ్నోత్తరాలు

తిరువనంతపురం, ఏప్రిల్ 24

కేరళ రాష్ట్రంలోని కొన్ని పరిశ్రమల్ని యిటీవలనే పోలెండ్ ప్రతినిధివర్గమొకటి సందర్శించి వెళ్ళింది. పరిశ్రమల అభివృద్ధికై ఎట్టి సహాయమైనా చేయటానికి సిద్ధంగా ఉన్నామని ఆ ప్రతినిధివర్గం హామీ యివ్వలేదని, అయితే కొన్ని పరిశీలనలు మాత్రం జరిపారని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. గోపాలన్ నేడు శాసనసభ ప్రశ్నోత్తర సమయంలో వెల్లడించారు.

ప్రాథమిక పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 24

1959 ఫిబ్రవరిలో దక్షిణభారత హిందీ ప్రచారసభవారు జరిపిన ప్రాథమిక పరీక్షా ఫలితాలను దిగువ ప్రకటిస్తున్నాము

మొదటి తరగతి

8 10 12 16 24 25 29 30 31 35 36 39 43 48 58 70 77 82 83 102 08 11 12 21 22 23 36 37 46 52 53 74 77 80 81 82 206 28 51 55 60 66 77 79 89 90 91 95 96 304 08 09 11 25 36 40 41 45 48 53 54 56 57 58 63 నుండి 67 81 82 87 423 26 27 31 54 65 75 76 77 507 10 14 17 18 21 22 25 27 62 65 94 96 నుండి 99 601 04 09 11 13 15 16 18 19 21 23 28 44 64 65 72 88 700 07 09 35 42 53 54 58 63 64 65 70 73 77 82 83 87 90 805 06 12 14 23 29 30 38 40 48 49 50 57 73 76 78 81 87 900 05 22 27 41 64 65 69 72 73 77 78 82 90

1140 50 నుండి 54 56 58 59 61 63 66 69 72 84 88 90 91 96 97 98 1203 13 22 26 27 33 40 42 44 46 52 54 56 57 60 74 75 93 1300 14 15 16 40 49 50 54 78 84 1414 27 48 63 72 1503 04 24 49 52 54 58 74 93 97 1604 05 09 16 38 85 89 90 98 99 1706 52 57 81 99 1805 08 09 24 50 51 55 64 67 68 1911 13 27 32 34 35 39 నుండి 42 44 46 48 51 53 55 56 59 61 63 64 65 69 70 71 75 76 81 86 88 89 91 96 97

2017 18 33 34 89 98 2100 03 04 15 20 21 24 54 55 64 68 69 79 80 82 2216 18 27 42 43 60 63 65 68 69 70 81 84 86 94 2314 16 25 26 42 48 57 80 93 2407 10 11 22 25 27 36 39 40 41 54 55 58 67 71 80 81 82 88 91 95 96 2529 31 33 36 40 41 46 47 74 80 92 98 2611 29 38 36 39 42 43 45 47 55 58 నుండి 73 75 79 80 81 86 87 95 96 2701 నుండి 06 08 11 24 25 27 28 32 34 35 40 నుండి 43 47 50 51 67 68 70 72 95 [illegible] 05 09 13 14 15 19 21 26 35 [illegible] 49 [illegible] 59 63 67 68 83 88

3009 [illegible] 47 48 58 [illegible] 78 80 87 97 3114 18 35 48 50 58 69 90 3205 10 49 50 76 78 81 85 3301 27 47 56 68 71 76 82 3409 24 34 38 56 3501 07 15 26 28 నుండి 31 40 43 44 45 61 65 74 75 78 80 81 83 99 3600 01 03 09 12 14 16 39 47 48 49 61 66 78 82 నుండి 85 87 93 99 3705 12 16 28 30 37 38 49 53 62 63 68 69 77 78 79 96 98 3809 10 25 26 37 42 66 72 78 96 3903 06 08 11 16 19 23 27 28 50 52 69 81

4022 23 30 31 45 49 50 56 61 63 66 67 78 90 4118 77 84 97 4203 31 44 58 60 63 70 92 93 95 96 97 4325 28 32 48 52 53 55 57 58 60 66 76 78 80 82 4416 31 36 44 68 73 80 88 89 92 4500 16 20 26 32 34 35 50 54 69 78 79 4606 13 20 21 22 26 30 32 36 38 39 42 51 53 57 58 61 64 76 80 నుండి 85 92 1701 25 29 31 32 34 40 66 94 96 99 4804 11 17 68 78 81 83 85 86 88 98 99 4905 06 07 15 17 48 68 69 70 74 79 91 96

5010 15 35 57 90 5148 81 5227 97 5303 05 27 30 31 82 49 5408 26 83 5539 72 82 89 91 92 94 97 98 99 5600 08 12 18 87 88 94 5710 11 34 65 5815 20 5982 89 95 96

6010 16 22 38 52 57 60 65 66 68 6116 43 నుండి 46 50 52 53 72 73 79 80 82 84 86 87 90 97 98 6200 01 02 09 10 15 21 23 33 39 40 42 44 నుండి 47 50 61 6350 52 53 73 80 83 87 89 92 95 96 6403 08 13 18 29 50 67 84 85 89 6509 22 24 33 34 36 38 40 41 49 52 62 70 77 80 96 6661 84 99 6713 28 29 49 51 58 60 62 నుండి 65 69 72 నుండి 77 81 6802 08 18 19 20 28 36 37 38 41 42 48 49 51 52 54 55 56 63 64 66 68 71 80 81 85 98 6905 08 09 10 16 19 21 22 27 31 33 39 40 44 46 62 66 67 70 71 74 80 82 86 87 88 97 98 99 7000

7002 09 31 71 80 98 7117 18 24 33 41 46 78 79 86 91 9[illegible] 98 7210 13 54 7306 16 18 24 39 43 59 88 7419 23 24 28 32 43 44 50 81 84 85 94 7518 22 29 32 33 43 46 53 65 68 69 78 81 83 91 95 99 7605 06 07 14 28 31 41 43 46 47 62 65 72 75 84 85 88 89 7702 08 10 15 17 23 44 49 59 60 65 68 92 7800 04 26 35 54 55 79 85 86 7918 28 40 51 58 60 61 63 66 90.

రెండవ తరగతి

2 5 6 9 14 17 నుండి 22 27 32 33 34 37 38 40 41 42 47 49 50 65 69 71 75 76 81 84 87 88 90 92 93 94 99

100 01 10 13 16 17 24 25 27 28 30 31 34 45 48 49 51 54 55 [illegible] 61 62 64 నుండి 68 70 72 [illegible] 78 79 83 84 8[illegible] నుండి 93 95 97 98 99

200 01 02-05 10 11 12 14 17 18 19 21 23 25 29 31 నుండి 34 37 38 43 44 46 50 53 54 57 58 59 61 62 64 67 71 నుండి 74 76 80 81 84 86 87 88

301 02 10 14 16 20 నుండి 24 27 28 30 నుండి 34 37 38 39 42 43 44 46 49 నుండి 52 55 61 62 68 69 73 78 79 83 నుండి 86 89 96 98

405 07 10 15 19 21 22 25 28 29 30 32 34 40 41 42 45 47 49 50 51 55 నుండి 62 67 68 70 72 73 74 79 80 86 91 92 97 98 99.

502 05 06 08 09 12 18 19 20 23 26 31 33 36 42 44 49 68 70 80 82 84 85 90 91 95

600 03 06 07 08 10 12 14 [illegible] 22 25 27 31 నుండి 34 38 40 నుండి 43 46 47 50 నుండి 53 56 58 నుండి 61 66 74 76 77 81 85 86 87 90 91 92 96 97

701 03 04 05 10 11 16 19 నుండి 33 36 నుండి 41 44 46 48 నుండి 52 55 56 57 60 62 66 నుండి 69 71 72 74 75 78 80 81 85 86 88 89 91 నుండి 94 97 98

800 నుండి 03 07 09 10 11 [illegible] 17 20 22 24 27 31 32 36 47 56 60 నుండి 66 68 69 71 74 75 77 79 80 84 85 86 84 90 95 97

901 02 03 08 10 11 12 14 16 18 19 21 23 25 26 30 32 33 34 37 38 42 45 49 50 51 55 57 60 63 67 68 71 74 76 81 86 87 88 91 93 94 96 97 98

1000 01 02 04 నుండి 07 09 20 21 27 29 30 41 42 47 నుండి 53 55 56 65 68 72 75 81 85 89 90 91

1104 07 10 13 14 15 18 21 23 25 [illegible] 27 31 32 35 44 నుండి 47 49 55 57 60 62 64 65 67 68 70 [illegible]

1200 05 06 08 09 10 12 15 16 17 19 21 24 25 28 31 36 నుండి 43 45 49 50 53 55 59 61 62 64 66 68 70 71 76 నుండి 83 86 87 88 90 91 92 94 95

1304 05 07 09 నుండి 13 17 18 22 28 29 30 33 35 నుండి 39 41 నుండి 44 46 47 48 51 52 53 55 67 69 70 71 74 75 79 85 87 90 91 93 95 97 98 99.

1401 04 నుండి 08 10 13 17 18 19 [illegible] 21 25 28 32 34 35 36 38 44 51 53 55 నుండి 60 64 67 73 75 78 79 83 నుండి 86 98 99

1500 01 02 05 19 20 నుండి 23 25 32 36 37 39 45 48 50 55 56 57 59 61 నుండి 64 66 68 7[illegible] 75 78 82 నుండి 87 89 నుండి 92 94 95 96 99

1600 06 07 08 10 12 15 17 నుండి 20 2[illegible] 32 37 41 43 44 45 47 48 50 నుండి 53 56 నుండి 60 64 67 68 71 75 79 81 82 84 86 88 91 నుండి 96

1700 01 04 09 నుండి 13 17 23 27 28 29 30 32 36 37 39 40 41 43 45 నుండి 48 50 54 55 58 59 60 67 68 76 78 79 80 82 84 85 89 91 నుండి 94 96 98

1800 03 04 10 11 22 23 25 27 నుండి 31 36 38 40 42 43 44 46 49 53 51 57 60 61 63 65 69 నుండి 74 78 79 81 నుండి 88 90 నుండి 97 99

1902 05 నుండి 10 12 16 నుండి 20 24 26 29 33 [illegible] 37 47 50 52 57 60 66 67 63 71 నుండి 80 82 నుండి 85 87 90

2001 03 07 10 నుండి 16 19 నుండి 22 25 27 37 39 40 42 నుండి 45 48 49 52 53 54 57 58 59 62 69 75 77 78 80 81 83 85 నుండి 88 90 92 నుండి 95 97 99

2101 02 12 13 14 17 18 22 25 31 35 37 41 నుండి 45 47 49 నుండి 53 57 58 61 63 65 66 71 74 77 81 84 85 86 91 98 99

2203 05 06 14 15 17 19 20 21 23 26 28 30 31 32 36 40 41 45 48 52 57 61 66 నుండి 59 61 64 65 71 76 83 85 87 88 95

2307 22 27 29 32 34 44 45 46 51 61 63 నుండి 66 68 70 72 74 77 78 79 81 82 83 83 87 88 91 93 94 96 నుండి 99

2400 నుండి 03 05 06 08 12 14 18 20 [illegible] 24 26 28 31 32 49 50 53 56 57 59 62 64 68 73 78 85 90 92 94 93

2500 04 05 07 08 09 14 - 20

(మిగతా 7 వ పేజీలో)

'స్టేట్ కాపిటలిజం'-సోషలిజం

"తాప్సారి"

సోషలిజానికి, పెట్టుబడిదారీవిధానమునకు వున్న తేడా క్రమంగా అంతరించి పోతోందని, పెట్టుబడిదారీ విధానంలోని అంతర్గత వైరుధ్యాలను ప్రభుత్వ యంత్రం (స్టేట్) విజయవంతముగ పరిష్కరించుకొంటున్నదని, మితవాద సోషలిస్టులు, యుగోస్లావియా రివిజనిస్టులు పెద్దపెట్టున ప్రచారం చేస్తున్నారు. పెట్టుబడిదారీ దేశాల్లో ప్రభుత్వం నిర్వహించుతున్న పాత్ర ఏమిటో తెలిసికొంటే, ఈ ప్రచారములోని నిజానిజాలు బయట పడతాయి.

ఒక వర్గాన్ని మరోవర్గం రాజకీయముగా అణగద్రొక్కటానికి, ఆర్థికంగా దోపిడి చేయటానికి ఉపయోగపడే ఒక ప్రత్యేక సాధనమే ప్రభుత్వం. ప్రభుత్వం వర్గాలకు అతీతంగా ఎప్పుడూ వుండదు. పెట్టుబడిదారీ దేశాల్లో ప్రభుత్వం సంఘంలో మైనారిటీగానున్న ఆస్తిపరులకు అండగావుంటే, సోషలిస్టుదేశాల్లో ప్రభుత్వం సంఘంలో అత్యధిక సంఖ్యాకులుగానున్న కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తుంది. ఆర్థికవిధానం సోషలిస్టు దశనుంచి కమ్యూనిస్టు దశకు చేరుకున్నపుడే ప్రభుత్వం డల్లిపోయే సమస్య ఉత్పన్నమయేది. అయితే సోషలిస్టు ప్రభుత్వానికి, పెట్టుబడిదారి ప్రభుత్వానికి, కొన్ని ప్రాథమికమైన తేడా లున్నాయని గుర్తించుకోవాలి. సోషలిస్టు దేశంలో ఉత్పత్తి పరికరాలు, సంపద సంఘపరమై వుండుటచే వ్యక్తిని వ్యక్తి దోచుకునే దోపిడీ విధాన ముండదు. సోమరిపోతులకు స్థాన ముండదు. అందరు కష్టపడి పని చేయాలి. శక్తిసామర్థ్యాలను బట్టి వేతనా లుంటాయి. వేతనాల్లో తేడా అన్నంత మాత్రాన వారు ఒకవర్గంగా రూపొందుతారనే భయం ఉండనవసరంలేదు. అవసరాలకు మించిన ధనమును పెట్టుబడిగా మార్చి, ఉత్పత్తి పరికరాలను స్వాధీనపర్చుకోటానికి వీలుండదు. ఉత్పత్తి పెరగటంలో ప్రజల జీవన ప్రమాణములు పెరుగుతాయి. వేతనాల్లో కన్పించే తేడా క్రమంగా తగ్గుతుంది నిరుద్యోగ సమస్యవుండదు ఆర్థిక మాంద్యమనే జబ్బు సోషలిస్టు ఆర్థిక విధానమున కెప్పుడూ ఉండదు. పెట్టుబడిదారీ ~~[illegible]~~ అభివృద్ధి ఉత్పత్తి రంగంలో సాధింపబడుతుంది

పెట్టుబడిదారీ ప్రభుత్వం ప్రజలకు ఉద్యోగవసతులు కల్పించే బాధ్యత తీసికోదు. పెట్టుబడిదారీ విధానం సక్రమంగా పనిచేయటానికి పెట్టుబడిదారులకు లాభాలు రావటానికి) నిరుద్యోగుల సైన్యం ఉండాలని పెట్టుబడిదారులు కోరుతారు. అధిక లాభాల తృష్ణలో పీడింపబడే పెట్టుబడిదారులు ప్రజల శ్రేయస్సు కోసం ఉత్పత్తి కొనసాగిస్తారని అనుకోటం భ్రమమాత్రమే!

సంపద కేంద్రీకరణ

పెట్టుబడిదారీ విధానం, చెడుగుణాలను వైరుధ్యాలను విసర్జించి, మార్క్సు వూహించని దానికి భిన్నముగా రూపాంతరమును చెందినదనే ప్రచారం వాస్తవ పరిస్థితులకు వక్రభాష్యం మాత్రమే? పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అయినకొలది సంపద కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరింపబడుతుంది రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో బ్రిటనులో నున్న మొత్తం పెట్టుబడిలోసగం, జనసంఖ్యలో 1 శాతంగా నున్న వ్యక్తుల చేతుల్లో వున్నది పెట్టుబడిలో 80% జనసంఖ్యలో 5 శాతంగా నున్న వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరింపబడింది రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆస్తి పంపకంలో పెద్ద తేడాలుకాలేదని (పెట్టుబడిలో సగం జనసంఖ్యలో 1% నున్న వ్యక్తుల చేతుల్లో నుండుట) - ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ గణాంకసంస్థ తయారుచేసిన సంఖ్యా వివరాలనుబట్టి తెలుస్తోంది.

అమెరికాలో 1951 లో వ్యాపార సంస్థలకు వచ్చిన మొత్తం లాభాల్లో 46.5% 747 బడాసంస్థలకు (మొత్తం సంస్థల్లో 0.12%) దక్కినవి ఈ సంస్థల లాభాలసరిగ్గాఅంచనాకట్టుటకష్టం. ఎందుకంటే ఈసంస్థలు ఇతర సంస్థలలో వాటాదారులుగా వుంటాయి. అందుచే అవి ప్రకటించిన లాభాలకంటె ఎక్కువ వుంటాయని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఈ సంస్థల్లో లక్షలాది ప్రజలు వాటాదార్లుగా వుంటారు. కాబట్టి లాభాలు అందరికీ లభిస్తాయనే ప్రచారం లేకపోలేదు. ఈ వాటాలలో ఎక్కువ భాగం కొద్దిమందిగా వున్న వ్యక్తులచేతుల్లో వుంటాయి ఉత్పత్తిసంస్థల మొత్తం వాటాలలో 57 శాతం వాటాదారులలో 2.8 శాతంగానున్న వ్యక్తులచేతుల్లో వున్నాయి. ప్రజోపయోగకరమైన పరిశ్రమలమొత్తం వాటాల్లో 46 శాతం వాటాదార్లలో, 1 శాతంగానున్న వాటాదార్ల చేతుల్లో నున్నాయి

అమెరికాలో సంవత్సరానికి 50,000 డాలర్లకు మించి ఆదాయం వచ్చే వ్యక్తులు1,50,000మంది. జనసంఖ్యలో వీరు 1 శాతం ప్రతివెయ్యిలో ఒకరన్నమాట! వీరికి దేశంలోని వ్యాపార, ఉత్పత్తి సంస్థ లన్నింటి వాటాలలో 70 శాతం కల్గియున్నారు. అయితే అమెరికాలో చిన్న వాటాదార్లు దాదాపు 60 లక్షలమంది వున్నారు. వీరు మొత్తం వాటాదార్లలో [illegible] కంటె వీరిలో ఒక్కొకడికి పెద్దవాటాదారునికి వచ్చినఆదాయంలో(సాటికొనుటవలన) 1/600 వంతు మాత్రం లభించుతుంది

వాటాలలో 30 శాతం కల్గివుంటే చాలు ఈ సంస్థలపై పెత్తనంవహించటానికి. అందుకనే చిన్నవాటాదార్లకు ఈ అమెరికా కుబేరులు డైరెక్టర్లుగా వుంటారు.

ఈ సంస్థలలో స్టాకులు కొనటం జూదం ఆడటం లాంటిదే! స్టాకులు కొనటానికి డబ్బును పెట్టుబడిని పెట్టిన వారిలో 10 మందిలో 9 మంది తమ డబ్బును పోగొట్టు కుంటున్నారని సెక్యూరిటీల వ్యాపారంలో నిపుణుడైన "ఫ్రోవర్ వాట్సన్" చెప్పాడు. స్టాకులు కొంటానికి సామాన్య ప్రజలు డబ్బును ఎందుకు తగలేస్తున్నారని సందేహం కలగొచ్చు. దేశములో ద్రవ్యోల్బణ పరిస్థితులున్నప్పుడు కరెన్సీ విలువ క్రమంగా తగ్గుతుంది. తమ దగ్గరనున్న ధనం విలువ తగ్గకుండా వుండాలంటే స్టాకు కొనాలి. కరెన్సీ విలువ పడిపోయినా స్టాకు విలువ పడిపోదు. అయితే స్టాకు విలువ మార్చ గల్గిన శక్తి బడా పెట్టుబడిదారుల కుంటుంది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికుల అసలు వేతనాలు పెరుగుతున్నాయి గాబట్టి, మార్క్సు చెప్పిన జోస్యానికి భిన్నంగా జరుగుతోందని ఒక వాదనవుంది. కార్మికుల వేతనాలు పెరగవని మార్క్సు చెప్పలేదు ప్రత్యేక పరిస్థితులలో, కార్మికసంఘాలు బలంగా వున్నప్పుడు, పెట్టుబడిదారులకు విపరీత లాభాలు వచ్చేటప్పుడు, కార్మికుల వేతనాలు పెంచటం జరుగుతుంది. సాంకేతిక రంగములో వచ్చే మార్పులతో శ్రమ ఉత్పాదకశక్తి పెరుగుతుంది దానితో కార్మికులు సృష్టించే అదనపు విలువ పరిమాణం ~~[illegible]~~ ముట్టజెప్పినప్పటికి ఎక్కువ భాగం పెట్టుబడిదారులే స్వాహా చేస్తారు

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరము బ్రిటనులో 1946-55 మధ్య పది సంవత్సరాలలో ఉత్పత్తి 40 శాతం ఎక్కువయింది. అయితే ప్రజల వినియోగ వస్తువుల బాదకం 8 శాతం మాత్రమే అభివృద్ధి చెందినది. మిగిలినదంతా బ్రిటను వలస పరాధీన దేశాల్లో జరిగే ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలను అణచటానికి, పెట్టుబడులు పెంచుకోటానికి ఉపయోగించినవి. వెనకబడిన వలసదేశాల నుంచి పెట్టుబడిదారులు లాభాలు విపరీతంగా గుంజుతున్నారు. మాతృదేశంలో కార్మికులస్థితి బాగుపడటం వలసదేశాల్లో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోవటం ఒకసారే జరుగుతోంది. పెట్టుబడిదారి దేశాల్లో కార్మికుల సంఘాలు బలలగావుండుట, ప్రక్కనే వున్న సోషలిస్టు దేశాల్లో కార్మికుల స్థితిగతులు, అర్థాభివృద్ధి కార్మికుల అసలు వేతనాలు పెరగటానికి తోడ్పడుతున్నాయి.

కార్మికులవేతనాలు పెరుగుతున్నంత మాత్రాన, పెట్టుబడిదారుల లాభాలకు పరిమితులు ఏర్పడతాయని భావించకూడదు. బ్రిటనులో 1889 - 1938 మధ్య జాతీయ ఆదాయములో కార్మికుల భాగం, ఎముగుబోదుగు లేకుండా వుందని, 'బరికీ' తయారుచేసిన లెక్కలను బట్టి తేలుతోంది. కొన్ని సంవత్సరాల క్రితం జాన్ స్ట్రాచీ "న్యూస్టేట్సుమన్"పత్రికలో ఈవిధంగా వ్రాసాడు. "గత 15 సంవత్సరాలలో జాతీయ ఆదాయంలో కార్మికుల భాగం స్వల్పంగా పెరిగినా, 1860 వాటి స్థాయికి చేరుకోలేదు"

అమెరికాలో

పెట్టుబడిదారీ విధానంలోనున్న చెడుగులు నివారించే, వ్యతిరేకశక్తులు ప్రబలంగా వున్నాయని చెప్పబడే అమెరికాలో కార్మికుల స్థితి మరీ అధ్వాన్నంగా వుంది. జాతీయ ఆదాయంలో కార్మికుల భాగం 1949 లో 1939 లో నున్న దానితో పోల్చుకుంటే అయిదోవంతు తగ్గింది. గత దశాబ్దంలో తక్కువ ఆదాయం వచ్చే 30 శాతం ప్రజల ఆదాయం తగ్గినదని బూర్జువా ఆర్థికవేత్తలే ఒప్పుకుంటున్నారు బడుగు దేశాలను, వలసలను అర్థికంగా దోపిడీ చేసే సామ్రాజ్యవాద దేశాలలో పెట్టుబడదారీ విధానం ప్రజల ఆదాయములలో నున్న వ్యత్యాసములను తగ్గించలేక పోయిందంటే మార్క్సు ప్రతిపాదించిన సూత్రాలకు భిన్నంగా పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి కావటం లేదని బుజువవుతోంది. లాభాలకోసం అదనపు విలువను సృష్టించుట పెట్టుబడిదారీ విధానం ధ్యేయమని మార్క్సు చెప్పాడు.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలో ఒకదశకు చేరుకున్న తరువాత ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని ఉత్పత్తి సంబంధాలు నిరోధిస్తాయని మార్క్సు చెప్పాడు, ప్రజలందరికి అవసరమైన వస్తువులు కొద్దిమంది వ్యక్తులు ఉత్పత్తి చేసే టప్పుడు లాభాలు లేనప్పుడు ఉత్పత్తి పెంచటం జరగదు. పెట్టుబడిదారీ విధానం గుత్తపెట్టుబడిదారీ దశకుచేరిన తరువాత కూడ అగోచరమైన మార్కెటు శక్తుల పిడికిలిలో ఆర్థిక విధానం ఉంటుందని పాశ్చాత్య దేశాల ఆర్థిక పరిస్థితులు తెలుపుతున్నాయి. అమెరికాలో 1948, 1953, 1957-58 లలో ఆర్థికమాంద్యం తలెత్తినది. 1957-58 ఆర్థికమాంద్యంవలన పారిశ్రామిక ఉత్పత్తి 11% పడిపోయింది. నిరుద్యోగుల సంఖ్య 50 లక్షలు దాటింది. పూర్తిగా పని దొరకనివాళ్ళు మరో 40 లక్షలు ఉంటారు. ఉత్పత్తి కోలుకుంటున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించటంలేదని "ఏకానమిస్టు" పత్రిక వ్రాస్తోంది. శ్రమ ఉత్పాదక శక్తి పెరగటంతో తక్కువమంది కార్మికులతోనే ఉత్పత్తిని పెంచాలను కున్నారన్నమాట. ఆర్థిక మాంద్యాన్ని అవసరంలేని కార్మికులను బయటకుపెట్టటానికి సాకుగా ఉపయోగించుకుంటున్నారు పెట్టుబడిదారులు. 1929-30 లో వచ్చిన ఆర్థికమాంద్యానికి ఇప్పుడు వచ్చినదానికి ఒక ప్రధాన భేదం కన్పించుతోంది. 1930 లో వస్తువుల ధరలు విపరీతంగా పడిపోయి, పెట్టుబడిదారులకు నష్టాలువచ్చాయి. ఇప్పుడు వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. అంటే ఎక్కువ వస్తువుల కంటె ఎక్కువ డబ్బుకు పెట్టుబడిదారులు విక్రయించుకోవచ్చు ఉత్పత్తి పడిపోయినా లాభాలు మాత్రం తగ్గవు. ప్రభుత్వంపై గుత్తపెట్టుబడిదారుల పలుకుబడిని ఈ వైపరీత్యం తెలుపుతోంది.

"గత మూడు సంవత్సరాల నుంచి బ్రిటన్‌లో జాతీయఆదాయం పెరగటం లేదు. పెట్టుబడిదారులు లాభాలకోసం ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని ఆటంకపరుస్తున్నారు దానివలన బ్రిటనుకుసంవత్సరానికి150కోట్లపౌనులనష్టంవస్తోంది."

(బ్రిటను ఆర్థిక విధానంపై 'బెవాను' వెల్లడించిన అభిప్రాయము.) అమెరికాలో ఆర్థికమాంద్యంవలన కలిగే నష్టాన్ని గురించి సరియైన అంచనాలు తెవుగాని, బ్రిటను నష్టానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ వుండవచ్చని చెప్పొచ్చు. 1958 లో ఉక్కు, ఇంజనీరింగు పరిశ్రమలలో ఉత్పత్తి 30శాతం పడిపోయిందని గుర్తించుకోవాలి. పెట్టుబడిదారీ విధానం మారిపోయిందని, మార్క్సు జోస్యం తప్పిందని చెప్పేవారు ఈ విషయాలను నిష్పక్షపాతంగా, ఎటువంటి దురభిప్రాయములు లేకుండా పరిశీలించాలి.

19వ శతాబ్దం పెట్టుబడిదారీ విధానములో స్వేచ్ఛావ్యాపారం, పోటీ ప్రధాన లక్షణములుగా వుండేవి. ప్రభుత్వం ఆర్థికరంగంలో జోక్యంకలుగజేసికొనేదికాదు. మొదట జర్మనీలో గుత్తపెట్టుబడిదారీసంస్థలు (కార్టెల్సు-ట్రస్టులు) బయలుదేరాయి. తరువాత మిగిలిన యూరోపురాజ్యాలలో, అమెరికాలో, గుత్తపెట్టుబడిదారీ సంస్థలు ఏర్పడ్డాయి. బ్యాంకులకు, పెద్ద పరిశ్రమలకు దగ్గరసంబంధాలు నెలకొన్నాయి. వస్తువులేగాకుండా పెట్టుబడులకు వలసలకు, వెనకబడిన దేశాలకు ఎగుమతులు చేయటం మొదలు పెట్టారు. 20వ శతాబ్దం ప్రారంభం నాటికి ఆసియా, ఆఫ్రికా ఖండములలో వలసల స్థాపన పూర్తి అయింది. గుత్తపెట్టుబడిదారుల ఆర్థిక ప్రయోజనములను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వలసలస్థాపనకు పూనుకొంది. మొదటి ప్రపంచ యుద్ధం రావటానికి ప్రధానకారణం మార్కెట్లులను (వలసలను, పలుకుబడిగల్గిన ప్రాంతములను) తిరిగి పంచుకోటం కోసమే! ఆక్రమించుకోటానికి క్రొత్త వలసలు లేనప్పుడు ఆలస్యముగా పారిశ్రామిక దేశములుగా మారిన జర్మనీ, జపానులకు వలసలు తిరిగి పంపకం చేసుకోటానికి యుద్ధంవినా వేరేమార్గంలేదు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాలు ప్రధాన ఆశయాలుగా నున్న 19వ శతాబ్దపు ప్రభుత్వం 20వ శతాబ్దములో సామ్రాజ్యవాద ప్రభుత్వముగా రూపొందినది. పెట్టుబడిదారీ విధానంలో వచ్చిన మార్పులను ప్రభుత్వం ప్రతిఫలింపజేస్తోందన్నమాట! "సామ్రాజ్యవాదదశలో బ్రిటిషుప్రభుత్వం గుత్తపెట్టుబడిదారులకు సాధనంగా మారింది. వారు దానిని కార్మికులనేగాక, చిన్న పెట్టుబడిదారులను అణచటానికి ఉపయోగించుకుంటున్నారు." (జేమ్సుహార్వీ-కాథరన్ హుడ్) బ్రిటనులో లేబరుపార్టీ కన్సర్వేటివ్ పార్టీలు ఒకదానివెనుకవాటి ఒకటి అధికారంలోకి, ఎన్నికలద్వారా గెలిచి వస్తున్న పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏపార్టీ వ్యవహరించటంలేదు. పెట్టుబడిదారీ ప్రయోజనాలు కాపాడటానికి బ్రిటిష్ ప్రజాస్వామిక వ్యవస్థలో కొన్ని ఏర్పాట్లున్నాయి. ఎన్నికలలో పోటీ చేస్తే అభ్యర్థికి పెద్ద మొత్తం డిపాజిట్ చేయాలి. ప్రచారానికి విపరీతంగా డబ్బు తగలేయాలి. సాధనసంపత్తి స్థిరపడిన రాజకీయ పార్టీలకు మాత్రమే వుంటుంది.

పార్లమెంటు వ్యవహారాలన్నీ మెజారిటీ పార్టీలోనుంచి వచ్చిన మంత్రివర్గం, నిర్వహించుతుంది అది చేతులోయె పనులన్నిటిని ముందుగానే పార్లమెంటులో చర్చకు పెట్టనవసరములేదు. అమెరికా విమానములు (అటం హైడ్రోజను బాంబులు తీసికొని కల్గివి) బ్రిటనుపై స్వేచ్ఛగా విహరించటానికి, సైనిక స్థావరములు స్థాపించటానికి బ్రిటిష్ మంత్రివర్గం ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుని, తరవాత పార్లమెంటు అనుమతిని కోరింది.

బ్రిటనులో విదేశీ వ్యవహారముల సంస్థ ఒకటుంది. పార్టీ వాదోపవాదాలకు అతీతంగా అది పనిచేయాలనిపెట్టుబడిదారుల సంకల్పం. అందువల్ల ఆసంస్థ సెక్రటరీ ఎప్పుడూ మారడు అంటే పార్టీ మారినంతనే ఆ సెక్రటరీమారడు ఛాంబర్లైన్ కాలంలో జర్మనీలో బ్రిటను ప్రధాన సెక్రటరీగా వుండిన 'ఐవాన్ కర్క్' ("మ్యూనిక్", ఒడంబడిక కుదుర్చటానికి తోడ్పడినవ్యక్తి)ను లేబరుపార్టీ యుద్ధానంతరము అధికారములోకి వచ్చిన తరువాత పశ్చిమ జర్మనీ హైకమిషనర్‌గా నియమించినది. తరువాత కన్సర్వేటివ్‌లు అధికారంలోకివచ్చి అతనిని విదేశీ వ్యవహారముల సంస్థకు శాశ్వత సెక్రటరీగా నియమించారు. బ్రిటిష్ రాజకీయపార్టీలు గుత్తపెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేవారంటే అంత ప్రేమ ఒలకపోస్తారు.

బ్రిటనులోని ఎగువసభ ప్రభువుల సభ. దీనిలో మొత్తం సభ్యుల సంఖ్య 868 అందులో లేబరుపార్టీ ప్రతినిధులు 56 గురు మాత్రమే! 1911, 1949 లో చేయబడిన పార్లమెంటు శాసనములవలన ప్రభువుల అధికారము తగ్గినా, అభ్యుదయకరబిల్లులు తొందరగా శాసనములుగా మారకుండా అడ్డపడతారు. పత్రికలలో ఎక్కువభాగం పెట్టుబడిదారుల చేతుల్లో ఉంటాయి కాబట్టి ఆ బిల్లులు శాసనములుగామారకుండా, ప్రజాభిప్రాయం తమవైపు మరల్చుకోటానికి ప్రయత్నిస్తారు.

అమెరికాలో రాజకీయ పార్టీలు - డెమాక్రటిక్, రిపబ్లికన్ - పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తేవే! ఆ రెండు పార్టీలలో ఏది అభివృద్ధికరమైనదో, ఏది అభివృద్ధి నిరోధకమైనదో చెప్పటం కష్టం. ఎందుకంటే ఆ రెండు పార్టీలు, కమ్యూనిస్టు వ్యతిరేకతలోను, కార్మికులకు వ్యతిరేకముగా శాసనములు చేయుటలోను, పోటీపడుతూ వుంటాయి డెమోక్రటిక్ పార్టీ అభ్యుదయ భావాలు కల్గినదని అనుకుంటాం, రూజ్‌వెల్టు ఆ పార్టీకి చెందినవాడు కాబట్టి కాని కార్మికుల కార్యకలాపములు స్వేచ్ఛను హరించే 'టాఫ్ట్ - హార్ట్లే' శాసనం, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 'ట్రూమన్' అధ్యక్షుడుగా నున్నప్పుడు చేయబడింది. జపానుపై అటంబాంబులు వేయించి, కొరియాపైవేస్తానని బెదిరించినది ట్రూమన్ హయాములోనే. ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభించటానికి, ఉద్రిక్తస్థితికి తీసికొనిపోటానికి, చర్చిల్‌తో కలిసి ట్రూమన్ చాల ప్రధానమైన పాత్ర వహించాడని గుర్తించుకోవాలి.

పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో స్టేటు కేపిటలిజం

బ్రిటను జాతీయాదాయంలో 1/5 వంతు, అమెరికా జాతీయాదాయంలో 1/4 వంతు ప్రభుత్వాలు ఖర్చు పెడుతున్నాయి. కేవలం శాంతి భద్రతలు కాపాడటమేగాకుండా ఆర్థికరంగంలో ప్రవేశించాయి ప్రభుత్వాలు. ప్రభుత్వాల ఖర్చులు పెరగటానికి 'కీన్సు' ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతము కొంతవరకు కారణం. "పెట్టుబడిదారీ విధానంలో ఆర్థిక మాంద్యాలు తరచుగా వస్తూంటాయి ఆర్థిక మాంద్యం రావటానికి ప్రధాన కారణం ప్రజల కొనుగోలుశక్తి పడిపోవటం ప్రజల కొనుగోలుశక్తి పడిపోయిందంటే వాళ్ళు వినిమయ వస్తువులకై ఖర్చుపెట్టే డబ్బు తగ్గుతుంది. వస్తువుల గిరాకీ తగ్గటంలో పెట్టుబడిదారులు ఉత్పత్తి తగ్గిస్తారు వినిమయ వస్తువులుపరిమాణం తగ్గడంలో యంత్ర పరికరాల గిరాకీ తగ్గుతుంది. ఈ విధంగా ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారుతుంది. ఒక దేశము నుంచి ఆర్థిక దుస్థితి మరోదేశమునకు (విదేశ వ్యాపార సంబంధములవలన) ప్రాకుతుంది. దీని వ్యాప్తిని అరికట్టటానికి, పెంపొందకుండా చూడటానికి ఒక మార్గంవుంది. అదే ప్రభుత్వం విపరీతంగా ఖర్చులుపెంచి ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలి దానితో ప్రజలు వస్తువులకై ఎక్కువ ఖర్చు పెడతారు. వాటిని సప్లయి చేయటానికి పెట్టుబడిదారులు ఉత్సాహంగా తమ ధనానికి మంచి వడ్డీరేటు గిడుతుందికాబట్టి ముందుకు వస్తారు". పెట్టుబడిదారుల దగ్గర మూలిగే డబ్బును లాగటానికి ప్రభుత్వం గాలంవేయ లన్నమాట పెట్టుబడిదారీ విధానమనే రోగికి ఎప్పుడూ మందులిచ్చి ప్రభుత్వం రక్షిస్తూవుండాలి.

"పెట్టుబడిదారీ సంఘంలో ప్రభుత్వం ఏ పరిశ్రమనైనా ఎందుకు గుత్తకు తీసికొంటుందంటే దివాళా ఎత్తిపోయే పరిశ్రమల అధిపతులైన కుబేరుల ఆదాయం తగ్గకుండా చూడటానికే!" (లెనిన్) బ్రిటిష ప్రభుత్వ రంగంలో నున్న పరిశ్రమలు బొగ్గు, విద్యుచ్ఛక్తి, రోడ్డులు, రైల్వేలు ఉక్కులో కొంతభాగం, పాఠశాలలు, ఆరోగ్యం. లాభసాటి పరిశ్రమలన్నీ ప్రైవేటువ్యక్తుల చేతుల్లోనే (100 కి 80 వంతులు) వున్నాయి. నిర్వహించటానికి వీలులేని దివాళా ఎత్తిపోయే పరిశ్రమలను ప్రభుత్వం జాతీయం చేయుటానికి పెట్టుబడిదారులు సుముఖంగావుంటారు నష్టపరిహారరూపంలో వారు పెట్టిన పెట్టుబడి ప్రభుత్వందగ్గర నుంచి రాబట్టుకుంటారు. జాతీయం చేయబడిన పరిశ్రమల డైరక్టర్లుగా తిరిగి వెనుకటి యజమానులే ప్రత్యక్షమవుతారు. ప్రభుత్వం నిర్వహించే పరిశ్రమలను ప్రైవేటుపాలు చేయుటానికి శతధా ప్రయత్నిస్తారు ప్రభుత్వరంగం విస్తృతమైనంత మాత్రాన సోషలిజంవైపు దేశం పురోగమిస్తుంది అని అనుకోటం భ్రమమాత్రమే!

బ్రిటిష ప్రభుత్వం గుత్త పెట్టుబడిదారుల కోసం చేసిపెట్టే పనులు. (1) పెట్టుబడిదారులకు, శ్రామికులకు మధ్య సత్ సంబంధాలు నెలకొల్పుట. పరిశ్రమలకు కావలసిన కార్మికులు లభ్యమయేట్లు వీలయినంతవరకు సమ్మెలు లేకుండా చూడటం. (2) పెట్టుబడిదారులు విదేశీ మార్కెట్టులు సంపాదించటంలో సహాయపడుట. ఉన్న మార్కెటులు పోకుండా చూచుట (మధ్యఆసియాలో బ్రిటను, అమెరికాలు, సూయెజ్ గుత్తపెట్టుబడిదారుల లాభాలు కాపాడటానికి జోక్యం కల్గజేసికోవటం అందరకు తెలిసిన విషయమే. 1953 లో బ్రిటిష్ గయానా ఎన్నికలు జరిగినప్పుడు "ప్యూపిల్స్ ప్రొగ్రెసివ్ పార్టీకి మెజారిటీ రాటంతో ప్రభుత్వాన్ని ఏర్పరచింది. పంచదార గుత్తపెట్టుబడిదారుల (బ్రిటిష్ పెట్టుబడిదారులు) లాభాలకు పరిమితులు విధించటానికి ప్రయత్నం చేయగానే, బ్రిటను "కమ్యూనిస్టులు కుట్ర చేస్తున్నా"రనే నెపంతో, గయానా రాజ్యాంగాన్ని రద్దుచేసింది. కమ్యూనిస్టుల కుట్ర ఏదీ జరిగిలేదని, గయానా ప్రభుత్వం [illegible] వ్యవహరించటమే దాని పతనానికి కారణమని తరువాత 'టైమ్' పత్రిక వ్రాసింది మలయా, కెన్యా, న్యాసాలాండ్‌లలో ప్రభుత్వం జరుపుతున్న దారుణమారణకాండ, గుత్తపెట్టుబడిదారుల లాభాలకోసమే. 1957 లో బ్రిటను "చేసుకొన్న" దిగుమతులలో [illegible] వంతు మేరకు ఎగుమతులుద్వారా చెల్లించాల్సిన అవసరం లేకపోయింది. వలసల దోపిడీవలన, నౌకా వ్యాపారం వలన బ్రిటను అంత ఎక్కువగా ధనాన్ని గడిస్తోందన్నమాట! వలసలు చౌకగా ముడిపదార్థములు బ్రిటనుకు ఎగుమతి చేయుటమేగాక, బ్రిటను కున్న డాలరుకొరతను తీర్చటం, కరెన్సీ బలం తగ్గకుండా స్టెర్లింగు నిల్వలు పెంచటం జరుగుతోంది బ్రిటిష్ ఇంపీరియలిజం మరణావస్థలో నున్నదని, నూతనావతారం దాల్చినదని చెప్పేవారు ఈ విషయాన్ని గుర్తించుకోవాలి.

(అమెరికా, దక్షిణ అమెరికా దేశాలలో అభివృద్ధి నిరోధక నియంతలను అధికారంలో నుంచటానికి వారి పదవులకు ప్రమాదం ఏర్పడినప్పుడు ఆర్థికంగా, సైనికంగా తోడ్పడడం [గౌటిమాలాలో జరిగిన తిరుగుబాటును అమెరికా సైనికులు నిర్దాక్షిణ్యంగా అణచివేసారు] ఫ్రాన్సు, అల్జీరియా తిరుగుబాటును అణచటానికి సైన్యాన్ని ఉపయోగించటం పెట్టుబడిదారుల లాభాల రక్షణకోసమే!)

(3) విడిగా స్వతంత్రంగా నున్న పరిశ్రమల వ్యవహారములు తీర్చిదిద్దుట —లాభసాటిగాని పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించుట

(4) పాతయంత్రములకు బదులు క్రొత్త యంత్రములు, శ్రమ ఉత్పాదకశక్తి పెంచటంకోసం ప్రవేశపెట్టేటప్పుడు పారిశ్రామిక వేత్తలకు నష్టం లేకుండా చూచుట అవసరంగా వున్న కార్మికులను మరో పరిశ్రమలోకి పంపించుట

మిలిటరీకై అమెరికా ప్రభుత్వం విపరీతముగా ఖర్చుపెడుతోంది అమెరికా చేస్తోన్న విదేశీ సహాయంలో ఎక్కువ భాగం మిలిటరీ కూటములలో (నాటో, సీటో మొ॥) సభ్యత్వమున్న దేశములకే అందుతోంది అమెరికా సహాయం పొందుతున్న దేశాలు తమ బడ్జెటులలో ఎక్కువ భాగంమిలిటరీకై ఖర్చుపెట్టేటట్లుఒత్తిడి తీసుకని వస్తోంది. దేశములోని బడా గుత్తపెట్టుబడిదారీ సంస్థలకు యుద్ధోత్పత్తి కాంట్రాక్టులు లభిస్తున్నాయి 1948 నుంచి అమెరికా విదేశీ సహాయం కోసం ఖర్చుపెట్టిన 3040 కోట్ల డాలర్లలో 77 శాతం అమెరికాలోనే ఖర్చుపెట్టటం జరిగింది 'వాల్ స్ట్రీట్'లోని అంతర్జాతీయ గుత్తపెట్టుబడిదారులకు లాభాలకు కొరత ఏర్పడకుండా సహాయపడుతోంది పైగా ఆ సంస్థలకు జాతీయ రక్షణ కార్యక్రమములో పాల్గొనటంవలన పన్నుల మినహాయింపు సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తోంది. బడ్జెటులో 60 శాతం మిలిటరీకి కేటాయించినది.

(మిగతా 4 వ పేజీలో)

విశాలాంధ్ర

కథానిక:

"అనుకోడమూ - - అవడమూ"

'వీరాజీ'

సాయంకాలం వేళయింది. పట్టణంలో సాయింకాలం యింకో మాదిరిగా అవుతుంది అలజడులు యిళ్లకు చేరే వేళ సాయంత్రంకాదు. అక్కడ సాయం సమయం గడియారం చూపి తెలుసుకుంటారు నాగరికులు. గడియారం కూడా చూడడానికి అవకాశం చిక్కని పట్నవాసులు కొందరు మ్యాటినీ విడిచాక్కేసు గనుక యింత వేళ అయిందనో, మొదటి ఆటకి జనం పరిగెడుతున్నారు గనుక యింతవేళ అయిందనో సాయంత్రాన్ని కొలుచుకుంటారు.

విశాఖ పట్నంలో సాయంకాలం ఐదున్నర గంటలవేళ అయ్యింది. కదిలిపోయే రైలుకోసరం పరిగెడుతున్నట్లు ఆడావుడిగా వున్నారు మనుష్యులు సందడి క్లయిమాక్సులో వుంది.

తప్పుకోని యువక బృందాలను తప్పించుకుంటూ, తప్పి పోకుండా యువతీబృందాలను గమనిస్తూ, అప్పర్ ప్రక్కనించి జిబ్బమీదుగా క్రిందికి శంకరరావు కారు బీచిరోడ్డు మీదికి జారిపోయింది అతగాడు నిత్యమూ యీ రోడ్డుమీద కొంత అలజడి పడతాడు. సముద్రమూ, అలల హోరూ, రంగురంగుల ఆకాశమూ, కన్నెకన్నెల ఆడపిల్లలూ వీటిమధ్య కొంచెం ఎక్కువ ఉక్కపోస్తుందతనికి. కాలు ఎక్స[illegible] టకటకలాడుతుంది. ప్రశాంతంగా జయపురం రోడ్డు ఆ కొసకి సాగిపోతుంటుంది అలిసిపోయిన మనసు "వద్దు వద్దు". అప్పుడే నా యింత వెగటు, అలపు. తొలివలపు తిరిగేవు తొలి అధ్యాయానికి స్వస్తి చెప్పి ఇంచక్క పెళ్లి చేసుకో - ఓ అందమయిన అమ్మాయిని చూసుకో - అని ఉద్వేగపడుతుంది వయసు. కళ్ళకాళ్ళకి పెనవేసుకుని ప్రార్థించి అతన్ని ఒడ్డునపారేస్తాయి.

వెల్లకిలా పడుకున్నాడు. కొంచెంసేపు ఆకాశం కేసి చూసేడు పేదరాశి పెద్దమ్మ ఎండేసుకున్న పసుపూ కుంకుమా, వెనకాశల బలిమా, వీటిని కన్ను పొదుచుకుని చెదిరాడు ఏమీ నిండుగాలేదు. ఏమిటో వెలితిగా వుంది వెలుకున్నట్టుగావుంది తన వస్తువేదో పోయిందా అని పించింది.

కొంచెంసేపు అలలహోరు విన్నాడు. ఒడ్డున ప్రతిబింబించిన సంధ్య కాంత అందాలను ఆశగా చూసేడు.

తమ్ముడు ప్రకాశరావు గురించి ఆలోచిస్తూ అనుకున్నాడు ఇంకా వాడిగురించి 'ఏమి ఆలోచన? వాడి గ్రాడ్యుయేషన్ పూర్తి అయిపోనున్నది. దాంతో తన బాధ్యత, ఒక జీవితపర్యాయాధి తెమిలిపోతది. మరి వాడిని ఆలోచింపవల్సింది ఏమీ వుండదు. వాడ్ని యింతవాణ్ణి పెంచి విద్యాబుద్ధులు చెప్పించి, తన స్థానం నిలబెట్టుకో గలిగినందుకు సంతోషంచాడు.

అతని మనస్సు ఎందుకో సతమతమవుతున్నది. ఉవ్విళ్ళూరుతున్నది. ఉద్వేగపడుతున్నది వయస్సు పెళ్ళిపోదుగదా యిలాగే—అనుకున్నాడు లోలోపల.

కిలకిలమని, గలగలమని ఏవో మంజుల ధ్వనులు తన మీదుగా వెళ్ళిపోయాయి గభిక్కున బోర్లా ఒరిగి మోచేతులమీద అని అరచేతుల మీద తల నొక్కుకున్నాడు శంకరం తరలిపోయిన ఒయ్యారపు టొంపులను తరుచు రంగులను ధైర్యంగా చూడలేకపోయేడు. వాళ్లు చదువుకునే పిల్లలు. తను ఒక సంస్కార వంతుడయిన ఉద్యోగి. వయస్సూ మనస్సూ, రెండూ పెట్టిన గోడలూ, అవధులూ, హోదా వేసింది అమ్మాయిల పయిటంచుల నీలి, ఎర్ర, ఆకుపచ్చ జెండాలు తనని వెక్కిరించినట్లు, యుద్ధభూమిలో తాను నిస్సహాయుడై నిలిచినట్లు ఫీలయ్యేడు.

ఉపేక్ష చేసి జీవితంలో మధురమయిన ఘట్టాన్ని కాలదన్నుకుంటున్నానా? అనుకుని నిస్సహాయంగా జుత్తులోనికి వేళ్లు గుచ్చుకుండా మనుకున్నాడు. కాని అలాగ చేయక మునుపే అంతలో

"ఎవరు చెపుమా ఎక్కడి [illegible] [illegible] ఒయ్యారం" కిటలో లేని కవితా హృదయాన్ని తట్టుకున్నాడు. "చాలా బాగుంది ..ఎంతో అందంగావుంది." అనుకున్నాడు మిలామిలా మెరిసే కళ్లతో, దూరంగావున్న ఒక కన్నెపిల్ల వంక చూస్తూ

తాను చదివిన, నేర్చుకున్న, కావ్యాల్లో, సినీమాల్లో చూసిన, ఆడవాళ్ళ లన్నిటికంటే యీ అమ్మాయి అందమయింది చక్కనిది, అని అతగాడి మనసు తీర్పు చెప్పింది

ఎవరో నీలికోక నీటుగా కట్టుకున్న ఒక అమ్మాయి మీద అతని దృక్కులు నిలిచిపోయినట్లు, అతని మనసు లగ్నమయినట్లు సముద్రం గమనించినట్లుంది అతను గభిక్కున అలల శబ్దం విని త్రుళ్ళిపడ్డట్టు లేచి కూర్చున్నాడు.

ఒయ్యారంగా ఆపిల్ల ఒంగి, చీర కుచ్చెళ్ళను కొన్ని అంగుళాలు పైకి ఎత్తుకుని కెరటాలలో ఆడుకుంటున్నది సంధ్య కాంతులో ఆమె "ప్రొఫైల్" శిల్పంలాగావున్నది. గిరికీలు కెరటాలు ఆమె పాదాలచుట్టూ కొట్టి నృత్యం చేస్తున్నాయి నవ్వినట్లు [illegible] తున్నాయి. ఎంత అదృష్టం వాటిది.

అతనికీ అందానికీ మూడు మూరలమాటే గజాలదూరం - ప్రత్యేకంగా తీర్చి మల్చిన కళ్లూ, ముక్కూ, నోరూ ఏర్పాటుగా కలిపించినట్లు ఫీలయ్యేడు. కాని ఈ సమూహాలు [illegible] కావ్య కన్నెలతో పోల్చుకొనేటంత దగ్గరగా లేవు.

అతనికి, ఆ అమ్మాయి తనకి ఏమిటో అవుతుంది అనిపించింది. ఆకాశోపదం తన హృదయంలో ఎవరో మంచి సోపానాలతో మందిరం ఒకటి కట్టగా అందులో అడక్కుండా తెలీకుండా దేవతా మూర్తయి తిష్టవేసుకున్నది ఆ చిన్నది- "తన భుజాల దగ్గరికి వస్తుంది"- [illegible] అతనికి ఏదో చల్లని పిల్లగాలి తగిలింది. పేదరాశి పెద్దమ్మ నిష్క్రమిస్తున్నది.

అలలకేసి చూస్తున్నాడు. అతని చూపులు కూడా ఆమె చుట్టూ జేరి సంబరం చేసుకుంటున్నాయి

"ఎవరు చెపుమా" , ఇదివరకు ఎక్కడ కారసిలి తన గుండెల్లో అలజడిని లేవదీసిందో,ని జ్ఞాపకాల పుటలు వెనక్కి తిప్పుతుంటున్నాడు. అతని దృక్కులు ఆమెని పెనవేసుకుని రామ అని మారాము చేసేయి. ఆ పిల్లకీ తనకీ అనిర్వచనీయమై ఒక అనుబంధ మున్నదంటుంది మనస్సు

* * *

బ్రహ్మాండమయిన గాలి దుమారం లేగి రోడ్లమీది యిసుకంతా ఇంట్లోనూ ఒంటిమీదా పోసి చూసున్నది గనక సాయింకాలమయ్యిందని ముక్కుపుటాలను కాల్చిమాడ్చేసే వేడిగాలి గూబలంటు దూసుకునిపోతున్నది గనక సాయంత్రమయ్యింది ఒక పండు వేసంగిన బెజవాడలో సాయంత్రం అయిదున్నర గంటలబడి

ప్రక్కని కాలవలో అక్కడా అక్కడా ఎండిపోయిన బొరియలూ, ఎండిపోయిన కాలవలో రంగుతెరిగిన, విరిగిపోయిన అల్లపడవలూ [illegible] మధ్య వేటనో సాడుచుకుని [illegible] రోడ్డుమీద వేడిగాలిలో యుద్ధంలో టాంకుల్లాగ అటూ యిటూ దూసుకుపోయేలారీలు బస్సులూ వాతావరణం అంతా వస్త్రికాలంపట్టిన దుమ్ము, అందులోంచి తీవ్రంగా కళ్ళల్లోకి కొట్టుకువచ్చే తీవ్రమయిన సాయింతనపు ఎండ.

ఫిరంగిగుళ్ళలాగ అటూ యిటూ దూసుకునిపోయే మనుషుల మనస్సు యుద్ధం తెలీని సైనికుడిలాగ శంకరం కృష్ణానది బ్యారేజికేసి వెళ్ళే ప్రయత్నంలో వున్నాడు ఉద్యోగి [illegible] పేదా టిక్కు అనే పక్షపాతంలేనట్లుంది ఆ గాలి ప్రకృతికి. అందరి బట్టలు కాని రంగులో కెంపెక్కిపోతాయి. రోడ్డు వానా, మనుష్యుల మొహవారా ఒకే రకంగా మడ్డి భారి పెట్టు తప్ప యీ పూళ్ళో మనుష్యులు బ్రతకరా? అనిపిస్తుంది. అంతా హీరోల్లాగ ఫీలవుతున్నట్లుంటాయి వాళ్ళ మొహాలు.

అంతా ప్రవాహంలో పరుగెడుతున్నారు శీఘ్రమూహం చేసుకుని శంకర్రావు [illegible] అవుతున్నాడు. అంతా వాళ్ళనదుకుతున్నామని అనుకుంటూ [illegible] పరుగెడుతున్నారని అనిపించింది శంకరరావుకి నిలబడి రిక్షాని దేన్నయినా పిలిచి ఎక్కడం అవలేదతనికి. వంతెనమీదికి వెళ్ళవల్సిన మూడు గజాల్లోనూ అన్ని మూర్లయినా అతడు కర్చీఫ్‌తో మొహ ఒత్తుకున్నాడు. మనసు నొచ్చుకున్నాడు.

వంతెనమీద తెరిపిగా వుంది. చూడవచ్చిన వాళ్లకిది ఒక వింత. పూళ్ళో పనిలేని కొందరు యువకులు సాయంత్రం వాడుకుండేకి అక్కడికి వస్తారు. సూర్యుడు కొండ వెనక్కి జారిపోయేడు. పడమటి కొండ ఒంటరి బొమ్మలాగ గంభీరంగా వున్నది

సరిగ్గా అదేవేళ యీ అమ్మాయి, కలువకాడలా నించొని, పోగ [illegible] లంత జేసుకుని పడమటి కొండల వెనకకి చూడాలని అనుకుంటున్నట్లు అందంగా అటుకేసి చూస్తున్నది. శంకర్రావుకి యీ చక్కదనం, ఆ దృశ్యం, ఎంతో హాయిగా రిఫ్రెష్‌గా వుంది.

ఆమెని మెల్లిగా పొదివి దృక్కుల్లో పెట్టుకుని హృదయంలో దాచుకునే శంకరాన్ని ఆమె చూసిందికాబోలు చెక్కిళ్ళు గులాబీలై కళ్లురెప్పనవాల్చి అటు తిరిగి, జాళ్ళ వార్చు కాబోలు వాళ్ళలో జర జరమని కదిలింది!

ఆమె నడకలో మెరుపుతీగెలు కదిలేయి అతని హృదయంలో మెరిసేయి. వెనుదిరిగి ఆ పిల్ల తన కేసి చూసి మాయమయ్యింది. తను అందమయిన వాడిని అని శంకర్రావు అనుకున్నాడు.

అంత పాత స్మృతులపొట్లం విప్పి చూసుకున్న దివ్యమూర్తికీ, యివాల్టి ఒయ్యారపు బొమ్మకీ ఏమీ తేడాలేదని అనుకుని శంకరం కళ్ళు విప్పుకున్నాడు మధురమయిన భారంతో. .

మిల మిలమని నక్షత్రాలు సాగిని గల గలమని కాళ్ళదాకావచ్చి,జాంయ్యిమని యిసకలో యింకిన అలలూ వుండి వుడిగే చెంప ఛళ్ళుమన్నట్టే లైటు హాపుసుకాంతి—

తేలిగ్గా లేచి...

కారు హెడ్‌లైట్లు ఆన్‌చేసి, కారు స్టార్టు చేస్తూ, సన్నగా యీల వేసుకున్నాడు. కారులోంచి బుర్ర బయటపెట్టి నక్షత్రాలకేసి చూసేడు. ఆనందంగా వుంది. రెక్కలొచ్చి కారు ఎగిరితే ....ఎగురుతుందా అనుకున్నాడు.

ఇంటి మెట్లు యెక్కుతూ ఏదో పులకింత చక్కిలింత పెరుగుతూ వుంటే- "ఆ అమ్మాయిని పెళ్ళాడేస్తా"అనుకుని శంకరం వున్న మెట్లు అన్నీ రెండంగల్లో లోపలికి దాటేసేడు!... అతని హృదయంలో కేరింటాలూ కేరింతలూ .

"అన్నయ్యా!" అన్నయ్య మొంఖ ప్రసన్న ముద్రలో వుండడం గమనించి పలకరించాడు తమ్ముడు ప్రకాశం.

"ఊఁ" అన్నాడు అన్న సాలోచనగా సాధారణంగా తన తమ్ముణ్ణి అదీయిదీ అడిగి విసిగెత్తించి ... వాడు యింతవాడవడానికి తనేకదా కారణం అని గర్వమయిన భావముద్రలో అవలించి దోమ తెర లాక్కుని అటు తిరిగి పడుకొనేవాడు శంకర్రావు.

కాని యివాళ "ఊఁ" అని సీలింగు కేసి చూస్తున్నాడు. ప్రకాశం అందుకున్నాడు."మరి నా చదువు అయిపో వచ్చింది...నువ్వు .పెళ్ళి" - "కానురోయి" అని శంకర్రావు అట్నుంచి యిటు ఒత్తిగిల్లి చెంపకి చెయ్యి ఆన్చుకున్నాడు నిజమే అన్నట్లు.

"మరి నీకా నాకా ..?"చలోక్తిగా అన్నాడు. మళ్లీ కళ్లు అంతచేసుకుని నవ్వేసేడు. ఆ నవ్వు బాగుంది. బుగ్గల మీద గిలిగింత పెరుగుతున్నది.

ప్రకాశం నొచ్చుకున్నట్లు మొహం పెట్టి "పో అన్నయ్యా' నువ్వు మరీ రామరాయో. రహస్యం అనుకుంటున్నావు!" అన్నాడు శంకరం నుండి జవాబు ఏమీరాకపోగా తమ్ముడే మళ్లీ అన్నాడు. "అమ్మ నాన్నా అన్నా నీకేదా! యీ అయిదారేళ్లూ ఎప్పుడయినా నామాట నువ్వు విన్నావా? ఎంతసేపూ" ఆ వేళంలో ఆగి పోయేయి వాత్సల్యంగా కళ్ళు తపతపమన్నాయి శంకరానికి.

అన్నయ్య మంచం దగ్గరగా కుర్చీ యీడ్చుకుని రహస్యం చెబుతున్న వాడిలా "అన్నయ్యా! కమల వదినా వాళ్ళకు ఉత్తరం రాయనా? . " అడిగేడు ప్రకాశం.

త్రుళ్లిపడ్డాడు అన్నయ్య శంకరం. దోమతెరలాగి, కిటికీలు టపటపా కొట్టుకుని పెద్ద గాలివీచింది.

ప్రకాశరావు కిటికీలకు గొళ్ళాలు తగిలించి, తెర లాగి మళ్ళీవచ్చి, కూర్చున్నాడు. సంభాషణ మధ్య నించి అందుకుని అన్నాడు "అమ్మ, నాన్న మరీ అంటూ వుండేది కదా! కమలని నువ్వు చేసుకుంటావని . . ఆ పిల్లకెక్కడా నవ్వంటే యిష్టమని?"

అన్న మొహంలో మేఘాలు ఆవరించేయి. కళ్ళల్లో చిక్కని విదులు చేసుకున్నాయి. అర్థంకాని మొహం

(మిగతా 6 వ పేజీలో)

సీతారామా మైకాగని వివాదంలో యజమానులకు ప్రభుత్వ మద్దతు

కార్మికులను నిరుద్యోగానికి గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించాలని విజ్ఞప్తి

ప్రపంచ ప్రశాంతికల లక్ష్యం మన దేశంలో ఒకవైపున కుబేరులూ ఇంకొకవైపున కుచేలురూ లేకుండా చేయడమేనని పండిట్ నెహ్రూ ఉద్ఘాటిస్తున్నారు. కాని యీ సూక్తులకు, ఆచరణకు ఎంతో వ్యత్యాసమున్నదీ రుజువు చూస్తూనే వున్నాం. ఉన్నవారికీ లేనివారికీ వ్యత్యాసాన్ని తగ్గించుకుంటూ శ్రేయోరాజ్యాన్ని నిర్మించడమే మా ధ్యేయం అని బాకాలూదుతుంటున్న మన పాలకులు పరిశ్రమాధిపతులకు కార్మికులకు మధ్య వివాదం చెలరేగినప్పుడు యేవైఖరి అవలంబించుతున్నదీ తెలుసుకోవలసివున్నది.

నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా కలిచేడులో సీతారామా మైకా గని వుంది. ఆ గనిలోనూ, ఫ్యాక్టరీలోనూ మొత్తం 520 మంది కార్మికులు పని చేస్తారు. ఆ గని యజమానులకు సంబంధించిన ఒకవ్యక్తి ఫ్యాక్టరీలో పనిచేయు ఒక స్త్రీని అవమానపర్చాడనే కారణంతో కార్మికులందరూ నిరసనగా ఒకరోజు సమ్మె చేశారు. ఈ కారణాన్ని పురస్కరించుకొని గని యజమానులు 19 మంది యూనియన్ ముఖ్యులకు నోటీసులు ఇచ్చి 28-4-58 పని నుండి నిల్పివేశారు.

యూనియన్ యీ విషయంపై సెంట్రల్ లేబరు కన్సిలియేషన్ ఆఫీసరుకు రిపోర్టు చేసింది. గనియజమానులు 19 మంది కార్మికులను డిస్మిసు చేయడం సరికాదనీ, వారిని మరల పనిలో పెట్టుకోవలసిందని కన్సిలియేషన్ ఆఫీసరు సలహా యిచ్చి వెళ్ళారు. అయినా మేనేజిమెంటు యేమాత్రం అంగీకరించలేదు. పైపెచ్చు యింకొక 13 మందిని కూడ పని నుండి నిల్పివేశారు. ఇంకా చాల మందిని నిల్పివేస్తామని మేనేజిమెంటు అంటూ వచ్చింది. కార్మికులందరిలోనూ ఆందోళన బయలుదేరింది. ఈ పరిస్థితులలో గత్యంతరం లేక మైకా వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ జక్కుల ఆదిశేషయ్య గనివద్ద నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిరాహారదీక్ష - ఒప్పందం

కలిచేడు సీతారామా మైకా గనివద్ద 1958 మే 20 నుండి 31 వరకు మండుటెండలో తీవ్రమైన వడగాడ్పులలో యీ నిరాహారదీక్ష సాగింది. ఈవార్త రాపూరుతాలూకాలోని అన్ని గనులకూ ప్రాకింది. ప్రతి దినం అన్ని గనుల నుండి వందల సంఖ్యలో మైకా కార్మికులూ, యితర ప్రజలూ వచ్చి నిరాహారదీక్ష బూనిన శ్రీ ఆదిశేషయ్యగారిని చూచి పరామర్శించి వెళ్లారు. ఈ నిరాహారదీక్ష కారణంగా అచటి ప్రజలలో చాలా అలజడి, ఆందోళన బయలుదేరింది. ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ పరిస్థితులలో నెల్లూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆనందరాం యూనియన్ నాయకులతో, గని యజమానులతో కూడ సంప్రదింపులు జరిపి ఒక అగ్రిమెంటు కుదిర్చారు. ఆ అగ్రిమెంటు ప్రకారం పనినుండి మొదట నిల్పివేసిన 19 మంది కార్మికులలో మేనేజిమెంటు సూచించే 12 మందిని వెంటనే పనిలోకి చేర్చుకోనునట్లున్నూ, తక్కిన 7 మందిని గూర్చి నిర్ణయించుటకు మేనేజిమెంటు పక్షంవారు యిరువురూ, యూనియన్ తరఫు యిరువురూ ఉభయపక్షాలకు సమ్మతమైన ఒక లేబరు డిపార్టుమెంటు వుద్యోగి (అధ్యక్షుడు) వుండి తీర్పు చెప్పాలని అగ్రిమెంటు సారాంశం. ఈ కమిటీకి లేబరు డిపార్టుమెంటుకు చెందిన ఫలానా ఆఫీసరు అధ్యక్షుడుగావుండాలని నిర్ణయించబడలేదు. ఈ కమిటీకి ఫలానావారు కన్వీనరుగా వుండాలని కూడ పేర్కొనబడలేదు. ఫలానా తేదీలోపల యీ కమిటీ తన తీర్పు యివ్వాలని కూడ సూచించబడలేదు. ఇవి అగ్రిమెంటులోని లోపాలు.

ఉభయపక్షాలవారూ ఆ అగ్రిమెంటుపై చేవ్రాలు చేశారు. నిరాహారదీక్ష విరమించబడింది. ఆ సందర్భంలో కార్మికులు ప్రజలు మొత్తం వెయ్యిమందితో జరిగిన బహిరంగ సభలో యజమానుల పక్షాన ప్రముఖ న్యాయవాది శ్రీ రేబాల దశరథరామిరెడ్డిగారు మాట్లాడుతూ యజమానులు కార్మికులు అన్యోన్యంగా మెలగాలని ఒక వారం పది దినముల పిమ్మట తక్కిన 7 గురు కార్మికులను కూడ మేనేజిమెంటు పనిలో పెట్టుకొంటుందని హామీ యిచ్చారు. ఇది శ్రీ యస్.పి.; పార్లమెంటు సభ్యులు శ్రీ కె.ఎల్. నరసింహంగార్ల సమక్షంలో జరిగింది. 31-5-58 న నిరాహారదీక్ష విరమింపబడి కార్మికులందరూ పనిలో ప్రవేశించారు. యూనియన్ మిలిటెంట్లు [illegible]గురిని మినహాయించి తక్కిన 13 మందిని మేనేజిమెంటు పనిలో పెట్టుకున్నది.

నిరాహారదీక్ష విరమించిన పిమ్మట పది, పదిహేను దినములాగి తక్కిన 7 గురు కార్మికుల విషయం కూడ పరిష్కరించి తమ వాగ్దానం నెరవేర్చకోవలసిందిగా యూనియన్ ప్రతినిధులు డి.యస్.పి. గారూ, మేనేజిమెంటు పక్షం వారినీ కోరుతూవచ్చారు. కాని మేనేజిమెంటు యిష్టపడక రోజులూ, నెలలూ గడుపసాగింది. నెల్లూరుకూ గూడూరుకూ తిరిగి తిరిగి 52 దినములు ఓర్పు వహించి 1958 జూలై 22 న లోగడ చేసుకున్న అగ్రిమెంటు అమలు జరపవలసిందిగా యూనియన్ మేనేజిమెంటుకు వ్రాసింది. మేనేజిమెంటు జూలై 28న సమాధానం వ్రాస్తూ తమ వద్దకు యూనియన్‌నుండి యింతవరకు ఎవ్వరూ రాలేదని, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యల్. నరసింహంగారు వస్తే యీ సమస్య సులభంగా పరిష్కారమవుతుందని వ్రాసింది.

మరల జూలై 29 న యూనియన్ మేనేజిమెంటుకు వుత్తరం వ్రాస్తూ యూనియన్ ప్రతినిధులు యిద్దరిని సూచించి కమిటీ అధ్యక్షునిగా వుండుటకు కేంద్ర లేబరు ఆఫీసర్లు అందుబాటులో లేనందున రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నెల్లూరు, లేక గూడూరు లేబరు యిన్‌స్పెక్టర్లలో యెవరైనా అధ్యక్షునిగా వుండుటకు తమకు అభ్యంతరం లేదని తెలిపింది. 4-8-58 న కమిటీ మీటింగు జరపాలనికూడ సూచించింది. అంతే కాక శ్రీ కె. యల్. నరసింహంగారు రావాలని రోజులు గడపడంకూడ సరికాదని ఆ వుత్తరంలోనే వ్రాసింది. యూనియన్ ప్రతినిధు లిరువురినీ, అధ్యక్షుని సూచించిన యూనియన్ లెటరుకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ మేనేజిమెంటు 2-8-58 న యూనియన్‌కు వ్రాసింది. ఆరోజునే కె. ఎల్. నరసింహంగారికికూడా మేనేజిమెంటు "మీరు వస్తేనేగాని యీ సమస్య పరిష్కారం కాదంటూ" వ్రాసింది.

జూలై 29 న వ్రాసిన జాబుకు మేనేజిమెంటు తన సంతోషాన్ని (2-8-58) తెలియజేయడంలో తమ సూచనలకు మేనేజిమెంటు అంగీకరించిందని అభిప్రాయపడి యూనియన్ 7-8-58 న మేనేజిమెంటుకు మరల లెటరు వ్రాసిందిజి. అందరికీ అందుబాటులో వుంటాడు గాన గూడూరు లేబరు యిన్‌స్పెక్టరు శ్రీ ఏ. వి. రాఘవరెడ్డిగారి పేరును యూనియన్ కమిటీ అధ్యక్ష పదవికి సూచించింది.

కాని మేనేజిమెంటు 9-8-58 న యూనియన్‌కు మరల జాబు వ్రాస్తూ గూడూరు లేబరు యిన్‌స్పెక్టరు గాని నెల్లూరు లేబరు యిన్‌స్పెక్టరు గాని కమిటీ ఛైర్మన్‌గా వుండుటకు తామెక్కడా అంగీకరించలేదని అన్నారు. పైగా కే. యల్. నరసింహంగారూ, డి. యస్. పి. గారూ యిరువురూ రావలసిన అవసరం వుందని కూడ వ్రాశారు.

శ్రీ కె. యల్. నరసింహంగారు తనకు యెన్ని యిబ్బందులున్నా అన్నీ సర్దుబాటు చేసుకొని యీ వివాదం పరిష్కారం చేయుటకు సాయపడే నిమిత్తం తాను గూడూరు 16-8-58 న రాగలనని వ్రాయగా మేనేజిమెంటు 22-8-58 తర్వాత రావలసిందిగా కోరింది. తుదకు వారు 27-8-58 న రాగలనని వ్రాశారు. ఈ తేదీకి వుభయపక్షాలు సమ్మతించాయి.

రాయబారాలు విఫలం కావటంతో 79 రోజులు ఓర్చుకొని యూనియన్ సమ్మె నోటీసు ఇచ్చింది. సెప్టెంబరు 11 వ తేదీ నుండి సమ్మె జరిగింది. సమ్మె 25 రోజులు సాగింది. సమ్మెను భగ్నంచేసేందుకు ప్రభుత్వం దారుణ నిర్బంధ విధానం అవలంబించింది. చిట్టచివరకు పార్లమెంటు సభ్యులైన శ్రీ కె. ఎల్. నరసింహం, రాజబహదూర్ గౌడ్ గారల సలహాపై అక్టోబరు 6 వ తేదీన సమ్మె ఆపుచేయబడింది.

సమ్మె విరమణ పిమ్మట కార్మికులపై జరుగుతున్న దాడి

6-10-58 న కార్మికులందరూ పనిలో ప్రవేశించబోగా యెవ్వరినీ లోనికి రానీయకుండా గేట్లు బిగవేసి పోలీసు కాపలా పెట్టారు. ఒక్కపూట గడిచిన తర్వాత జిల్లా కలెక్టరు జోక్యం చేసుకోగా ఆ సాయంత్రం గేట్లు తెరిచారు. కాని ఆదినమే 17 మంది యూనియన్ ముఖ్యులను కారణం చూపకుండానే సస్పెండు చేస్తూ నోటీసులు యిచ్చి యిళ్లకు పంపించారు. 7-10-58 న పైన సస్పెండు చేయబడ్డ 17 మందికి ఛార్జిషీట్లు పోస్టులో అందజేశారు. చట్టవిరుద్ధమైన సమ్మెలో పాల్గొన్నారని, సమ్మెకు సహాయపడ్డారనీ వీరిపై నేరాలు ఆరోపించారు. ఈ కార్మికులు తమపై పెట్టిన ఛార్జిషీట్లకు 18-10-58 న సమాధానాలు పంపుకున్నారు. అంగు మీదట 17 మందిని తాము 6-11-58 న స్వయంగా విచారించుతామని నోటీసులు పంపి మరల 5-11-58 తేదీన విచారణ వాయిదా పడిందనీ పై 17 మందీ వెంటనే డ్యూటీలో చేరవలసిందనీ వ్రాయగా 17 మందీ ఆ ప్రకారమే నవంబరు 7,8 తేదీలలో పనులలో ప్రవేశించారు. ఈ 17 మందిని పనినుండి తీసివేసిన విషయంపై 12-11-58 న మద్రాసులో రీజియనల్ లేబరు కమిషనరు ఆఫీసులో వుభయపక్షాల సమక్షంలో విచారణ జరిగి అగ్రిమెంటు కుదిరింది. దాని ప్రకారం మేనేజిమెంటు 17 మంది కార్మికులపై సస్పెన్షన్ ఆర్డర్లు ఉపసంహరించుకుంటున్నామనీ, వారిని పనిలో పెట్టుకుంటామనీ, పనినుండి నిల్పిన రోజులకు జీతం కట్టియిస్తామనీ కూడ అంగీకరించారు. ఆ అగ్రిమెంటు కుదిరింది. కాని ఆ 17 మందిని ఆనాటి నుండి లేఆఫ్‌లో వుంచి తాము లోగడ ఆరోపించిన నేరాలపైనే మరల 28-11-58 న తామే విచారణ జరిపి ఆ 17 మందిని 4-12-58 నుండి పని నుండి తొలగించారు.

రీజియనల్ లేబరు కమిషనరు సమక్షంలో సస్పెన్షన్ ఆర్డర్లు రద్దుచేసుకొని అందరిని పనిలోకి తీసుకుంటామని అగ్రిమెంటులో చేవ్రాలు చేసి ఆ పాత ఆరోపణల మీదనే ఆ 17 మందిని మరల వుద్యోగంనుండి తొలగించడం యెలా చట్టసమ్మతమో కార్మిక శాఖ వున్నతోద్యోగులు యిదెలా సక్రమమని తోస్తున్నదో తెలియదు.

సమ్మె విరమించిన నాటి నుండి సుమారు 300 మంది కార్మికులను నెలల తరబడి లేఆఫ్‌లో వుంచారు. 25 దినములు సమ్మె జరిగినందువల్ల గనులలో నీళ్ళు నిలిచి పనిలేదని కొన్నాళ్ళు చెప్పారు. ఏదో ఒక కుంటిసాకు యెప్పటి కప్పుడు చెబుతూ కార్మికులందరిని యిబ్బందులకు గురిచేశారు.

రిట్రెంచిమెంటు

[illegible] 300 మంది కార్మికులకు పైగా లేఆఫ్‌లో వుంచి గనులలో పనిజరిగే స్థలం వరకు ట్రక్కులైను వేశాం కాబట్టి గనిలోపల మట్టి మోతకూలీలను తగ్గించవలసి వచ్చిందంటూ కారణం చూపి 20-11-58 న 84 మంది గని కార్మికులను రిట్రెంచి చేశారు.

ఈ విధంగా రిట్రెంచి చేయుటలో సీనియారిటీని గమనించలేదు. కార్మికుల యొక్క సర్వీసు విషయంలో యూనియన్ చెప్పేదానికి, మేనేజిమెంటు చెప్పేదానికి చాల వ్యత్యాసమున్నది. యూనియన్ యీపై 84 మందిని రిట్రెంచి చేయడం సరికాదని తెలియచేయగా ఆ విషయం విచారించుటకు మద్రాసు రీజియనల్ లేబర్ కమిషనర్ 30-12-58 న కలిచేడుకు గనివద్దకు తనిఖీ నిమిత్తం వచ్చారు. కాని మేనేజిమెంటు అడ్మిషన్ రిజిష్టర్లు గనివద్ద లేవని సాకుపెట్టి వాయిదా కోరుకున్నది. ఆ ప్రకారమే కమిషనరు మేనేజిమెంటుకు 2-1-59 వరకు వాయిదా యిచ్చారు. తుదకు గని యజమానులు 84 మందిని రిట్రెంచి చేయడం చట్టబద్ధంగానే వున్నదని తీర్పు యిచ్చారు.

వందల సంఖ్యలో కార్మికులను లేఆఫ్‌లో వుంచిన విషయంపై 30-12-58 న రీజియనల్ లేబరు కమిషనరు ఎదుట గూడూరులో వుభయపక్షాలకు అగ్రిమెంటు కుదిరింది. ఆ ప్రకారం మేనేజిమెంటు 1-1-59 నుండి సీతారామా గనిలో రెండవ షిఫ్టు ప్రారంభించుతున్నాం కాబట్టి లేఆఫ్‌లో వుంచిన కార్మికులందరిని క్రమక్రమంగా పనిలో పెట్టుకుంటామని మేనేజిమెంటు అంగీకరించింది. కార్మికులందరూ సంతోషించారు. కాని అన్ని అగ్రిమెంట్లకు వలెనే యీ అగ్రిమెంటును కూడ కాలదన్ని గని యజమానులు మరల 21-3-59 న 134 మంది కార్మికులను రిట్రెంచి చేశారు. అగ్రిమెంటు ప్రకారం లేఆఫ్‌లో వుండినవారిని పనిలోకి పెట్టుకోకపోగా 10 మందిని మాత్రం కొద్ది రోజులు పెట్టుకొని తుదకు 134 మందిని అసలు పనినుండే తొలగించారు. రెండవ షిప్టు ప్రారంభమైనా సరుకు యెక్కువగా రావడం లేదనీ, గనిని అభివృద్ధి చేయవలసి వుందని ఇంకొక సాకు చూపించారు.

నిర్బంధ విధానం

యూనియన్‌ను విచ్ఛిన్నం చేయాలనే దృఢ సంకల్పంతో గని యజమానులు తమ యిచ్ఛవచ్చినట్లు తీవ్ర నిర్బంధ విధానం అమలు జరుపుతున్నారు.

1958 ఏప్రిల్ లో నిల్పివేసిన 7 గురు కార్మికుల విషయం అట్లనే వుంది.

1958 నవంబరులో 84 మందిని రిట్రెంచి చేశారు.

1958 డిశంబరులో 17 మందిని పని నుండి తొలగించారు.

ఇంకొక పర్యాయం యింకొక 11 మందిని తొలగించారు.

1959 మార్చిలో 134 మందిని రిట్రెంచి చేశారు.

1958 అక్టోబరునుండి 300 మంది కార్మికులను లేఆఫ్‌లో వుంచి బ్యాచీలు బ్యాచీలుగా రిట్రెంచిచేస్తూ 260 మందిని నిరుద్యోగానికి గురిచేశారు. ఇంకొక 40 మందివరకు యింకా లేఆఫ్‌లో వుంచారు. తమకిష్టంలేని వారిని పనినుండి తొలగించాలని సిద్ధపడుతున్నారు.

అయినప్పటికి గని కార్మికులలో నిరుత్సాహం ప్రబలి తమ పోటీ యూనియన్‌లో చేరుటలేదని కార్మికులపై రకరకాల ఒత్తిడులు సాగిస్తున్నారు. కార్మికులు పనిలో లేరుకాబట్టి కార్మికుల బిడ్డలకు వెల్‌ఫేర్‌ఫండు వారు మధ్యాహ్నం భోజనం పెట్టకుండా చేస్తున్నారు. వుద్యోగాలు పోయి నానా అవస్థలు పడుతూ ఏదోవిధంగా జీవించుదామనే తలంపుతో యూనియన్ ముఖ్యులు కూరగాయల అంగళ్లు పెట్టుకున్నా సోడా షాపు పెట్టుకున్నా తాము పోటీ అంగళ్లు పెట్టించి కార్మికుల జీవనానికి అడ్డు తగులుతున్నారు. గని యజమానులు లారీ చందాలు వేసికొని కొంత నిధి చేకూర్చి తమ తాబేదార్లచే పోటీ యూనియన్ పెట్టించి తమ యూనియన్‌లో చేరితే యే యిబ్బందులు వుండవనీ అందరికి వుద్యోగాలు లభిస్తాయనీ రకరకాల ప్రచారం చేయిస్తున్నారు. తమ గనిలో పనినుండి తొలగించిన వారికి యింకే గనిలో పని యివ్వకుండా అన్ని గనులకు వర్తమానాలు పంపి కట్టుదిట్టం చేయిస్తున్నారు.

ఈ చర్యలన్నీ దేనికి?

లక్షలు ఆర్జించి విలాస జీవితాలు గడిపే గని యజమానులంతా ఒక్కటై యింత తీవ్ర నిర్బంధ విధానం యెందువల్ల అమలు జరుపుతున్నారు? ఆంధ్ర ప్రదేశ్ మైకా వర్కర్సు యూనియన్ గత 20 యేళ్లనుండి మైకా కార్మికుల శ్రేయస్సుకొరకు పనిచేస్తూ చట్టబద్ధంగా కార్మికులకు రావలసిన సౌకర్యాల కొరకు కృషిచేస్తూ కార్మికుల విశ్వాసాన్ని చూరగొన్నది. ముఖ్యంగా ఒకటిన్నర సంవత్సరం నుండి యూనియన్ గనుల ప్రాంతంలో గని కార్మికుల స్థితి బాగుపర్చేందుకు పాటుబడుతున్నది. కనీస వేతనాల చట్టం ప్రకారం జీతాలు యివ్వకుండా నిల్చిపోయిన డబ్బు కల్యాణరామ మైకా గనిలో 25 వేల రూపాయిలు ఆ గని కూలీలకు యూనియన్ యిప్పించగల్గింది. సీతారామా గనిలో యెరండు బీవు బకాయిలు, ప్రసూతి సెలవుల డబ్బు సుమారు నాల్గయిదు వేల రూపాయల వరకు కార్మికులకు యిప్పించింది. గనులలో ప్రమాదాలు జరిగి చనిపోయిన, లేక వికలాంగులయిన కార్మిక కుటుంబాలకు ప్రతిసంవత్సరం కొన్ని వేల రూపాయల వరకు యూనియన్ నష్టపరిహారం యిప్పించగల్గుతున్నది. పైగా యిప్పుడు గనుల ప్రాంతంలో సిలికాసిస్ వ్యాధి తీవ్రంగా వ్యాపించుతూ కార్మికులు వందలసంఖ్యలో యీ వ్యాధికి గురి అవుతున్నారు. ఈ వ్యాధికి గురి అయిన కార్మికులకు నష్టపరిహారం యివ్వాలని యూనియన్ ఆందోళన చేస్తున్నది.

గనుల ప్రాంతంలో యూనియన్ బలపడితే కార్మికులను క్రూరంగా దోపిడి చేయడానికి యజమానులకు అవకాశాలు తగ్గుతాయి. తమ లాభాలు తగ్గుతాయి. అందుచే చిత్తశుద్ధితో కార్మికులకు సేవచేయు యూనియన్‌ను విచ్ఛిన్నం చేయాలని గని యజమానులు నిర్ణయించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ మైకా వర్కర్సు యూనియన్ కమ్యూనిస్టులచే నడుపబడే యూనియన్ అనీ, 1962 జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వారు పనిచేస్తున్నారనీ గని యజమానులు ప్రచారం చేశారు. మైకాగని యజమానులయిన నెల్లేటి వెంకటకృష్ణారెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, నెల్లేటి గోపాలకృష్ణారెడ్డి మొదలగువారు తాము శాసనసభ్యులైవుండికూడ కమ్యూనిస్టులపై ఆరోపణలు చేస్తారు. వారి వుద్దేశం పెట్టుబడిదారులే శాసనసభలకు నిలబడగలవారనీ, కార్మికనాయకులు ఆ ప్రయత్నము చేయుటపోయినా అందుకు తాపత్రయ పడుతున్నారని, ఈ విధంగా తప్పుడుప్రచారం చేయడమేగాక కార్మికులపై తీవ్ర నిర్బంధం సాగిస్తున్నారు. ఈ లేబరు ఆఫీసర్లు యీ చట్టాలు తమను యేమి చేయగలవు అని బాహాటంగా చెబుతూ గనిలోనూ ఫ్యాక్టరీలోనూ పని భారం, అధికం చేస్తున్నారు.

సాంఘిక న్యాయం ఎక్కడ?

20 ఏండ్ల నుండి ఒకే ఒక యూనియన్ యేర్పడి కార్మికుల కంతో సేవ చేస్తూ 1958 సెప్టెంబరులో జరిగిన సమ్మె తప్ప అంతకు ముందెన్నడూ సమ్మె అనునదే లేకుండా పనిచేస్తూ వచ్చిన ట్రేడ్‌యూనియన్‌ను విచ్ఛిన్నం చేయుటకు మైకా గని యజమానులు యింత అక్రమాలు సాగించుతూంటే కేంద్ర ప్రభుత్వం వారి లేబరు ఆఫీసర్లు అనుసరించుతున్న వైఖరి యేమిటి? ద్విపాక్షిక ఒడంబడికలు యేమై పోతున్నాయి? కోడ్ ఆఫ్ డిసిప్లిన్ యేమవుతున్నది? నిజంగా సాంఘిక న్యాయం అమలుజరుగుటకు లేబరుఆఫీసర్లు కృషి చేస్తున్నారా? మేనేజిమెంటుకూ, యూనియన్‌కూ తనను వచ్చి గూడూరు ట్రావెలర్సు బంగళాలో కలుసుకోవాలని టెలిగ్రాములు పంపించిన రీజియనల్ లేబరు కమిషనరు ఆ తేదీ గూడూరు వచ్చి కూడ ట్రావెలర్సు బంగళాకు రాకుండా యజమానుల బంగళాలో వుండి (30-5-58) యూనియన్ నాయకులకు దర్శనం కూడ యివ్వకపోవడం సరి అయినదేనా? మరియు పది దినములుగా నిరాహారదీక్ష సాగుతూ వుద్రిక్త వాతావరణం యేర్పడి వున్న రోజున ఇలా జరగడం న్యాయమేనా? ఆరోజున ఆ ఆఫీసరే యీ వ్యవహారాన్ని పరిష్కరించి యుండిన యెడల అవకతవకల అగ్రిమెంటు కాకుండా సరి అయిన అగ్రిమెంటే కుదిరివుండేది కాదా? తర్వాత యీ పరిణామాలన్నీ తప్పేవి కదా! మరియు కార్మికులుగాని కార్మిక నాయకులుగాని అడ్వకేట్లు కాదన్న విషయం లేబరు ఆఫీసర్లకు తెలియదా? క్రిమినలు కేసులలో కోర్టులో లాయర్లు వెతికి వెతికి పాయింట్లు తెచ్చుకున్నట్లు యేదో ఒక పాయింటు వెతికి కార్మిక వర్గానికి నష్టం కలుగజేయడమేనా లేబరు ఆఫీసర్లపని? పార్లమెంటు మెంబర్ను, యూనియన్ నాయకులు కలిసి ఢిల్లీలోని చీఫ్ లేబరు కమిషనరును మద్రాసులోని ఆర్. యస్. సి. ని పలుమార్లు కలుసుకొని యీ వివాదాన్ని తామే స్వయంగా పరిష్కరించాలని పదే పదే కోరినా 'మేనేజిమెంటుకూ, మీకూ అగ్రిమెంటు వుంది. మీరే పరిష్కరించుకోవాలి' అని చెప్పడం, వ్రాయడం లేబరు ఆఫీసర్ల ధర్మమేనంటారా? పనినుండి నిల్పిన 17 మంది విషయంగాని, 1958 డిసెంబరు 30 వ తేదీ అగ్రిమెంటు తర్వాత 134 మందిని రిట్రెంచి చేయుటంగాని తమముందు జరిగిన అగ్రిమెంట్లకు పూర్తి విరుద్ధంగా వుంటే కార్మికులకు న్యాయం కలుగజేయాల్సిన బాధ్యత లేబరు కమిషనర్లమీద లేదా? ఆచరణలో కార్మికులకు ఏ సహాయం చేయకపోగా యజమానుల కార్లలో తిరుపతియాత్రలు సాగించే ఆఫీసర్లు కార్మికనాయకులతో మాట్లాడునప్పుడు 'నన్ను మీరు అపార్థం చేసుకుంటున్నారు. నేను మీ పక్షానే వున్నాను' అని ముఖప్రీతి మాటలు చెప్పాల్సిన అవసరం యేమి? ఇన్ని వందల మంది కార్మికులను తొలగించివేస్తూ తమ శక్తికి ఎదురు లేదని పరిశ్రమాధిపతులు సగర్వంగా చెప్పుకుంటూవుంటే ఆచరణలో ఒక్క విషయంలో కూడ కార్మికులకు న్యాయం కలుగనప్పుడు దేశంలో యిక ట్రేడ్‌యూనియన్లు నిలబడగలవా? వాటిలో కార్మికులకు విశ్వాసం వుంటుందా? ఈ విషయాలన్నీ చాలా లోతుగా పరిశీలించవలసివుంది.

ఐక్య ఆందోళన అవసరం

కొన్ని వేలమంది కార్మికులకు సంబంధించిన మైకా పరిశ్రమలో గని కార్మికులు అతినికృష్ట జీవితం గడుపుతున్నారు. యజమానులచే నిర్దాక్షిణ్యంగా దోపిడీ చేయబడుతున్నారు. అటువంటి కార్మికుల రక్షణార్థం పని చేయు కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేయుటకు యజమానులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ప్రభుత్వ కార్మిక అధికార్లు కూడ పరోక్షంగా యజమానులకు సహాయం చేయడం దారుణం. ఈ విధానంలో మార్పు రాకపోతే యిక కార్మికులకు వుద్యోగ భద్రతవుండదు. ఇతర పౌరస్వాతంత్ర్యాలకూ [illegible]. సాంఘిక న్యాయమూ లేదు. అందుచే ప్రభుత్వం, తమ వున్నతోద్యోగులూ యీ పక్షపాత విధానాలను మార్చుకునేట్లు కార్మిక సంఘాలన్నీ ఆందోళన చేయవలసివున్నది. ముఖ్యమైన యీ మైకా కార్మిక వివాదాన్ని ప్రభుత్వం మొదటినుండి పునర్విచారణ జరిపించి కార్మికులకు న్యాయం జరుగునట్లుచూడాలి. వందల సంఖ్యలో పనుల నుండి బర్తరఫు చేయబడిన కార్మికులకు తిరిగి పని లభించేటట్లు చూడాలి.

ఈ కోర్కెల సాధనకు ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, సోదర కార్మికసంఘాలు, కార్మిక శ్రేయోభిలాషులూ అందరూ కృషిచేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ మైకా వర్కర్సు యూనియన్ తరఫున విజ్ఞప్తిచేస్తున్నాను.

గుంటూరుజిల్లా యన్. జి. వో.ల సంఘం

గుంటూరు, ఏప్రిల్ 20

గుంటూరుజిల్లా నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం గుంటూరులో ఏప్రిల్ 19 న శ్రీ ఎ.వి. రమణయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది నూతన కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

శ్రీ యస్. వెంకటాచారిగారు అధ్యక్షునిగా, శ్రీ ఆర్. వి. రాఘవులు ఉపాధ్యక్షునిగా, శ్రీ బి. అర్జునరావు కార్యదర్శిగా శ్రీ సి. ఆదినారాయణ కోశాధికారిగా, మరి 12 గురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

బడుగు దేశాలలో స్టేట్ కాపిటలిజం

[3వ పేజీ తరువాయి]

ప్రజలపై పన్నులభారం పెరుగుతూ వుంది. అ. సం. రా. ఏర్పడినప్పటి నుంచి (1793) 1950 వరకు పన్నుల రూపంలో ప్రభుత్వం వసూలు చేసిన ధనంకంటె 1950 నుంచి 1956 వరకు వసూలు చేసిన ధనం కొన్ని కోట్లడాలర్లు ఎక్కువ. (కాపిటల్) అమెరికా ప్రభుత్వ ఋణం విపరీతంగా పెరుగుతోంది. 1932 లో 1949 కోట్ల డాలర్లు. 1957 లో 27437 కోట్ల డాలర్లు ప్రజల దగ్గరనుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన ధనం అమెరికా ప్రభుత్వం గుత్తపెట్టుబడిదారులకు కట్టబెడుతోంది.

పెట్టుబడిదారులలో ఒక వర్గముకు మాత్రమే ప్రభుత్వ వ్యయంవలన లాభాలు వస్తున్నాయి. ఆ వ్యయంవలన ప్రజల కొనుగోలుశక్తి అంతగా పెరగదు గనుక పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలు తీవ్రతరమవుతాయి.

స్టేటు కాపిటలిజం పెట్టుబడిదారుల లాభాల రక్షణకు ఉపయోగపడుతోంది. ఆర్థికాభివృద్ధికిగాని ప్రజల శ్రేయస్సుకుగాని ఉపయోగపడటం లేదు.

బడుగుదేశాలలో స్టేటు కాపిటలిజం

బడుగుదేశాలలో స్టేటు కాపిటలిజం అభివృద్ధికరపాత్ర వహించుతోంది. ప్రభుత్వ రంగంలో పరిశ్రమల స్థాపనకొన్ని ప్రత్యేక కారణాలున్నాయి. పారిశ్రామికీకరణ త్వరగా జరగాలంటే పెట్టుబడిదారులపై ఆధారపడి వుండటానికి వీలులేదు. లాభాలు వచ్చేచోటనే పెట్టుబడులు పెట్టటానికి ముందుకు వస్తారు పెట్టుబడిదారులు. భారీపరిశ్రమల అభివృద్ధి గాంచనిదే, ఆర్థిక స్వాతంత్ర్యము లభించదు. [illegible], పరిశ్రమల అభివృద్ధి త్వరగా జరగటానికి వీలుండదు. భారీ పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి చాల ఎక్కువగావాలి. అంత పెట్టుబడిపెట్టగల స్తోమతపెట్టుబడిదారులకుండదు. పైగా విదేశీయ సాంకేతిక నిపుణుల సహాయం కావాలి. ప్రభుత్వస్థాయిలో ఆ సహాయమును పూర్తిగా వినియోగించడానికివీలవుతుంది. సోషలిస్టు దేశాల్లో ప్రభుత్వరంగం సాధిస్తోన్న అపూర్వ విజయాలు ఈ ప్రభుత్వాలకు ఆదర్శప్రాయంగా వున్నాయి.

స్టేటు కాపిటలిజం బడుగుదేశాల ఆర్థికాభివృద్ధికి నిస్సందేహంగా తోడ్పడుతుంది. కాని ఆ అభివృద్ధి నిరాటంకముగా జరిగి ప్రజల జీవన ప్రమాణాలు పెరగటానికి తోడ్పడాలంటే రెండు సమస్యలు విజయవంతముగా పరిష్కరింపబడాలి.

(1) ఇంపీరియలిస్టుదేశాలు పన్నే వలలో చిక్కుకూడదు. అవి ఏర్పరచే మిలిటరీ కూటములలో చేరకూడదు. ద్విపక్ష రక్షణ ఒడంబడికలు చేసికోకూడదు. అలా దగ్గర సంబంధాలు వాటితో ఏర్పరచుకుంటే స్టేటు కాపిటలిజమునకు ఉపయోగపడే ధనాన్ని మిలిటరీపై ఖర్చుపెట్టాలి. ఫిలిప్పయిన్సు, ఇజ్రాయిల్ దేశాలలో స్టేటు కాపిటలిజం త్వరగా అభివృద్ధి చెందినప్పటికీ, ప్రజల కొనుగోలుశక్తి పెరగపోటానికి కారణం ఆదేశాలు అమెరికాతో చేసికొన్న రక్షణ ఒడంబడికలే కారణం. టర్కీలో రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం స్టేటు కాపిటలిజం అభివృద్ధి దేశాన్ని ఆర్థికంగా పటిష్టం చేయటానికి తోడ్పడింది. జాతీయ బూర్జువా వర్గాలు బలపడినాయి. రెండవ ప్రపంచయుద్ధం తరువాత టర్కీకి "నాటో" (ఉత్తర అట్లాంటిక్ కూటమి) లో సభ్యత్వం లభించినది. బడ్జెటులో ఎక్కువ భాగం మిలిటరీపై ఖర్చు చేయాల్సి వస్తోంది. దేశరక్షణకు అవసరమున్నా లేకపోయినా అమెరికాలో తయారయిన అధునాతన ఆయుధాలు కొని తీరాల్సిందే! అమెరికా దగ్గరనుంచి క్రొత్తగా తీసికొన్న అప్పుల్లో సగానికి పైగా పాత అప్పులపై పెరిగే వడ్డీ, అసలులో కొంతభాగం చెల్లించటానికే సరిపోతోంది.

(2) స్టేటు కాపిటలిజం అభివృద్ధి ఒక దశకు చేరుకున్న తరువాత జాతీయ పెట్టుబడిదారులు దాని అభివృద్ధి కొనసాగటానికి అవరోధాలు కల్పిస్తారు. విదేశీయ పెట్టుబడి దారులతో కలసి క్రొత్త పరిశ్రమల స్థాపనకు పూనుకుంటారు. వారు నిర్వహించలేని పరిశ్రమలను ప్రభుత్వం నిర్వహిస్తే వారికి అభ్యంతరముండదు. మన దేశములో స్టేటు కాపిటలిజం అభివృద్ధిని పరిశీలిస్తే పెట్టుబడి దారులు నిర్వహించే అభివృద్ధి నిరోధక పాత్ర స్పష్టంగా బయట పడుతుంది.

రక్షణ మంత్రిత్వశాఖ; లారీలు, మోటారుకార్ల తయారుచేసికోటానికి జర్మనీ, జపానులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే పెట్టుబడిదారులు వారి కొంప మునిగిపోయినట్లు గోలచేస్తున్నారు. (వారి లాభాలు తగ్గుతాయి గనుక) ప్రభుత్వం ధాన్యం టోకు వ్యాపారాన్ని నిర్వహించటానికి నిశ్చయించుకుంటే, ఆ నిశ్చయాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని ఒత్తిడి తీసికొస్తున్నారు. వ్యవసాయ రంగంలో సేవా సహకార సంఘముల స్థాపనతో దేశంలో అంతర్యుద్ధమే వస్తుందని బెదిరిస్తున్నారు. వారి పరిశ్రమలకు ప్రభుత్వం చౌకగా విద్యుచ్ఛక్తి, ఉక్కు, యంత్ర పరికరములు సప్లయిచేయాలని, వారికి లాభాలు వచ్చే పరిశ్రమల జోలికి ప్రభుత్వం వెళ్లకూడదని వారి వాదనల సారాంశము. వీరికి వంత పాడుతున్నాయి సామ్రాజ్యవాద దేశాలు. మూడో పంచవర్ష ప్రణాళిక ప్రమాణాన్ని తగ్గించాలని, విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు ప్రత్యేక సదుపాయములు కల్పించాలని డిమాండు చేస్తున్నారు. వాళ్ళు చేసే ఆర్థిక సహాయాన్ని ఎరగా చూపించి, ప్రభుత్వ పారిశ్రామిక విధానం మార్చుకోవాలని ఒత్తిడి తీసికొస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెటులో ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి ఆస్తిపన్ను, కంపెనీల అధిక లాభాలపై పన్నులు తొలగించటం, విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులను సంతోష పెట్టటానికే! దేశాభివృద్ధి నిరాటంకముగా సాగాలంటే పెట్టుబడిదారులను అదుపులోకాట్టి, ప్రజల కొనుగోలు శక్తిని పెంచటానికి త్వరిత చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. పెట్టుబడిదారుల దోపిడీ నుండి ఫ్యూడల్ ఆర్థిక సంబంధాల నుండి ప్రజలకు విముక్తి కల్గించాలి.

బడుగు దేశాలలో స్టేటు కాపిటలిజం పెట్టుబడిదారులకు సాధనంగా ఉపయోగపడకుండా చూడాల్సిన బాధ్యత దేశాభివృద్ధి నిశాంక్షించే ప్రజాతంత్ర పార్టీలపై వుంది.

సోషలిస్టు దేశాలు

సోషలిస్టు దేశాలలో అపూర్వమైన ఆర్థికాభివృద్ధి జరగటానికి కారణం ఉత్పత్తి సంబంధాల సంకెళ్లనుండి ఉత్పత్తిశక్తులను విముక్తి చేయటమే! [illegible] శక్తులు అనువులో [illegible] ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధిస్తున్నాయి. పెట్టుబడిదారీ దేశాలలో ఆర్థికమాంద్యంవలన ఉత్పత్తి తగ్గుతూవుంటే, అక్కడ ఉత్పత్తి పెరుగుతూంది. పెట్టుబడిదారీ దేశాల్లో ధరలు పెరుగుతోంటే అక్కడ ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. ధరలు పెరగటంతో మధ్యతరగతి ప్రజలు కార్మికుల అసలు జీతాలు తగ్గుతాయి. "[illegible] పెరగకుండా ఆర్థికాభివృద్ధిని సాధించలేని దశలోకి పెట్టుబడిదారీ విధానం చేరింది. అదితన బలహీనతను తెలుపుతోంది" అంటాడు బెవాన్.

సోషలిస్టు దేశాల ప్రణాళికలు పరిశీలిస్తే ఒక విషయం బోధపడుతుంది. భారీపరిశ్రమల అభివృద్ధిరేటు వినిమయ వస్తువులు తయారుచేసే పరిశ్రమల (లఘుపరిశ్రమలు) అభివృద్ధిరేటుకంటె ఎక్కువ. అంతేగాని వాడకపు వస్తువుల ఉత్పత్తి తగ్గటం అనేది ఎక్కడా జరగలేదు. తూర్పు యూరపు సోషలిస్టు దేశాల్లో 1957 లో పంచదార ఉత్పత్తిలో 31 శాతం, నూలు వస్త్రాలు 8 శాతం, తోలుచెప్పులు 7 శాతం అభివృద్ధి అయినాయి. జెకోస్లావేకియా చెప్పులు, ఉన్నిదుస్తులు తలసరి ఉత్పత్తి అమెరికా, ఫ్రాన్సు మొదలైన దేశాలను మించినది. పంచదార తలసరి ఉత్పత్తిలో తూర్పు జర్మనీ, పోలెండు, జెకోస్లావేకియా దేశాలు — అమెరికా బ్రిటను ఫెడరల్ జర్మనీలను మించినాయి. రష్యాలో 3 సంవత్సరాలలో 7½ కోట్ల ఎకరాల బీడు సాగులోనికి తీసికొని రాబడినది. చైనాలో ఆహారపు పంటలు 1958 లో 100 కి 80 వంతులు ఎక్కువ పండించారు. ఇదివరకు వరిపంటలో ఎకరానికి సరాసరి ఉత్పత్తిలో జపానుది అగ్రస్థానం. ఇప్పుడు ఆస్థానాన్ని చైనా ఆక్రమించుకుంది. చైనా రైతులు పండించేపంటలు శాస్త్రజ్ఞులకే సంభ్రమాశ్చర్యాలు కల్గిస్తున్నాయి. వ్యవసాయ శాస్త్రంలో నూతనశకం ప్రారంభించారు.

స్టేటు సోషలిజానికి, సోషలిజానికి వుండే భేదమును విస్మరించే వాళ్ళు కళ్ళుండీ చూడలేనివాళ్ళని అనుకోవాలి.

లేఖలు

పెనుమత్సయోగిని మరణంపై ప్రచారం

అర్యా,

పెనుమత్స మహాయోగిని ఇటీవల మరణించినది.

ఆమె ప్రాణము బ్రహ్మరంధ్రము నుండి పోయినదని పరికొత్త ప్రచారం జరుగుచున్నది. శరీర నిర్మాణ శాస్త్రము నంతను పరిశీలించినను బ్రహ్మరంధ్రమనునది లేదని తేలును. బహుశా ఇది ఆధ్యాత్మిక వాదుల కల్పన. శారీరక, మానసిక చైతన్యములు పూర్తిగా నశించగా మెదడునందలి అన్ని కేంద్రములు తమ తమ వ్యాపారముల నిర్వహించక పోవుటచే అస్పష్ట చైతన్యమునందున్న, హృదయము, ఊపిరితిత్తులు, జీర్ణకోశము మొదలగుగాగల శరీరావయవములు తమ నిర్దిష్ట కార్యక్రమాలను నిర్వర్తించుట పూర్తిగా మానును. దీనినే మరణమందుము. అంతియేకాని ప్రాణము బ్రహ్మరంధ్రమునుండి పోవుట అభూత కల్పన.

ఉచితానుచిత జ్ఞానములేని ఆమె శిష్యులు 'యోగమా' 'రోగమా' తెలుసుకోలేక ఆమెను ఒక మహాయోగినిగాజేసివైచిరి. ఇదిగో పులియనిన అదిగో తోకయనిరెడు ప్రజలు [illegible] సమర్థించ జూసిరి. ఇది అదనుగా నెంచి కొందరు స్వార్థపరులు ఆమెకు సమారాధనలు మొదలుపెట్టిరి. అమాయకులైన ప్రజలు ప్రతి సంవత్సరము కొన్నిలక్షల డబ్బు ఖర్చుపెట్టి ఆమె, దర్శనార్థము వెళ్ళుచుండిరి. తత్ఫలితముగ కొందరికి కాళ్లు, చేతులు విరుగుట, మరికొందరికి అంటువ్యాధులు సోకుట, కొందరి కాపురములు చెడుట, కొందరు సోమరులై మహాయోగిని పేరు చెప్పుకొని బ్రతుకుట జరుగుచున్నది. ఈమె దర్శనార్థమై వెళ్ళు ప్రజలు ఈమెపై భక్తితోకాదు కేవలము వింత అందునను వెర్రిచేతనే వెళ్ళిరి. పిల్ల చచ్చినను పురిటికంపు పోలేదనునట్లు ఆమెను గురించి యింకను అసత్య ప్రచారములు చేయుచున్నారు. పాపములను మూడలేక ఆమె మరణించినదని మరియొక ప్రచారము! ఎవరు చేసిన పాపములు? కమిటీవారు చేసిన పాపములా, లేక ఆమె శిష్యులు చేసిన పాపములా? లేక అమాయకపు ప్రజలుచేసిన పాపములా? ఇకనైనను సత్యమును కప్పిపుచ్చవద్దు. సత్యమెప్పుడును ప్రకాశించుచుండును. నిజము నిలకడమీద తెలిసినదికదా! మానసిక చైతన్యములేని ప్రజల కష్టలను, ధనమును దుర్వినియోగము చేయవద్దు. ఇది దేశాభ్యుదయమునకును సంఘ కళ్యాణమునకును భంగకరము.

డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు
యం. బి. బి. యస్., - గుడివాడ.

* * *

బీహారు ముఖ్యమంత్రి గత వారం కొట్లాటలు సంభవించిన ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితిని పరిశీలించి వచ్చారు.

"శాంతి నివాసం" ప్రదర్శన

విజయవాడ ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సహాయార్థం రేఖా అండ్ మురళీ ఆర్ట్సు - మద్రాస్ వారు శ్రీ పాలగుమ్మి పద్మరాజు రచించిన 'శాంతి నివాసం' అనే సాంఘిక నాటకాన్ని ఏప్రిల్ 7 వ తేదీన శ్రీ దుర్గా కళామందిరంలో ప్రదర్శించారు

కల్లా నరసింహారావు, పద్మనాభం, విశ్వనాథం, మోహనదాసు, వహం కాళి వెంకయ్య, సూర్యం, సుశీల, లక్ష్మీకాంతమ్మ, మీనాకుమారి, జూనియర్ జానకి మున్నగువారు యిందు నటించారు.

చకచకా నడుస్తున్న కథావస్తువుతోనూ, హాస్యోచితమైన అభినయంతోనూ, చక్కటి సెట్టింగులతోనూ నాటక ప్రదర్శనం బాగున్నది.

నరసింహారావు, పద్మనాభం, సుశీల, మీనాకుమారిగార్ల నటన ప్రత్యేకించి పేర్కొనదగినది.

* * *

మద్రాసు రాష్ట్రంలో బస్సుల కండక్టర్లుగా, డ్రైవర్లుగా స్త్రీలను నియమించే ప్రతిపాదన లేదని మద్రాసు కార్మికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ తెలియజేశారు.

●

రైతులు ట్రాక్టర్లను కొనడానికి తమ ప్రభుత్వం రుణాలను యిచ్చే పథకాన్ని ప్రవేశ పెట్టనున్నదని మద్రాసు మంత్రి భక్తవత్సలంచెప్పారు.



వేర అక్కాపోర. మాస్కోలో శ్రీ గిడుతూరి సూర్యంవద్ద నేర్చుకున్న ఆంధ్ర జానపద నృత్యం 'కంటపిరి' నృత్యాన్ని 'హోమ్స్'లో ప్రదర్శించుతున్న దృశ్యం.

కూచిపూడి కళాక్షేత్రం

భరతనాట్యానికి పుట్టినిల్లు

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

కూచిపూడి భాగవతులపేరు వినని వారుండరు. ఆంధ్రదేశంలో ప్రతి మారుమూల గ్రామాలలో సైతం వారి ప్రదర్శనాలు ప్రదర్శించబడ్డాయి. పెద్ద పెద్ద రాజాస్థానాలలోనూ, దేవుళ్ళ కళ్యాణ ఉత్సవ సమయాల్లోనూ, తిరునాళ్ళ సమయంలోనూ తప్పక కూచిపూడి భాగవతుల ప్రదర్శనా[illegible]గుతూ వుండేవి. ఆ విధంగా వారు కొన్ని శతాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యంగా విశాలాంధ్ర దేశంలో ప్రదర్శనాలిచ్చి వేనోళ్ళ పొగడబడ్డారు.

కాని ఈనాడు వారి భాగవత ప్రదర్శనాలు తగ్గిపోయాయి. రాజాదరణ లేనేలేదు. ఇప్పటికే ప్రభుత్వాదరణ కూడ కొరతగానే వుంది. నేడు కూచిపూడిలో కట్టుదిట్టంగా ప్రదర్శనాలివ్వగలిగిన సంస్థ ఒకే ఒకటి. అదే వెంకటరామా నాట్య మండలి. ఈ మండలి చింతా కృష్ణమూర్తిగారి ఆధ్వర్యంలో నడుస్తోంది. ఇంతకు మినహా ఆంధ్రదేశంలో కూచిపూడి భాగవతాలను కాని కూచిపూడి నాట్య సాంప్రదాయాన్ని కాని ప్రచారం చేయగల సంస్థ మరొకటివుందని చెప్పడానికి ఆధారంలేదు.

వారు ఆట ప్రారంభిస్తే భరతముని ప్రసాదించిన భరతనాట్యాన్నీ, నందికేశ్వరుని అభినయ దర్పణాన్ని శాస్త్ర యుక్తంగా తెల్లవార్లూ ప్రదర్శిస్తూ వుండేవారు. వేలాది ప్రజలు వీరి ప్రదర్శనలు చూచి ఉప్పొంగిపోయ్యేవాళ్ళు. ప్రదర్శనమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో నిండియున్నప్పటికీ, ప్రజల యొక్క చిత్తప్రవృత్తులుకూడా ఆధ్యాత్మిక చింతనతో కూడివుండడం వల్ల ప్రదర్శనంలో వచ్చు ప్రతి విషయాన్ని అర్థమైనట్టుగానే ఆహ్లాదంతో మునిగి ఆనందించేవాళ్ళు ఎంతోమంది పండితులు సయితం వీరి విద్యను పరీక్షించటానికి పోటీపడి మరీ కూర్చునేవారు. పండితుల, పామరుల మన్ననల పొంది అనేక బహుమానాలను పొందారు. ఆ విధంగా నైజాం నవాబుదగ్గ సంపాదించిందే వారి అగ్రహారం.

కుచేలపురం

కూచిపూడి గ్రామం కృష్ణాజిల్లాలో తూర్పు కోస్తాలో వుంది. జిల్లా ముఖ్య పట్టణమైన మచిలీపట్టణానికి 15 మైళ్ళ దూరంలో వుంది. అంతేగాక, శాతవాహన చ[illegible] ముఖ్యపట్టణమైన శ్రీకాకుళం (కృష్ణాజిల్లా) చెంతలో వుంది. మువ్వ గోపాలపదాలతో దక్షిణ దేశాన్నంతా ఉర్రూతలూగించిన క్షేత్రయ్య స్వగ్రామమని చెప్పబడే మొవ్వ గ్రామానికి అతి సమీపంలో వుంది యీ కూచిపూడి ఈ కళాక్షేత్రం ఒక బ్రాహ్మణ అగ్రహారం. దీనిని కుచేలపురమని కూడ కొంతకాలం క్రితం వరకూ పిలుస్తూ వుండేవారని ప్రతీతి. దాదాపు 5 వందల సంవత్సరాలకు పూర్వమే నాట్యకళకు అంకితార్పణ చేశారని చరిత్రకారుల వల్ల తెలుస్తుంది.

సిద్ధేంద్రయోగి

అసలు కూచిపూడికి ఈ సాంప్రదాయం ఎలా వచ్చిందో కొంచెం తెలుసుకుని ముందుకు నడిస్తే మనకు చరిత్ర బోధపడుతుంది ఈనాటికీ కూచిపూడివారిని 'మీకీ నాట్యసాంప్రదాయంగాని, భాగవత సాంప్రదాయం గాని ఎక్కడనుంచి వచ్చింది' అని అడిగితే వారు ఈక్రింది గాధను తెలియజేస్తారు

కూచిపూడి భాగవతుల ప్రదర్శనాలకు మూలపురుషుడు సిద్ధేంద్రయోగి అని ప్రసిద్ధి. ఈయన కూచిపూడి గ్రామస్థుడే అని కొందరూ, యాత్రలు చేస్తూ కూచిపూడి చేరిన పరదేశి అని కొందరూ, ఈవిధంగా ఆయన కాలాన్ని నిర్ణయించలేకుండా వున్నారు.

సిద్ధయ్య

కొన్ని శతాబ్దాల క్రిందట కూచిపూడి గ్రామంలో సిద్ధయ్య అనే ఆయన వుండేవారట సిద్ధయ్యగారు చాల అమాయకుడు నిరక్షరాస్యుడు సోమరితనంగా తిరుగుతూ వుండేవాడు అవూరి తక్కిన బాలురచే పరిహసింపబడుతూ వుండేవాడట. ఏమాత్రం విద్యాసక్తి లేక అయోమయంగా వుంటూ వుండేవాడు.

కొంత కాలానికి యుక్తవయస్సు వచ్చింది. సాంప్రదాయసిద్ధంగా ఆ గ్రామంలోనే అన్ని విధాలా తగిన కన్యనిచ్చి వివాహం చేశారు వివాహం అయిన కొద్ది దినాలకే, సిద్ధయ్యగారిలో ఒక కొత్త మార్పు రాసాగింది. విద్యాసక్తి కల్గింది. తల్లిదండ్రులవద్ద సెలవుతీసుకుని ప్రయాణమయ్యాడు. ఆ గ్రామానికి పశ్చిమంగా వున్న కృష్ణానదిని దాటి ఒక పల్లెటూరికి విద్యాభ్యాసంకొరకు వెళ్ళిపోయాడు

సిద్ధయ్యలో కలిగిన ఈ వింతమార్పు ఆ గ్రామవాసులందరినీ ఆశ్చర్యచకితుల గావించింది. కొంతకాలం ఇలా గడిచిపోయింది. సిద్ధయ్యను గురించి చెప్పుకున్నవారు లేరు కాని ఇంతలోనే మన సిద్ధయ్యగారు సకల విద్యాపారంగతుడై అన్ని విద్యల్లోనూ ఆరితేరి సిద్ధహస్తుడై తిరిగి వచ్చారు.

వచ్చేముందు సిద్ధయ్యగారి గురువు “నాయనా! నీవు నాదగ్గర అభ్యసించాల్సిన దేమీ లేదు. పోయి గృహస్థాశ్రమ ధర్మమును అనుసరించి సుఖంగా జీవించు” అని ఆశీర్వదించి పంపించాడు. గురువు దగ్గర సెలవు దీసుకుని ఇంటికి ప్రయాణమయ్యాడు. అది సంధ్యాసమయం. సూర్యుడు అరుణారుణ కాంతుల విరజిమ్ముతున్నాడు. కృష్ణాతీరంచేరుకున్నాడు. సంజచీకట్లు క్రమ్ముకుంటున్నాయి. సిద్ధయ్యగారు స్నానం ఆచరించి సాయం సంధ్యావందనం చేస్తున్నారు. ఇంతలో కృష్ణానది పొంగి ఒక్కపెట్టున కంఠంవరకూ నీటిప్రవాహం ముంచుకువచ్చింది. ప్రమాదస్థితిలోవున్నాడు మన సిద్ధప్ప. తన ప్రమాదస్థితి గ్రహించి ఆత్మసన్యాసం చేశాడట. ఇంతలో ఒక తరంగం హఠాత్తుగా వచ్చి సిద్ధప్పను ఒడ్డుకు చేర్చిందట. అంతట ఆయన సంసారాన్ని త్యజించి, తన శృంగార భావాలను శ్రీకృష్ణ భక్తితో మిళితంచేసి భామాకలాపమనే పారిజాతాపహరణ యక్షగానాన్ని రచించి కూచిపూడి భాగవతులకు బోధించి ధన్యుడైనాట.

మరో కథనం

సిద్ధేంద్రయోగి మొదట శృంగేరి మఠంలో ఒక చదువురాని మొద్దబ్బాయిగా వుండి భక్తిపరవశుడై కృష్ణ కీర్తనలు పాడుతూవుండగా గమనించిన శృంగేరి పీఠాధిపతి కృష్ణభక్తిని ప్రచారం చేయుడానికి అతనిని దేశ సంచారం పంపించినట్లూ, యాత్రలు చేసుకుంటూ కూచిపూడి గ్రామం వచ్చినట్లు వూరి వెలుపల దేవాలయం వద్ద మకాం వేసినట్లూ, ఇంతలో కూచిపూడి బ్రాహ్మణ స్త్రీలు ఊరి వెలుపల బావికి నీళ్ళకు వచ్చి సిద్ధేంద్రుని దర్శించినట్లూ చెప్తారు.

ఆనాటి ఆచారమేమంటే గ్రామంలోకి ఎవరైనా అతిథులు వస్తే ప్రథమంగా ఆయన్ని సత్కరించాలి. అలాగే వీరిని సత్కరించటానికి కూచిపూడి బ్రాహ్మణులు వారిని దర్శించి ఆతిధ్యాన్ని అందుకోమన్నారు. అందుకు ఆయన సమ్మతించి అన్నం దగ్గర కూర్చుని ఒక కోరిక కోరినట్లూ దానిని వీరు శిరసావహించినట్లూ చెప్తారు. ఏమిటా కోరిక? ఆయన ఒక భాగవతం వ్రాసినట్లూ దానిని ప్రదర్శించాలనీ అదే తన కోరికనీ, “ఆ కోరిక మీరు తీరుస్తానంటే భోజనం చేస్తా”ననీ చెప్పారట. అందుకు వారు సరేనన్నారట. ఇందుకు సిద్ధేంద్రుడు నాట్య శాస్త్రాన్ని వారికి బోధించడానికి ఇష్టపడి, వారు శాస్త్రాన్ని వంశ పారంపర్యంగా ప్రతి గృహంలోనూ కులవృత్తిగా గ్రహించి ప్రతి బ్రాహ్మణ యువకుడూ ముక్కు కుట్టించుకుని కాలికి గజ్జె కట్టి ఆ వూరి నటరాజు ఆలయంలో ఒక్కసారైనా నాట్యప్రదర్శనం చేసేటట్లు వాగ్దానం చేయించుకుని పారిజాతాపహరణ మనే భామాకలాపాన్ని వారికి ఉపదేశించాడట. ఆయన ఆదేశానుసారం ఆ నాటి నుండి - ఈ నాటివరకూ నాట్య విద్యలో దినదినాభివృద్ధి పొంది, వివిధ దేశాలను సందర్శించి నానా రాజ సందర్శనం చేసి శతాబ్దాల తరబడి పేరు - ప్రఖ్యాతులు సంపాదించారు.

అక్షరాభ్యాసం

ఆనాటినుంచే నాట్యంలో అక్షరాభ్యాసం చేయబడింది. వెంటనే సిద్ధేంద్రుడు బాలురనందర్నీ సమకూర్చి, వారికి నాట్యాభినయాన్ని సంగీతాన్నీ నేర్పాడు ఆనాటినుంచి వారి భాగవతాలకు అంకురార్పణ జరిగింది. నాట్యగీతాభినయాలను, కూచిపూడి కళాకారులకు సిద్ధేంద్రయోగి అంకితం చేశారు.

ఆనాటినుంచీ ఈనాటివరకూ కూచిపూడి నాట్యప్రదర్శనలూ, వారి భాగవతాలూ, వారి పగటి వేషాలూ వంశపారంపర్యంగా విశాలాంధ్ర దేశంలో ప్రచారం కావించబడ్డాయి.

వంశపారంపర్యం

అందువల్లనే వంశపారం పర్యంగా వచ్చే ఆ కళను నశింపనీక, కూచిపూడి గడ్డమీద పుట్టిన ప్రతి బ్రాహ్మణ మగబిడ్డకు, ముక్కులూ, చెవులూ కుట్టించుతారు. కారణం ముక్కులకూ, చెవులకూ రంధ్రాలుంటే ఆభరణాలుధరించడానికి అనువుగా వుంటుంది అది స్త్రీ పాత్రగానీ, పురుష పాత్రగాని రంధ్రాలు వుంచడం అవసరం. అందువల్ల వయస్సు ముదిరితే రంధ్రాలు చేయడం కష్టం కనుక ఆ పనిని బాల్యంలోనే ముగిస్తారు. అంతేగాక యిలా చేయడం మన పిల్లలకు విద్యాభ్యాస మెటువంటిదో వారికది అటువంటిది. ముక్కులూ, చెవులూ కుట్టించిన తరువాత కాలికి గజ్జె కట్టించి నటరాజు ముందు నాట్యాభ్యాసాన్ని ప్రారంభిస్తారు.

పారిజాతాపహరణం

కూచిపూడి భాగవతులు 15 వ శతాబ్దంనాటికి వారి కళాప్రదర్శనాలను ప్రదర్శించటంలో ప్రఖ్యాతివహించారు. ఇందుకు ఆధారం 1502 నాటి మచ్చుపల్లి కైఫీయతే. 16 శతాబ్దం చివరి భాగంనుండి యీనాటివరకూ పారిజాతాపహరణాన్ని ప్రదర్శిస్తూ ప్రశంసల్ని అందుకుంటున్నారు.

భామాకలాపం

భామాకలాపంలో శ్రీకృష్ణుడు నాయకుడు. సత్యభామ నాయకి. శ్రీకృష్ణుడు రుక్మిణియందుంచిన అనురాగం సత్యభామపట్లచూపలేనిద, సత్యభామ శ్రీకృష్ణునితో కయ్యమాడి ఆ వియోగాన్ని భరించలేక దూతికతో రాయబారం పంపడం, దూతిక సత్యభామ విరహవేదనాన్ని ఉపశమింపజేయడం, ఇందులో కథ. శ్రీకృష్ణుడు దక్షిణ నాయక లక్షణాలను, సత్యభామ అష్టవిధ నాయికల లక్షణాలనూ, అవస్థా భేదాలను అద్భుతంగా చిత్రిస్తారు. భామాకలాపంలో సత్యభామ యొక్కతే పాత్రధారి. సూత్రధారుడు కథకుడుగాను, చెలికత్తె మాధవిగాను సమయానుకూలంగా ద్వివిధ పాత్రలను ధరించి చక్కని హాస్యాన్ని ప్రదర్శిస్తాడు. భామాకలాపం సిద్ధేంద్రుడే వ్రాసినట్లు యీ క్రింది నాంది పద్యం ద్వారా వెల్లడౌతుంది.

జనులార వినుడి హరికథ
వినవేడుక గలిగెనేని నీతుల కొలదిన్
కొనుడీ కర్ణామృతముగ
ఘనుడగు సిద్ధేంద్రయోగి
కవితా రచనన్

అని పద్యంతో ప్రారంభించిన తరువాత సత్యభామ యీవిధంగా తెరవెడలుతుంది.

—: కీర్తన :—

భామనే ! సత్యభామనే
భామనే ! పదహారువేల
కోమలులందరిలోనా
భామనో ! గోపాలమూర్తికి
ప్రేమదాననగు సత్య ॥ భామనే ॥
అట్టహాసము చేసి సురల
నట్టె గెలిచిన పారిజాతపు
చెట్టు దెబ్బ నాదు పేటా
కట్టిగ నాటించుకొన్నా ॥భామనే॥

అంటూ సత్యభామగర్వాతిశయంతో నృత్యం తొక్కుతూ అభినయంచేస్తుంది.

భామపాత్రధారి వాచిక విధానము

కథయొక్క సందర్భాన్నిబట్టి కథనం నడుస్తూవుంటుంది. భామాకలాపంలో సత్యభామ ఒక్కటే ఏకపాత్రధారి, ప్రక్కనున్న విదూషకుడు అవసరాన్నిబట్టి పురుష హాస్యగానివలెనూ, మాధవి అనే స్త్రీ పాత్రధారిగాను విదూషకుడే నిర్వహిస్తారు. భామాకలాపంలో. వుదాహరణకు సత్యభామ వాచకము :

“ఓయమ్మా! వరావరకనాడు పడకమందిరంలో హంసతూలికాతల్పమందు, కేళీకా గృహములయందు, వజ్రవైడూర్య గోమేధిక పుష్పరాగ మరకత మాణిక్యములు స్థాపించినటువంటి నగరియందు పవళించియుండగా, స్వామివారు వచ్చి శయ్యమీద కూర్చున్నారమ్మా. లేచి పరిమళద్రవ్యములు మొదలైన చందనగోష్టి చేసినానే. అంతట స్వామివారు పరున్నారే. నేను కూర్చున్నానే. పాదసేవ చేసినానే అప్పుడు స్వామివారు నన్ను తొడలపై కూర్చుండబెట్టుకొని అమూల్యమైనటువంటి ఆభరణములు అలంకరించి నిలువుటద్దం తెచ్చి యెదుట వుంచి నడలుచూచి, సత్యభామా! నీవే చక్కనిదానవా, నేనే చక్కనివాడనా? అని అడిగినే వోశమ్మా! అది నేటి వంటివరకు ఆడబుద్ధి అల్పబుద్ధి గనుక, తెలియక నేనే చక్కనిదాననంటినే వోశమ్మా! అంతట స్వామివారు నామీద చాలకోపంచేసి దిగ్గున లేచి చక్కాపోయెనేవోశమ్మా! మన స్వామివారుఎందుబోయెనో, యెక్కడబోయెనో తెలుపుతారలేవోశమ్మా! —” అంటూ మాధవితో ఎంతో అత్యద్భుతంగా వాచికాభినయం నడుస్తుంది ఇది వినడానికి ఆహ్లాదకరమైన ఒక వాచకవిధానం.

ఉషాకన్య (కూచిపూడి

భామా కలాపం కూచిపూడివారే ప్రదర్శించాలి, మనం చూడాలి. ఈ ప్రదర్శనంలో శృంగార రసం వుట్టిపడుతూవుంటుంది. నాయకీ నాయకుల శృంగార వర్ణన, పాటలలో, నృత్యంలో, అభినయంలో పొందుపర్చారు. దానిని ఒక మహాకావ్యంగా తీర్చిదిద్దారు. ఏండ్ల తరబడి ప్రదర్శించి ప్రజాహృదయాలను చూరగొన్నారు. దీనిని రెండు భాగాలుగా చేసి ప్రదర్శించేవాళ్ళు. ఆ రెండవ భాగమే గొల్ల కలాపం.

గొల్లకలాపం

కూచిపూడివారి ప్రదర్శనాల్లో గొల్లకలాపం కూడ అతి ముఖ్యమయింది. నా చిన్నతనంలో మావూరు శ్రీరామనవమి సందర్భంలో చూచిన జ్ఞాపకం. ఈ గొల్లకలాపంలో నాయిక గోపకన్య. ఆమె బ్రాహ్మణ గోప జన్మల్లో ఏది వుత్తమమైంది అని బ్రాహ్మణునితో వాదోపవాదాలు జరుపుతుంది. దీనిని భాగవతుల రామలింగశాస్త్రిగారు రచించారని ప్రతీతి గొల్లకలాపంలో గొల్లభామ, వేషం ధరించి, వీధిలో చల్లఅమ్మినట్లు అభినయిస్తూ వుండగా, శిష్టాచారం గలిగిన బ్రాహ్మణుడు చల్లను కొనాలని గొల్లభామను పిలుస్తాడు. తీరాపిలిచి గొల్లవారి చల్లకొనకూడదని తిరస్కరిస్తాడు. ఇరువురికీ ఏకులం గొప్పదోయని వాదోపవాదాలు జరుపుతారు. మానవసమాజమంతా సమానంగానే సృష్టించబడిందని, బ్రాహ్మణులు అధికం కారనీ వాదిస్తుంది. ఇందుకు ప్రదర్శనంలో ఇద్దరు గొల్లపడతులు చల్ల అమ్మినట్లు వేషాలు ధరించి భాగవతంలో వర్ణించిన పిండోత్పత్తిని గురించి, నవమాసాల పిండచలనాన్ని, పిండం బయటపడినతరువాత, ప్రపంచసృష్టి ఏవిధంగా వుంటుందో అభినయంతో వర్ణించేవారు. ఇందులో వేదాంతచర్చ జరుగుతుంది. ఈ భామా గొల్లకలాపాలలో పేరు ప్రఖ్యాతులు గడించి అనేక మన్ననలు పొందిన వెంపటి వెంకటనారాయణగారు సిద్ధహస్తులు. ఆయన తరువాత కొంతమంది ఆ పాత్రను ధరించినప్పటికీ ఆయనతో సరితూగలేదనే చెప్పవచ్చును. ఎంతోకాలం ఈ గొల్లకలాపాన్ని ఏళ్ళతరబడి ప్రదర్శించారు. ఇదంతా యక్షగానరూపంలోనే జరిగింది ఇపుడు తూర్పుగోదాజిల్లాకు చెందిన శ్రీమతి వైదేహిగారి బృందం మాత్రమే ఈ కళారూపాన్ని నశించకుండా నిల్పి వుంచారు.

యక్షగానము

మన ప్రాచీన కళారూపాల్లో అతి ప్రాచీనమైనదీ యక్షగానం. ఆంధ్ర కర్నాటక తమిళ దేశాలలో అతివిస్తారంగా వ్యాప్తిలోకి వచ్చింది ఈనాడు మనం చూస్తున్న వీధి భాగవతాల మాతృకలు ఈ యక్షగానాలే యక్షగానాల తరువాత ప్రచారంలోకి వచ్చింది వీధి భాగవతాలు. యక్షగానం అంటే యక్షులచే పాడబడే సంగీత విశేషం అనీ, యక్షగానాలు జక్కుల జాతివారు ప్రదర్శిస్తారు గనుక ఆ పేరు వచ్చిందనీ యక్ష శబ్దం జక్కు శబ్దంగా మారిందనీ, జక్కు శబ్ద వికృతే యక్షశబ్దమనీ, ఇది యక్షులచే పాడబడే సంగీత విశేషం అనీ ఇంకెన్నో రీతుల వ్యాఖ్యానించారు ఏది ఏమైనా జక్కుజాతివారే ఈ ప్రదర్శనాలను ఎక్కువగా ప్రదర్శిస్తూ వుండేవాళ్ళు. యక్షగాన ప్రదర్శనంలో వున్న విశేషమేమంటే మన వీధిభాగవతాలలోవచ్చు పాత్రధారులు ఎవరి పాత్రను వారు ప్రదర్శిస్తారు. ఈ మాదిరి యక్షగానంలో కాదు. ప్రదర్శనంలో వచ్చు ఒకే ఒక పాత్ర తన్ను గూర్చి తాను చెప్పుకోవడంతో పాటు కథ నడుస్తూ వుంటుంది. (ఇదే యక్షగాన రూపం) ఈ మాదిరి వీధి భాగవతాలలో కూడ సూత్రధారునిలోనూ, ప్రధాన పాత్రలలోనూ కనబడుతూవుంటుంది. వుదాహరణకు- “వడలే యమధర్మరాజు సభకు” అని తన్ను గూర్చి తానే గప్పాలు కొడుతాడు. ఇంకా యక్షగానాలను గూర్చి ఎన్నో ఉదాహరణలీయవచ్చు

కూచిపూడి వీధి భాగవతులు భారతంనుండి భాగవత కథలనుండీ రామాయణంనుండీ కథలను తీసుకుని యక్షగానాటకరూపంలో భరతనాట్యశాస్త్ర సాంప్రదాయాలను అనుసరించి ప్రదర్శనాలను ఇస్తూ వుంటారు. వీరాడిన యక్షగానాల్లో ముఖ్యమైనవి. గిరిజా కళ్యాణము - కీచకవధ - హరిశ్చంద్ర - కిరాతార్జునీయము - కాళీయమర్దనము - శశిరేఖా పరిణయము-రామనాటకము- రుక్మాంగద, లవకుశ, ఉషాపరిణయం, మొదలైన పురాణ సంబంధమైన గాధలను యక్షగాన రూపంలో ప్రదర్శించేవారు. రాను రాను వారు యక్షగాన రూపాలను కొంతవరకుమార్చి వీధినాటకాలుగా ప్రదర్శించారు.

తెరమీద జడ

కూచిపూడి భాగవతులు వారి ప్రదర్శనాలలో ముఖ్యంగా భామా కలాప ప్రదర్శనంలో తెరమీద ఒక జడనువేసి తద్వారా తమయొక్క పాండితీ ప్రతిభను వెల్లడించేవారు. ఈ జడ వర్ణనను పరిశీలించి తప్పులు పట్టడానికి పండిత ప్రకాండులందరూ ముందు వరుసలో వుండేవారు.

జడ 27 నక్షత్రాలతో ఒక నక్షత్ర మాలగా జడపై అలంకరింపబడి తెర వెలుపలి భాగంలో ప్రేక్షకులకు కనబడునట్లు వ్రేలాడదీసేవారు. ఒక్కొక్క బిళ్ళకూ ఒక శ్లోకం చదివేవారు. జడ గంటల్ని నవగ్రహాలనేవారు. ఆ జడను మయుడనే శిల్పి సృష్టించాడని ప్రతీతి- తలకు సూర్యుడూ, చంద్రుడూ అలంకరింపబడేవి. ఇది జడయొక్క స్వరూపం. ప్రదర్శన ప్రారంభంలో, జడ వర్ణనను దర్శిస్తూండగా ప్రేక్షకులుగాకూర్చున్న పండితుల్లో ఎవరైనా లేచి జడను గురించి ప్రశ్నిస్తే తగిన సమాధానం చెప్పి వారిని ఆశ్చర్యచకితుల్ని చేసేవారు. అలా సమాధానం చెప్పలేరట్లయితే, పై పండితులో త్రిముల్లు ఆ జడను కత్తిరించి కళాకారులను అవమానపటచేవారు. అలాంటి సందర్భాలను రానీయకుండా వేదాంతం లక్ష్మీనారాయణ లాంటి ఉద్దండులు ఎంతో ప్రావీణ్యంతో ఒక మహాపర్వతంలా నిలబడి జడవర్ణనను పూర్తిజేసి ప్రేక్షకులను ఆశ్చర్యచకితుల్ని జేసి, పండితుల్ని, పామరుల్ని రంజింపజేసేవారు.

దాదినమ్మ వేషం

దాదినమ్మ అంటే మంచం, దాదినమ్మ వేషంలో పందిరి పట్టెమంచం, మన క్యాంపుకాట్ అంతివుంటుంది. పైన చాందినీ, దోమతెర, లోపల వ్రేలాడే పన్నీరుబుడ్లు ఒక మనిషి పడుకోవడానికి సరిపడేంతటి పొడుగు, వెడల్పు - మంచాన్ని నడుముకు కట్టుకుని నృత్యం చేసేవారు. ఈ మంచం చాలా తేలికగా వుండడానికి వెదురు కర్రలతో చేసేవారు. మంచాన్ని నడుముకుదిగవేసి కాళ్ళకట్టదగ్గరలక్క కాళ్ళను పెట్టి మనిషి- జరుగుతున్నట్లుగా నిరూపించి మామూలుగా స్వంతకాళ్ళతో నాట్యం చేసేవారు ఇలా నృత్యం చేసేటప్పుడు కాళ్ళు కనపడకుండా మంచం చుట్టూ జాలరు దించేవారు. మంచంలో పరుండి నృత్యం చేసినట్లుంది. ప్రేక్షకులకు మాత్రం యీ మంచం నృత్యంచేయడం విభ్రాంతి గొలిపేది

నృత్య ప్రారంభం

దరువు

దాదినమ్మా - నే దాదినమ్మా
దాదినాన చిన్న దాననోయమ్మా
బాలనమ్మా - నే బాలనమ్మా
బాల నవకీర్తి - వాసైతినమ్మా
పుట్ట కోటా - భూమి కోటా
కంచుకోటా - కల్పకోటా
ఇనుపకోటా - ఇత్తడి కోటా
వెండి కోటా - వెలసినాదీ
ఏడు కోటల - నట్టానడుమా
వంటి స్తంభం మేడ మీదా
పట్టెమంచం - పరుపుమీద
పవళించి నేనుండగా
మాయదారి - కర్ణాకరుడూ
మచ్చు చల్లీ - నన్నూ దెచ్చి
అత్తాపేరూ - ఆకూలేగా
మామపేరూ - చందమామా
మగని పేరూ - మోహనాకరుడు
నా పేరు - లీలావతి
తండ్రిపేరూ - భోజరాజు
తల్లిపేరూ - మానవతి

అంటూ తనయొక్క స్వంత గాధను ఆ మంచంలో వుండే ఆడుతూపాడుతూ సదస్యులకు ఎరుకపరచేది.

భోజరాజు కుమార్తె అయినటువంటి లీలావతిని కర్ణకరుడనే గంధర్వుడు మంచాలో సహా మచ్చుచల్లి తీసుకుని మగధదేశ రాజుకు కట్టబెడదామని ప్రయత్నిస్తాడు.

ఈలోగా భోజరాజు ఈ వృత్తాంతాన్ని తెలుసుకుని తన సైన్యంలో వెళ్ళి కూతుర్ని తీసుకువచ్చి వేరే వివాహం చేస్తాడు

ఇందులో హావభావాలూ, నృత్యం అభినయం,తాళ,లయ,గతులు, సంగీతం, సాహిత్యం తొణికిసలాడేవి. ఈ ప్రదర్శనం కనీసం మూడు గంటల కాలం పడిచేది మామూలు భాగవతంకన్నా కొంచెం చిన్నది. ఈ దాదినమ్మ వేషాభినయంలో సిద్ధహస్తులు శ్రీ వెంపటి వెంకటనారాయణగారు, శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు.

వ్యాయామంద్వారా, నాట్యశిక్షణ

కూచిపూడి కళాకారుల నాట్యాభ్యాసం, వ్యాయామంతో ప్రారంభం అవుతుంది. బస్కీలనూ, దండేములనూ తీస్తారు. ఇలా చేయడంవల్ల అవయవసౌష్టవం చక్కగా అమరుతుంది ఆ తరువాత అభినయాన్ని నేర్పుతారు నాట్యంలో పాదగతులు — అలి-ప్రహ్యేళి, మొదలైనవన్నీ నేర్పుతారు. హస్తముద్రల్నీ, అంగవిన్యాసాన్నీ, మూడు కాలాలలోనూ అడుగులు నేర్చుకొంటారు. ఇక నాలుగవ దశలో, నవరసాలను అభినయించడం, ముక్తాయింపులు పాటల్లోని భావాన్ని అనుసరించి భావవిన్యాసాన్ని అభ్యసిస్తారు. ఈవిధంగా నాలుగుశలుగా విభజించి నాట్యంలో వుత్తీర్ణులుగా తయారు అవుతారు ఇందువల్ల విద్యాభ్యాసమే కాక వ్యాయామ శిక్షణద్వారా అంగసౌష్టవం, కుదిరికలు, ఆరోగ్యం ఎంతో బాగుండి ఎక్కువకాలం జీవించడానికి ఆయాసం లేకుండా ఎక్కువకాలం నృత్యం చేయడానికి వుపయోగపడుతుంది.

(శేషం)

ప్రసాద్ పిక్చర్స్‌వారి “ఇల్లరికం” చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు

సినిమా

ఇల్లరికం కథ

రాధ జమీందారుగారి ఒక్కగానొక్క కూతురు. ఆమెకు యుక్తవయస్సొచ్చింది యోగ్యుడైన వరుణ్ణి ఇల్లరికం తెచ్చుకొంటే ఏ బాధావుండదని మేనేజరు గోవిందయ్య సలహా చెప్పాడు ఇది విని సుందరమ్మ ఇల్లరికాన్ని వద్దు అని వేరే సంబంధం చూడమని భర్తకి చెప్పింది.

గోవిందయ్యకు శేషగిరి అనే కుమారుడున్నాడు. చెడు తిరుగుళ్ళు తిరుగుతూ పట్నంలో ఉంటున్నాడు. శేషగిరిని తీసుకొచ్చి జమీందారుగారి సంబంధంచేస్తే ఆస్తి దక్కుతుందని గోవిందయ్య ప్లాను కొడుకును తీసుకురావడానికి అతను పట్నం వెళ్లాడు.

అయితే రాధ కాలేజీలో తనతో చదువుకొంటున్న వేణుని ప్రేమించింది వేణు యోగ్యుడని జమీందారు అల్లుడుగా చేసుకోడానికి అంగీకరించాడు. కాని అంతస్థు తక్కువని సుందరమ్మ అభ్యంతరం చెప్పింది.

వేణును మేనమామ ధర్మయ్య చేరదీసి చదివిస్తున్నాడు. సహజంగా ధర్మయ్య లోభి. అయితే వేణుని చదివించి పెళ్ళి చేసి కట్నం పుచ్చుకొని అది ఖర్చులక్రింద జమకట్టుకుందామనే ఆలోచన అతడికి లేకపోలేదు.

సుందరమ్మ ఎంత అడ్డు చెప్పినా జమీందారు చివరకు రాధను వేణుకిచ్చి పెళ్ళిచేయుడానికి నిశ్చయించాడు

ఈలోగా పట్నంలో గోవిందయ్య కొడుకును కలుసుకొన్నాడు శేషగిరి అక్కడ కనకం అనే అమ్మాయితో కాపురం చేస్తున్నాడు

ఆస్తి ఆశచూపేసరికి ఆ అమ్మాయిని ఆమె కర్మానికొదిలి తండ్రితో వెళ్ళిపోయాడు.

ఈలోగా రాధా, వేణుల పెళ్ళి నిశ్చయమై పోయింది కొడుకుతో తిరిగివచ్చిన గోవిందయ్య ఆశాభంగం పొందాడు కోపించాడు ఎలాగైనా యీదంపతుల జీవితాన్ని చీకాకుపరచాలని శపథం తీసుకొన్నాడు రాధా, వేణూ అన్యోన్యంగానే ఉన్నారు. గోవిందయ్య ఎన్ని చాడీలు చెప్పినా, ఏ అపోహాలు కల్పించినా రాధ వాటిని నిర్లక్ష్యం చేసింది ఇల్లరికానికొచ్చిన అల్లుడు కదా అని ఇతరులు హీనంగా చూసినా జమీందారు, రాధ వేణుని గౌరవంగా చూశారు ఇంటి పెత్తనం అతనికే అప్పజెప్పారు.

వేణు, రాధ ఒకనాడు నాటకం చూడటానికి వెళ్ళారు. నాటకం సగంలో వేణూ లేచిబయటికొచ్చాడు. తనకు వేరే పనుందని చెప్పి రాధని ఇంటికి వెళ్ళిపొమ్మన్నాడు ఆమె వెళ్లబోయి తిరిగి వచ్చింది. అప్పుడు నాటకంలో వేషంవేసిన ఒక అమ్మాయి తన భర్త కౌగిలిలో వుండటం ఆమెకి కనబడింది తన భర్తే తనకింత ద్రోహం చేస్తున్నాడా అని ఆశ్చర్యం చెందింది ఆ మరునాడు వేణు ఆఫీసులో తన పేర ఖర్చురాసి పదివేల రూపాయలు పట్టుకెళ్ళాడు. ఎక్కడికి కెళ్లాడో, ఎవరికిచ్చాడో కూడా రాధకి తెలియదు. భార్యకన్నా ఆత్మీయులెవరో వుంటారని గోవిందయ్య నూరిపోశాడు. రాధ మనస్సు పూర్తిగా విరిగిపోయింది

ఆస్తి అంతా తన పేరే రాయించుకుంది భర్తని అనరాని మాటలంది. ఈ తరుణం చూసుకొని గోవిందయ్య తన ప్లాను నెరవేర్చుకొనసాగాడు.

కొడుకు శేషగిరిని జమీందారుగారి మైకా గనులకి మేనేజర్ని చేశాడు. జీతం రాళ్ళివ్వకుండానే ఓచర్లమీద సంతకాలు చేయించడం ప్రారంభించాడు శేషగిరి. కార్మికుల బోనసులు యెగ్గొట్టాడు. కార్మికులందరూ వెళ్ళి వేణుకి చెప్పుకున్నారు. వేణు వాళ్ళ తరఫున నిలబడి మాట్లాడాడు.

రాధకీసంగతి తెలిసి, అన్నం తింటూన్న వేణుని నానా మాటలూ అని అవమానించింది.

నానాటికీ శేషగిరి దుష్కృతం ఎక్కువై పోయింది. చివరికి రాధనే బలాత్కరించ బోయాడు. అర్ధరాత్రి యినప్పెట్టెలో డబ్బు తస్కరించ బోయాడు. రెండు సార్లూ ముసుగు వేషంలోవున్న వేణే అడ్డుపడ్డాడు.

వేణు అడ్డు తొలగించుకునేందుకని అతన్ని చంపెయ్యాలని నిశ్చయించుకున్నారు గోవిందయ్యా, శేషగిరీ. అందుకు పథకం పన్నారు.

కాని యీలోపుగా రాధకు వాస్తవం అంతా తెలిసింది. వేణుని గురించిన తన అనుమానాలన్నీ అపోహ లేనని రుజువయ్యింది. రాధ పశ్చాత్తాప పడింది. వెళ్లి శేషగిరి గోవిందయ్యాల పథకానికి అడ్డు నిలిచింది. వాళ్ల పథకం పారలేదు. వాళ్ల మోసాలన్నీ బయటపడిపోయాయి. ఎవరు తీసుకున్న గోతిలో వాళ్ళే పడ్డారు.

జైలుకెళ్ళేందుకు సిద్ధంగావున్న గోవిందయ్యనూ, శేషగిరినీ కనకదుర్గ రక్షించింది దానితో కళ్లు తెరచి శేషగిరి కనకాన్నే పెళ్ళాడాడు.

రాధా వేణులు పూర్వంలా అన్యోన్యంగా కాపురంజెయ్యడం ప్రారంభించారు.

టెండరు నోటీసు

చీరాల మునిసిపాలిటీలోని సిబ్బందికి 1959-60 సం॥కు గాను యూనిఫారములు, చెప్పులు వగైరా సప్లయి చేయు విషయములో ది 27-4-59 సాయంకాలం 4 గం.ల వరకు సదరు ఎగ్జిక్యూటివ్ అథారిటీచే సీల్డుటెండర్లు పిలువబడమైనది (వివరములకు చీరాల మునిసిపల్ ఆఫీసుకు అప్లైచేయవలెను).

(సం.) సయ్యద్ హుస్సేన్,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్,
మునిసిపల్ ఆఫీసు, చీరాల, 22-4-59.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ-నెల్లూరు

ప్రకటన

పని పేరు: ఇన్‌డస్ట్రియల్ ట్రెయినింగు ఇన్స్టిట్యూటుకు బిల్డింగ్సుకట్టుట, నెల్లూరు.

సూపరింటెండిగ్ ఇంజనీరు గారి ఆఫీసులో 27-5-59 న పై పనికి యల్. యస్. ఫారములో సీల్డుటెండర్లు తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రు 10-20న.పై

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ 16-5-1959

టెండరు ధరావతుసొమ్ము రూ7000/-

(సం) మీర్ బషీరుద్దీన్ అహ్మద్‌ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

INDUSCO CRUDE OIL ENGINE



ఇన్‌డస్కో
స్లోస్పీడ్ హారిజాంటల్
క్రూడాయిల్ ఇంజన్లు
6/7, 8/9, 10/11, 11/12, H.P.
మరియు
స్క్వేరల్ [illegible] టింగ్ బెల్టు, మరియు స్పేర్సు, రెడీస్టాక్ నుండి లభించును.
★
ది నేషనల్ అగ్రికల్చరల్ &
డీసెల్ ఇండస్ట్రీస్
1/11 ఎర్రబాలుచెట్టివీధి.
పో. బా నెం. 1939 మద్రాస్-1
గ్రామ్సు: ROBUST ఫోన్ : 2507



సాంకేతికంగా చెప్పాలంటే అవి ఎర్రని కండరములు
వాడుకగా చెప్పాలంటే
అది మంచి ఆరోగ్యము
జండూ అయొడైడ్ సార్సాపరిల్లా

చిన్నారి లోకం

మేజిస్ట్రేట్ యుక్తి

—లోలుగు లోవాదేవి

మా వూరు నాగన్న కొడుకు గోగన్నంటే మా పల్లెంతా భయమే ఎందుచేతనంటే వాడు దూరని దొడ్డిగాని, ఎక్కనటువంటి కొండిగాని, వాడు చెప్పిన వినని ఎద్దుగాని మా గ్రామంలో లేవు వాడు సూక్ష్మంగా తన నైపుణ్యం చూపుతూ అంటేంటే ఎక్కువ చురుకు తనంతో తనదిగాని ప్రతి వస్తువునూ, ఇట్టే అమ్మివేయగలడు లేకపోతే దొంగిలించగలడు ఎద్దులైనా, గేదెలయినా, మేకలయినా ఏమీ చప్పుడు గాకుండా దొంగిలించి అమ్మివేసే నైపుణ్యం వాడికి లభించింది ఇది గోగన్నకు వెన్నతో పెట్టిన విద్య అందుకే నాగన్న కొడుకు గోగన్న అంటే మా వూరు అంతా అంతభయపడుతున్నారు. ఏ ఎద్దుకాని, బర్రెగాని లొంగక మా వూరిలో కాని తిరిగిందా దాని ముక్కుకు త్రాడుకట్టి మూడు చెక్కలనిప్పు త్రాగించి మరి విడిచిపెట్టేవాడు విడిని చూచేటప్పటికి అవిగూడా కిక్కురు మనకుండా గుడ్లప్పగించి చూస్తూ వుంటాయి.

ఒకనాడు మా యింటి పక్క మరిడియ్యగారి గిత్తదూడ ఎవరికి లొంగకుండా వుంది అది మరీ పేచీపెట్టి పాలేర్లనందరిని బెదిరిస్తోంది ఈ విషయం ఊరంతా [illegible]కింది గోగన్న పొలంనుంచి వచ్చి [illegible]ంతోనే ఇది తెలిసింది. మరిడియ్య [illegible]డ ఎవరికి లొంగకుండా [illegible] గోగన్న [illegible] ఒక్కని [illegible] కొరడా చేతిని పుచ్చుకొని, పులుల్ని ఆడించే సర్కస్ కంపెనీవానిలా ఠీవిగా వస్తున్నాడు గోగన్నను చూడగానే జనంఅంతా ప్రక్కకు తప్పుకొని గిత్తదూడను చూపించేరు. అది కట్టుకాటకు కట్టేవుంది. మంచికిలంగా యున్న దేమో దానివద్దకు ఎవ్వరూ వెళ్ళుటకు భయపడుతున్నారు గిత్తదూడ గోగన్నను చూచి కట్టుకట్టి మరి కచ్చిపోయింది ఎందుచేతనంటే వీడు యింటికుమురుడు కొలుముడు పర్యాయములు దాన్ని, ఇలాగే పేచీపెడితే డొక్కలో కర్రతో పొడిచేడు ఆ దెబ్బలు దానికి ఇంకా జ్ఞాపకంగా యున్నాయి గోగన్న జాగ్రత్తగా కట్టుకాటకున్న గిత్తదూడను విప్పి, ఒక చేతిలో గిత్త తాడు పట్టుకొని, రెండవ చేతిలో కొరడా ఆడిస్తూ దొడ్డిలోనుండి బయటకు తీసుకొచ్చాడు అది బయటకు రావడమే తడవుగా ఒక్కఅరుపు అరచి, పరిగెత్తడం మొదలెట్టింది. దానితోబాటు గోగన్న తాడు విడువకుండా దానికన్నా వేగంగా పరుగెత్తుచున్నాడు. ఇదిచూసి జనం అంతా వీడు దీని పొగరు తీసి మరి యింటికొస్తాడని అనుకొని ఎవరి యిళ్ళకు వారు వెళ్ళిపోయారు. మరిడియ్య కూడా అలా దూడ వెళ్ళిన దిక్కుగా చూస్తూ నిలబడిపోయాడు.

గోగన్న దానితో పరిగెత్తుతూ అలా కాలువకట్టుకేసి త్రిప్పి దానిని ఇంకా జోరుగా పరిగెత్తించడం మొదలు పెట్టేడు ఆ కాలువకట్టంతా చిన్న చిన్న గులకరాళ్లతో నిండియుంది కొద్దిగా మనుష్యుడు నడిచేదారి మాత్రం బాగుంది అందుకే ఆ త్రోవ పట్టించేడు అది సరిగా కొంత దూరం పరుగుతీసేసరికి డొక్కలు ఎగిరిపట్టి ఇక పరుగు తగ్గించింది అయినా గోగన్న వూరుకొంటేనా! కొరడాతో రెండు మూడు దెబ్బలు పుచ్చుకొన్నాడు అప్పటికి అది సరి అయినదోవకొచ్చింది ఇక మన ఆటలు సాగవన్నట్లు ఆ గిత్తదూడ తనవాడిని గుర్తించి వాడు చెప్పినట్టు నడువసాగింది గోగన్న దాని పరిస్థితి కనిపెట్టి యింటిముఖం పట్టించేడు

ఇంతలో ఆదోవగుండా పోతున్న ఇద్దరు దూడల బేరగాళ్ళు కనిపించేరు. దూడను చూడగానే ఎంతకయినాసరే దానిని కొనివేయవలెనని వాళ్ళు ఒక నిశ్చయానికి వచ్చారు. గోగన్నతో వారు మెల్లగా కబుర్లు చెబుతూ గిత్తని బేరానికి పెట్టారు తనది వాదిది, కానిది అమ్మివేయడంలో గోగన్నకు వెన్నతో పెట్టిన విద్యగా అందుకని వెంటనే దానిని బేరానికి పెట్టి ఏడువందరూపాయిలకు బేరం కుదుర్చుకొని డబ్బు తీసుకొని, దూడను వాళ్ళకు యిచ్చివేశాడు. ఆ గిత్తను తోలుకొని వారు కూడా గోగన్న ఉన్న వూరి సంతకే అమ్మకానికని తోలుకొచ్చారు.

గోగన్న యింటికి వచ్చాడన్న వార్త తెలియగానే జనంఅంతా పెద్ద మీటింగ్ చూడ్డానికి వచ్చినట్లు వచ్చారు మరిడియ్య కూడా వచ్చాడు. అవచ్చినవాళ్ళకి అక్కడ దూడకనబడక ఒకళ్ళ మొఖాలు ఒకళ్ళు చూచుకోవడం మొదలు పెట్టారు. మరిడియ్య ఇక ఆగలేక "గోగన్నా నా గిత్తదూడ ఏది?" అని అడిగాడు అంతే. మనవాడికి ఆలోచన కేమి తక్కువ! ఏమి జంకు బెంకు లేకుండా చెప్పేశాడు. "గిత్తదూడ నన్ను పొడిచి కాలువకట్టువైపు పారిపోయింది. నేను ఎంత దూరం పరుగెత్తినా అది నాకు దొరకలేదు" అని చక్కగా ఒక కథలా చెప్పాడు మరిడియ్యగారు పాపం అనుకొంటూ తన పాలేర్లను పిలిచి గిత్తదూడను వెదకడానికి పంపించాడు ఇంతలో ఒక పాలేరు రివ్వన బాణంలావచ్చి గిత్తదూడ సంతలో అమ్మకానికి సిద్ధంగా యుందని చెప్పేడు. అంతే! అక్కడ చేరిన జనం అంతా ఒక్క దౌడులో సంతలోకి వచ్చిపడ్డారు సంతలో దూడ చక్కగా డొక్కలు ఎగరవేసుకొంటూ గడ్డిపరకలు తింటోంది. ఆ ప్రక్కనే ఆ దూడల బేరగాళ్ళు కూర్చుని ఏదో మాట్లాడుకొంటున్నారు మరిడియ్యవాళ్ళను సమీపించి, "ఈ గిత్తదూడ మీకు ఎక్కడనుండి వచ్చింది" అని అడిగాడు వాళ్ళు జరిగిన సంగతులన్నీ పూసగ్రుచ్చినట్లు చెప్పేరు. అయినా గోగన్న అంత తేలికగా నేరం ఒప్పుకొనే ఘటం కాదు మొండిగా దెబ్బలాటకు సిద్ధమయ్యాడు. ఇక వీడితో గొడవ ఎందుకని మరిడియ్యతోయి పోలీసులకు తన దూడ గోగన్న దొంగిలించి దూడల బేరగాళ్ళకు అమ్మివేసినట్లు రిపోర్టు యిచ్చేడు అంతకన్నా మరిడియ్య చేసేది ఏమీలేదు. ఊళ్ళో ఎవరన్నా న్యాయం చెప్పినా గోగన్న వినేరకం మాత్రం కాదు

ఒక వారం రోజుల్లో యీ కేసు కోర్టుకువచ్చింది గోగన్న, మరిడియ్య, దూడల బేరగాళ్లు, గిత్త దూడ కూడా కోర్టుకు హాజరయ్యారు. మేజిస్ట్రేట్ గారు ఎదురుగుండా ఒక ఎత్తయిన బల్ల దగ్గర కూర్చుని ఏదో కాగితములు తిరగవేస్తూ కూర్చున్నారు. అంతలో మన గోగన్నను బోనులో నిలబెట్టేరు గోగన్న తను ఆ దూడను తీసుకొని కాలువగట్టుకు వెళ్ళినట్లు, అది తన చేతినుండి తప్పించుకు పారిపోయినట్లు, దానిని వారు పట్టుకొని సంతలోకి అమ్మకమునకు తీసుకొచ్చినట్లును, తనకు మిగతా విషయాలుగాని, డబ్బు విషయంగాని తెలియనట్లు ఏ ఒక్కరూ అనుమానించడానికి వీలులేకుండా అంతచక్కగా చెప్పి బోను దిగిపోయాడు దూడలబేరగాళ్లు, గోగన్నే తమకు ఏడువందరూపాయలకు అమ్మినట్లు నెత్తినోరు బాదుకొంటూ మేజిస్ట్రేట్ గారితో మొరపెట్టుకున్నారు మేజిస్ట్రేట్ గారికి ఈ విషయం ఎంత ఆలోచించినా అంతుదొరకడంలేదు గోగన్న దొంగఅయినా సరిఅయిన సాక్ష్యం లేదు వీళ్లుచూస్తే వర్తకులు, వీళ్ళ మాటలు నమ్మడమెలా? తెల్లవారితే తమ తమ వ్యాపారాలలో యెన్ని లక్షలకొలది అబద్ధాలు ఆడుతారు కనుక యీ విషయంలో జాగ్రత్తగా ఆలోచించి తీర్పుచెప్పాలనుకొని ఆ వేళకు కేసు వాయిదా వేసి ఇల్లకి పోయారు.

కోర్టు హాలులోనుండి అంతా ఒక్కొక్కరే బయటకు వెళ్లిపోతున్నారు గోగన్న కూడా వెళ్లబోతున్నాడు గోగన్నను పిలిచి మేజిస్ట్రేట్ గారు లౌకికంగా మాటాడడం మొదలు పెట్టేరు. అంతే గోగన్న సంతోషానికి హద్దులు లేకుండా పోయింది. మేజిస్ట్రేట్ గారు తనతో కులాసాగా మాట్లాడుతారనిగాని, తన మంచిచెడ్డలు అడుగుతారనిగాని ఎన్నడూ వూహించలేదు అందుచేతనే మేజిస్ట్రేట్ గారు అడిగిన ప్రతివిషయం తలవొంచుకొని నాలు ప్రశ్నలకు నేలకు రాస్తూ టకటకా సమాధానం చెబుతున్నాడు. దూడను తీసుకెళ్ళిన ద్వారనుండి ఆఖరువరకు చెప్పుకొస్తున్నాడు. ఇంతలో "గోగన్నా ఇంతమంచి గిత్తదూడను ఏడొందరూపాయలకు ఇచ్చివేశావేమిటి?" అని మేజిస్ట్రేటుగారు ప్రశ్నించగా వంచినతల ఎత్తి ఏమీ తడుముకోకుండా, అసలు ఎవరితో మాట్లాడుతున్నాడో మరచిపోయి "ఏడొందరూపాయిలు కన్నా ఎక్కువ ఇవ్వనన్నారండీ! కేవలం! అసలు ఎంతో కొంత రాకలేనని అమ్మివేశానండి" అన్నాడు. అంతే మేజిస్ట్రేట్ గారు ఆలోచన ప్రకారం అక్కడ పొంచియున్న పోలీసుల్ని పిలిచి గోగన్నను బంధించమని ఆజ్ఞాపించేరు గోగన్న ముఖం చిన్నబుచ్చుకొని, పోలీసుల వెనకనే పోయాడు అంతా మేజిస్ట్రేటుగారి యుక్తికి మెచ్చుకొన్నారు

నక్క - ఒంటె

"ఏటికవల చెఱకుతోట
యేపుమీర పెరిగి వుంది
జంటగూడి వెడదామా
ఒంటె బావ అద్దరి"కని

నక్కయడుగ ఒంటె దాని
నెక్కించుక వీపుమీద
ఏరుదాటి ముదమున న
ద్దరిని జేర్చె, పిదప

చెఱకుతోటలోన దూరి
కరవుతీర రెండు కలిసి
చెఱకుగడల కొరికి కొరికి
-చెఱకురసము పీల్చసాగె

కడుపునిండ రసము గ్రోలి
కావరమున గోమాయువు
కొంటెచేష్ట నొండు చేసి
ఒంటెయ కేడ్పించ దలచె

తోటవెలికి వచ్చి నక్క
తోటచుట్టు తిరిగి ఊరువ
పాగె, వంత తోటకాపు
జంబుకమును గొట్టవచ్చె.

తోపునందు దూరి నక్క
దొరకకుండ పారిపోయె
తోటలోన గడలు కొరుకు
ఒంటె వాని కంటబడెను.

కాపువాడు కోపంబున
కర్రతోడ దాని బాధి
తోటనుండి తరిమివైవ
యేటిదరకు పారెనొంటె.

పరచుచున్న లొట్టి వీపు
సరగున జంబుక మెక్కి
"అద్దరికి పద పద బావా"
అనుచు పల్కె నొంటెతోడ

ఏరు దాటినపుడు లొట్టి
"ఏల కూసితీవు నీకు
పోగాలము యే తెంచెన
పోకిరి నక్క"నుచు తిట్టె

"తిట్టవద్దు నన్ను మంచి
తిండి తిన్నపిదప నాకు
అరచుట అలవాటు బావ"
అనుచు నక్క బదులు ఎలికె

"అట్టులేని నాకుకూడ
అలవాటొకటున్నదయ్యా
మంచి తిండి తిన్న పిదప
మజ్జనంబు చేయుటం"చు

లొట్టి పలికి వెంటనే నది
లోన మునిగి పొరలసాగె
జలములోన మునిగి నక్క
చావనుండె కొట్టుకొనుచు.

"ఒంటెబావ! బుద్ధివచ్చె
కొంటెపనులు చేయనింక
కాపుమం"చు వేడ దాని
గట్టుజేర్చె కరుణ లొట్టి.

— కె. నాగరాజు

గేయకథ:

'పరధ్యానం'

అనగనగా ఒక ఊరియందునను
రామారావను పేరుతోడనూ
బాలుం డొక్కడున్నాడూ
'రామం' అంటూ అందరాతనిని
సంబోధిస్తూ ఉంటారు
వేసంకాలం సెలవల కాతడు
మేనమామ ఊరెళ్ళాడు
అచ్చటనాతడు మామపిల్లలతో
ఆడుచు పాడుచు నున్నాడు
ఆలోచనలేచేస్తూ నాతడు
ఏ పనినైనా చేస్తాడు
అందుమూలమున చేసేవన్నీ
అనకతనక చేస్తుంటాడు
ఒకనాడక్కడ తోటివారితో
కలిసి భోజనం చేస్తున్నప్పుడు
'ఉక్కగనున్నది విసనకఱ్ఱయిటు
తెమ్మ'ని మామను అడిగాడు
మామ దానినందించాడు,
మజ్జిగ అన్నం తింటూ రామం
పిచ్చి పిచ్చి ఆలోచన చేస్తూ
'ఆహా! హాయిగానున్న దనంటూ
తనకుగాక మరి మజ్జిగన్నముకు
విసనకఱ్ఱతో విసర మొదలిడెను.
పరధ్యానంలో మునిగిన రామం
చేసే పనినీ చూసి అందరూ
ఎక వకమంటూ నవ్వారు
గేలిచేయ మొదలెట్టారు
కావున దేనిని చేసేటప్పుడు
దానినె ఆలోచించాలి
అలాకానిచో రామంలాగే
నవ్వుల పాలౌతారండీ!
నిజమిది మదిలో నమ్మండీ!

'నగేశ్వర్'

అనుకోవడమూ - - అవడమూ

(3వ పేజీ తరువాయి)

పెట్టి అర్ధోక్తిలోనే ఆగిపోయి ధైర్యంగా చూసేడు ప్రకాశం అతగాడికి తెలుసును. అన్నయ్య బ్రహ్మచర్యం యీ నిగ్రహమూ అన్నీ తన గురించేనని. తన అన్నయ్య చాలా మంచివాడని మెత్తని మనస్సని అతడి పూర్తి విశ్వాసం.

"నువ్వు రెంతో మంచివాడివి అన్నయ్యా" — పరిస్థితులను ఎలా ఎదుర్కొనవలెనో తెలీని తమ్ముడు అన్నాడు. అతని కళ్లు నిర్మలంగా వున్నాయి.

"కథలని మరి చెప్పోరా ప్రకాశం! ఎవరి కెవరో. ఏమవుతారో"

అది యిప్పుడు ఎక్కడో నలుగురి పిల్లల తల్లి అయివుంటుంది హాయిగా?"... అని వూహిస్తున్నాడు శంకర్రావు

ఆశ్చర్యపోయేడు ప్రకాశం "అదేమిటి? మా అన్నయ్య యింత అన్యాయంగా చేస్తాడా?" అన్నాడు

అన్నయ్య హృదయంలో తుఫాను లేపినందుకు నొచ్చుకున్నాడు. ఏం చెయ్యాలో అర్థం అవలేదు. అలాంటప్పుడు అతడు నిస్సహాయంగా, అన్న కళ్లల్లోకి చూస్తాడు.

"పడుకోరా ప్రకాశం!... రేపు చెబుతా!" శంకరం ప్రకాశరావుని పంపవేసి, అంత ధైర్యంలోనూ ఒక్క పాడినవ్వు నవ్వి అటు ఒత్తిగిల్లేడు.

ప్రకాశం ఉత్కంఠ చావగా నిద్ర మీద మనసుపోక ప్రక్కమీద దొర్లసాగాడు

శంకరం కూడా నిద్రరాదని నిర్ధారణ చేసుకుని కమలగురించి జ్ఞాపకం తెచ్చుకున్నాడు. లేచి లైటువేసి మేజా సొరుగులాగి అందులోంచి పర్సనల్ ఫయిలు తీసి ఒక కవరుతీసేడు ముత్యాల కోవాలంటి అక్షరాలు- "బావా! నన్ను క్షమించు! నువ్వు చాలా మంచివాడివి! దేవుడిలాంటి నీ శుశ్రూష, సాకు, జీవితం కరతలామలకం చేసింది నిన్ను పూజించుకుంటాను! ఆశీర్వదిస్తావు కదూ?" చదువుకున్నాడు చివరలో "కమల" అని సంతకం పెట్టివుంది! అదే దొంతిలో మరో వుత్తరం మామయ్య ఏడుస్తూ రాసింది కమల రిజిష్టరు మారేజీ.. వేరే మద్రాసు పోవడం ఉదంతం అవీ వున్నాయి అందులో!

ఆడవాళ్ళని అర్థం చేసుకోడం చాలా కష్టమనిపించింది శంకర్రావుకి. "దేవుడు", - "మంచివాడు" అన్న రెండు పాత్రలు చాలా కష్టసాధ్యమయినవి ఈ పాత్రధారులకి అవి "ఖయిదు శిక్ష"లు - తన గుండెల్లో తేనెసోనలు నింపి, వసంతాలు కాసి, గభిక్కున వెళ్ళిపోయింది కమలం!

లయిటు ఆర్పేసి.

శంకర్రావు తిరిగి వెళ్ళి కొల్లకిలా పడుక్కున్నాడు నిన్నటి నీలికోక సుందరి మొహం వెలిగించుకున్నాడు!

అందులో తన భవిష్యత్తు చదువుకుందామనుకున్నాడు!

ఈ అమ్మాయి కూడా కమలలాగ యింకొకరి సొత్తు అవుతున్నాడు భయపడ్డాడు అథవా ఆ పిల్ల తనసొత్తే అయినా "పిల్లా! పెళ్ళాడుతావా?" అని ఎలా అడగాలో తెలియలేదు అతగాడికి ఆలోచనతో వుక్కిరిబిక్కిరి అయింది! అయినా ఆలోచనలు ఆగలేదు!

తనలో విద్యార్థి నిమ్మకిమించి నాలుగేళ్లు. ఇంతవరకూ గడచిన జీవితంలో మధుర మయిన మహత్తరమయినవీ ఘట్టాలు కొల్లలుగాని, ప్రణయ ఘట్టాలు మచ్చుకయినా లేవు!

యూనివర్సిటీక్లబ్బులూ, షికార్లూ, సినిమాలూ, ఎన్నో తిరగడం సంభవించింది!, ఎన్నిచోట్లా అతని ఆప్తులూ బంధువులూ, శిష్యులూ, యిత్యాదులు ఎందరో దొరికేరు గానీ, ప్రేమసి మాత్రం తారసిల్లలేదు!

"మంచివాడ"వన్న ఈకీర్తి ప్రఖ్యాతులను కాపాడుకోడం, తమ్ముడ్ని, ఉద్యోగం చూసుకోడంలో అతడు ప్రేమ అన్నదాన్ని అంకురించనివ్వ లేదు కూడా!, కమలని తను ప్రేమించేడో, కమల తన ప్రేమని ప్రేమించిందో అతగాడికి అంతుపట్టని విషయం! కానీ, నేడు ఆ కమల నిష్క్రమించింది!

శంకరం యివాళే మథనపడుతున్నాడు. తన గుండెల్లో తలగుచ్చి బావురుమనేవాళ్ళెవరూ. తాను తన బుర్ర దూర్చి బాధలను వెళ్ళగక్కుకుందామనుకుంటే ఎవరూలేరు .. ఒక్క తలగడ తప్ప!

కమలం "దేవత"వని తప్పించుకుంది! తమ్ముడు. - "దేవుడి'వంటాడు! స్నేహితులు "మంచి'వాడివంటారు! అతని వెలితి ఫర్తీ అవలేదు!

అతగాడికి తన సంఘ జీవితాన్ని, ప్రణయ జీవితాన్ని సమన్వయించుకోడం తెలియలేదు వాటికిగల అవినాభావ సంబంధం ఎరుగక, బాదరాయణ సంబంధం వెతుక్కుంటాడు.

శంకరం ప్రక్కమీద ప్రక్కకి తిరిగి "యింక మనసులో 'పాలు' త్రాగి లాభం లేదు" అనుకున్నాడు తమ్ముడికి చెబుదామనుకున్నాడు ముఖ్యంగా సముద్రపొడ్డు పిల్లా తొలి రోజున కదిలిన ఆమె చిత్తరువూ అతన్ని తొందర పెట్టేయి! తాను త్వరగా పెళ్ళి చేసేసుకుని తమ్ముడ్ని ఓ యింటి వాణ్ణి చెయ్యాలి.. అనుకున్నాడు ఇంక అప్పుడు తనుయిలా కుమిలిపోనక్కర లేదు.

మనశ్శాంతంగా వస్తున్న ఆలోచనల్ని తెంచేసి "అయ్యో వరండాలో లైట్లార్పనే లేదు'. ఇది సంసారుల యిల్లు కాబోతున్నది!" - అని లేచి వెళ్ళి లయిటు తీసేసిఅక్కడే పడక్కుర్చీలో నిద్దరోయేడు శంకర్రావు.

తన గురించి ఏమీ చేసుకోలేకపోవడం మంచితనంకాబోలు. అందుకే శంకర్రావు మంచివాడయి వుంటాడు.

◆ ◆ ◆

రంగు తెర చాటునుంచి ఉదయ భానుడు కొరకొర చూస్తున్నాడు. ప్రకాశం కాఫీ చప్పరిస్తూ అన్నయ్య కేసి ఆశగా చూస్తున్నాడు

"ఒక అమ్మాయిని చూసేన్రా"— అన్నయ్య కొంటెతనం దాచుకోలేకపోయేడు

కానీ, అంతలోనే అతడు సిగ్గుపడిపోయేడు, తనకీ తమ్ముడికీ మధ్యవున్న సోపానాలో అంటుస్తూ చెంపలేసినట్టు ఫీలయ్యాడు. నిత్యమూ తను సంద్రపుటొడ్డున ఒక అందమయిన పిల్లని మూగప్రేమ చేస్తున్నానని చెప్పడం రాలేదు అతనికి!

"ఎవరో చెప్పవూ? " అని ప్రాధేయపడుతున్న తమ్ముడికి "రేపు చెబుతారా!" అని మెల్లగజారిపోయేడు ప్రకాశం వెంటబడ్డాడు. అతని భ్రాతృవాత్సల్యం కట్టలు తెంచుకుంది. "అన్నయ్యా.. పెండ్లికొడుకాయాలనే!" అంటూ చప్పట్లు చరుచుకున్నాడు

శంకర్రావు 'రేపు చెబుతాను' అని ఎందుకన్నాడో అతనికే తెలిసింది కాదు కేటి మీది మాయాపుడి సహజమయినలక అలాగ అనిపించివుంటుంది అనుకోవడమూ, అవడమూ రెండూ ఒకటవుతాయని నమ్మడమే జీవితం తెలిసినా తెలియక పోయినా మానవులందరికీ అది సామాన్య లక్షణం!

◆ ◆ ◆

సముద్రపు హోరు ఎక్కువగా వున్నది ఆకాశం మబ్బుగా బరువుగా వున్నది. వాతావరణం రానురాను నీరసించిపోయి సన్నని చల్లగాలి సాగింది నల్లని మేఘాలు వ్యూహం పన్నుతున్నట్లు పదాతి దళాలు మల్లే నింగిని నిలబడుతున్నాయి గడియో అరగడియో ముసురు పడుతుందని అనిపిస్తున్నది సముద్రపొడ్డు నిర్మానుష్యంగా వుంది!

శంకర్రావు కారు ఏకరో ఊసుకుని వచ్చినట్లు వర్షంలో యీ మసకోమని వచ్చి యింటి గుమ్మంలో మాగింది! తనకేం బాగులేదని పదిసార్లు అనుకున్నాడు శంకరం

"సిజనుకి బుద్దిలేదు!"-విసుక్కుంటూ బూట్లు విప్పుకుని, దబదబా మెట్లే వానలోకి చూస్తూ కొంచెం సేపు కూర్చున్నాడు.

"ప్రకాశం!"-అని కేకవేసి "అసలు యింట్లో లేడేమో! వానలో ఎలాగ వస్తాడు"-శంకరం లేచి ప్రకాశం గదికేసి వెళ్లేడు. మాతృవాత్సల్యం ఆకలిది. "అన్నయ్యా! నువ్వు మంచివాడివి!" అనే తమ్ముడి మాటల్లో అతనికి అప్పుకసాలు వర్షిస్తాయి "ఏం మంచో? అమాంతం ఒక అమ్మాయినిఆరాధంచేస్తున్నాన!"-అని నవ్వుకున్నాడు గుమ్మందాటుతూ!

"ఎక్కడికి వెళ్ళిడో వెర్రి నాగమ్మ!" అనుకుని కుర్చీలో కూలబడ్డాడు తప తప కిటికీ అద్దాల మీద వానకి సంబరపడుతూ

తమ్ముడిగది ఒమ్ముగాలేదు. చిందరవందరగా వుంది మాగజీన్లు, హావ్ లాక్ ఎల్లిసులా పక్కమీద దొర్లుతున్నాయి. డ్రాయరు సగం తీసివుంది గడియారం తొమ్మిది గంటలు కొట్టింది. బయట వాన మొత్తుతున్నందున ఎక్కడ్నించో గంటలు కొట్టినట్టుంది. శంకర్రావుకి విసుగు జనించింది

డ్రాయరు సొరుగు నిండా మూడ్దా మడుచుకుంటూ పూర్తిగా తెరిచేడు. టేబిల్ లాంప్ ఆన్ చేసేడు.

త్రుళ్ళిపడ్డాడు? కాళ్ల క్రింద తివాసి కదిలినట్టయింది! తమ్మి రెక్కిందని! అతని పెదవులు ఒణికేయి!.. కుర్చీ చేతులు దగ్గరయి తన శరీరాన్ని నలిపినట్లయింది.

డ్రాయర్లో చక్కని ఫొటోగ్రాఫు అందులో అందమయిన సోగకనులతో ఒక పిల్ల తనవేపు జూస్తున్నది! క్రిందని ప్రేమతో 'ఉమ' అని రాసివుంది

తమ్ముడ్ని పేక నులిమేద్దామా! తను సముద్రంలో నడిచిపోదామా ఆ వాటో నేలకేసి కొడదామనుకున్నాడు! కలువ కాడలా సాజుగ్గా ఒంగి. కెరటాల్లో అడుకుంటున్న తన అరాధ్య సుందరి ఒద్దని ప్రార్ధించినట్లయింది!

తను తెలీకుండాహృదయం అప్పగించుకుని, వెర్రివాడిలా అయిపోయింది యీ ఉమ కోసమే!! ఇంతటి ఆకస్మాత్తు ఘటనకి అతడు సిద్ధంగా లేడు!

ఒణికిపోయే పెదవులతో, మరిగిపోయే గుండెల్లో నేలకేసి కొడదామనుకున్న "ఉమ" బొమ్మని గుచ్చుకున్నాడు!.

కోపం దుఃఖం.. ఉబుకు మాత్సర్యం వీటికి కట్టుకోలేక అచేతనమై "ఉస్సుర"ని ఆ ఫొటోని కళ్లకద్దుకొని జార్చి వేసేడు!

అతనిలోని అన్నయ్యతలెత్తి "నువ్వు దేవుడివని నమ్ముకున్న నీ తమ్ముడి ప్రాణాలు యివి!— సరచిపో!" అని ఊరడించేడు. తనలోని ప్రియుడు లేచి "ప్రేమకి త్యాగమా అర్థం?" అని వాపోయేడు.

బట్ట పిక్కుని, కళ్లు ఎర్రగా వాచివున్న శంకరం వానలోకి వెళిపోతూ వుండడం అప్పుడే మెట్లు ఎక్కుతూ వున్న ప్రకాశంచూసి "ఏమిటన్నయ్యా' ఏం జరిగింది?" అని గాభరాపడ్డాడు.

తెలివి తెచ్చుకుని శంకర్రావు తమ్ముడి సాయంతో తన గదిలోకి వెళిపోయేడు.

"సినిమాకి వెళ్ళకూడదనుకుంటూనే వెళ్ళి వన్నయ్యా! క్షమించు!" ప్రకాశం క్షమాపణ చెప్పుకుంటున్న వాడల్లా లేచి, డాక్టరుకి ఫోను చేస్తానన్నాడు అన్న వారించేడు.

శంకర్రావు సెలవు పెట్టి ఒక నెల రోజులు స్వగ్రామం వెళతానన్నాడు.

ప్రకాశరావు ఒక్కడే కాదు .. అతని స్నేహ బృందం అంతా ఆశ్చర్యపడ్డారు

"అదేమిటన్నయ్యా! అనకోకుండా యీ ప్రయాణం ఎందుకూ? ఇక్కడ నీ మనశ్శాంతికి ఎవరివల్ల లోపం జరిగింది? అని ప్రాధేయపూర్వకంగా అడిగేడు తమ్ముడు.

"అనుకోకుండా జరగడమూ .. అనుకున్నది అవకపోవడమూ యిదే కాబోలు తమ్ముడూ జీవితం!.." అన్నాడు అన్నయ్య.

రకరకాలుగా అనుకున్నారు కానీ అతగాడి యీ నలతకి కారణం ఊహించడం కష్టం అయింది!

'కరాల బిగువూ నరాల సత్తువ' — డి. వి. ప్రసాదరావు

సున్నా విలువ

శ్రీ పరగటి ప్రకాశం

ఓంకారం నీ రూపం

బ్రహ్మాండ భాండం
గోళాలు - అంతర్గోళాలు
అణువులు - పరమాణువులు
జ్ఞానం - అజ్ఞానం
అండరూపం - పిండరూపం
జీవాత్మ - పరమాత్మ
సమస్తం - నీ స్వరూపం
వేదాంత ధోరణిలో
సున్నా - నీకున్న విలువ

చక్రమై దుష్టులను శిష్టులను
శిక్షించితివి రక్షించితివి
తథాగతుండవై లోక
క్రౌర్యాన్ని శౌర్యాన్ని
నిర్మూలన గావించితివి
చక్రవర్తి అశోకుని చక్రమైతివి
జాతిపిత గాంధీజీ రాట్నమైతివి
ప్రజాప్రభుత బావుటాలో
దేశఘనతను డీటుజేసితివి
వలయమూ నీకెన్ని గతులో!!
యంత్రాలు - కర్మాగారాలు
వాహనాలు - శకటాలు
భూ జల వాయు మార్గాల్లో
విహరించే యినపబళ్ళ
కాలంబన వలయమేగా!
గణితంలో గుణితంగా
భాషకంత - భూషణంగా
శత్రువుకు - భుక్తిగా
ప్రాణికోటికి జీవంగా
నిండినదీ - విశ్వమంత
వేదాంతికి - నిండుసున్నగా
మహాకవికి - చంద్రాకృతిగా
గాయకుని - ధ్యేయంగా
శాస్త్రకారుని విభాగంగా
అనంతరూపంలో
అనంతమైన వలయమా!
ఎంతెంత నీ ఘనతో
అంతంత మా భయం
ప్రత్యక్షం కాకు తల్లి! మా
పరీక్షా పత్రాలయందు.

(నాకు ఫిజిక్సు క్లాసు పరీక్షలో సున్నా వచ్చినందున, ఆభావావేశంలో వ్రాయబడినది)

ఒరిస్సాలో కాంగ్రెసు - గణతంత్ర పరిషత్ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరిచే విషయమై సమావేశమైన గణతంత్ర పరిషత్ యింకా చర్చలు ముగించలేదు.

స్వీకారం

మేకప్
రచన శ్రీకుమార్
వెల రు 1-25
ప్రతులకు విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ-2.

*

మధుర భారతి (రు 2-0-0)
మధుర సంక్రాంతి (రు 1-25)
[illegible]యిత
శ్రీ [illegible] సుబ్బారాయశాస్త్రి
ప్రతులకు భారతీ నికేతన్,
మారుతీనగర్—విజయవాడ-2

*

స్నేహితులు
రచయిత శ్రీ వి యస్. కె
వెల 62 న. పై.
ప్రతులకు
జయా పబ్లికేషన్స్, విజయవాడ-2

*

మాలలూ మనుష్యులే (నాటిక)
ఆత్మశక్తి (నాటిక)
వెల 50 న పై.
రచయిత శ్రీ ఇ జగన్నాథాచారి
ప్రతులకు ఇ జగన్నాథాచారి,
పి. ఎ. టు కలెక్టర్, అనంతపూర్
అని వ్రాయాలి.

*

నా జీవిత కథ నవ్యాంధ్రము
రచయిత
శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు
వెలరూ 7-50
ప్రచురణ
ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ-2

*

శివలీల (బుర్రకథ)
రచన శ్రీ రోహిణి
వెల 0-25 న పై
ప్రతులకు వై సుబ్బారావు
1-8-327 చిక్కడపల్లి, హైద్రాబాద్

*

భ్రమరగీతాలు
రచయిత.
శ్రీ మైలవరపు సూర్యనారాయణమూర్తి
వెల రు. 1-00
ప్రతులకు శ్రీ గోదా గ్రంథమాల
శ్రీమన్నారాయణపురం, ఉల్లిపాలెం,
పోస్టు దివితాలూకా, కృష్ణాజిల్లా.

శ్రీ[illegible]మ్ము
రచయిత: శ్రీ దోర అంకయ్య
వెల 25 న. పై
ప్రతులకు: రచయిత పేర
శ్రీ వీరరాజు హైస్కూలు,
పెద్దాపురం. అని వ్రాయాలి.



ఇటీవల బాపట్ల తాలూకా చెరుకూరులో నేరళ్ళ సుబ్బయ్య ఉన్నత పాఠశాల సారస్వత సమాజ తృతీయ వార్షికోత్సవం జరిగింది. (ఎడమనుండి కుడికి) శ్రీ రాంగోపాల్ (భారతప్రభుత్వ శాస్త్రపరిశోధక, సాంస్కృతిక కళాకారులు), ప్రారంభోపన్యాసకులు "కరుణశ్రీ", కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మాధవపెద్ది నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ వడ్లూరి రామకృష్ణగారు.

శ్రీ రామకృష్ణగారు చిన్నారిలోక సాహిత్యం వ్రాయడంలో సిద్ధహస్తులు వీరి ఆధ్వర్యాన ఈ స్కూలులో "నిజాయితీ అంగడి" ఏర్పాటు చేశారు. అక్కడ అమ్మేవానుంచేరు వస్తువులపై ధరలుంటాయి. విద్యార్థులు డబ్బు చెల్లించి వస్తువులు తీసుకువెళ్ళాలి ఎవరూ లేకుండా అని వస్తువులు దొంగిలించకుండా నైతికస్థాయిని విద్యార్థులకు కలగచేయడం ఈ హైస్కూలు కృషి.

వజన సంఘ కార్యాలయ ప్రారంభం

తంగెడుమల్లె, ఏప్రిల్ 20

నరసరావుపేట తాలూకా తంగెడుమల్లెలో యువజన సంఘ కార్యాలయాన్ని శ్రీ మన్నపాటి వీరయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ [illegible] పాళ్ల కోటయ్యగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ మాలెంపాటి సుబ్బారావు, పంచాయితీ బోర్డు సభ్యులు శ్రీ బాలకోటయ్యగారు [illegible]

[illegible] 80 మంది యువకులు ఊరేగింపు జరిపి, కార్యాలయం ముందు బహిరంగసభ జరిపారు. శ్రీ ధూళిపాళ్ళ రామస్వామిగారు అధ్యక్షత వహించారు. సత్తెనపల్లి తాలూకా యువజన సంఘాధ్యక్షులు శ్రీ [illegible]రావు, శ్రీ కె ఉమామహేశ్వరరావుగార్లు మాట్లాడారు. యువజన సంఘ నిధికి రు 116 లు వాగ్దానాలు వచ్చాయి.

రేడియో

సోమవారం ఏప్రిల్ 27

విజయవాడ

ఉదయం 6-30 శుభోదయం, 35 వాద్యసంగీతం, 6-40 భక్తి రంజని; 7-0 తె వా, 7-15 మీరా ఉదయవర్: హిందూస్థానీ గాత్రసంగీతం (హైదరాబాద్ ఎ నుండి రిలే), 45 సంగీత శిక్షణ, మధ్యాహ్నం 12-30 సంగీతగోష్ఠి డి వి లలితాదేవి, 0 కార్మికులకు, 1-30 లలితసంగీతం, 50 తె వా, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 పసందు దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి (హైదరాబాద్ ఎ నుండి రిలే), 45 ఎస్. పి. వాణి కళ్యాణి (హైదరాబాద్ ఎ నుండి రిలే), 9-15 లయవిన్యాసం, 30 కూచిపూడి యక్షగానాల నుండి పాటలు, 9-45 సంగీతసంచిక, 10-30 సమాప్తి.

హైదరాబాద్

ఉదయం 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం 12-30 జె అండ్ కె [illegible], 2-10 లలిత్ సంగీత్, 2-20 [illegible] నిలయ విద్వాంసుడు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 15 గ్రామస్థులకు, 7-0 తె వా, 15 గ్రామస్థులకు, 7-30 'విశ్వ [illegible]' (పసందు), 9-15 లలిత్ సంగీత్, 9-30 మీరా ఉదయవర్, 0-30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 25

[మధ్యాహ్నం 1 గం వరకు]

బంగారం ధరలు

మేలిమి తులం	124 0 0
[illegible]	123 8 0
[illegible]	79 8 0
వెండి 100 తులాలు	200 0 0
తులం	2 1 0

ధాన్యం ధరలు

14 సెంటులు	రు 29 0 0
సంకరపన్నాలు	27 0 0
12 సెంటులు	26 8 0
అక్కుళ్ళు	25 8 0
కుసుమ	25 8 0

బియ్యం ధరలు

14 సెంటులు	రు 69 0 0
సంకరపన్నాలు	64 0 0
12 సెంటులు	63 0 0
అక్కుళ్లు	59 0 0
కుసుమ	60 0 0

అపరాల ధరలు

మినుములు 240 శే	58 0 0
కందులు	56 0 0
పల్లపెసలు	60 0 0
పచ్చపెసలు 280	60 0 0
పచ్చపెసలు (చిట్టివి) 50/	58 0 0
శనగలు తెల్లవి	50 0 0
,, (పంజాబ్)	55 4 0
ధనియాలు 36 తులాలు 48/	55 0 0
ఉలవలు	39 0 0
అనుములు	44 0 0
పంచదార (పుట్లు)	111 8 0
కొబ్బరికాయల [illegible]	87 4 0
బెల్లం మణుగు	9 8 0
బెల్లం మణుగు 5-0-0	8 12 0
మిర్చి ,, 15-0-0	23 0 0
సీకులు ,,	1 8 0
చింతపండు ,, 6-12-0	12 8 0
[illegible] ,,	65 8 0
వేరుశనగపప్పు [illegible]	
[illegible]	56 8 0
[illegible]	67 8 0
[illegible]	18 14 0
నెయ్యి 180 తులాలు	28 0 0
కొబ్బరినూనె 1000 మద్రాసు	112/-
ఆంధ్ర	130 0 0
[illegible] 100	98 8 0
[illegible]	56 8 0
తవుడు	12 0 0
	13 0 0
[illegible] గోధుమలు	40 0 0
జొన్న ,, 63-0-0	64 0 0
కందిపప్పు 64-0-0	70 0 0
శనగపప్పు	44 0 0
మైదాపిండి	60 0 0

ఆంధ్ర ప్రదేశ్ లో నర్సుల దుస్థితి

నర్సింగ్ మహోదాత్తమైన వృత్తియని పండిట్ నెహ్రూ, రాజకుమారి అమృతకౌర్ గార్లు మొదలుకొని చిన్న చిన్న నాయకులవరకు ఉపన్యాసాలిస్తుంటారు. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలానికి మన జాతీయావసరాలకు 90 వేలమంది నర్సులు కావాలని అంచనా. ప్రస్తుతం అన్ని గ్రేడ్ల ట్రైనింగ్ పొందిన నర్సులు 22 వేల మంది మాత్రమే వున్నారు

పునర్నిర్మిత రాష్ట్రాల్లో మూడవ పెద్దరాష్ట్రమయిన ఆంధ్ర ప్రదేశ్, మిగతా అన్ని విషయాల్లోలాగే ప్రజారోగ్య విషయంలో కూడా చాల వెనకబడియుంది.

1956-61 ప్లాను కాలంలో నర్సింగు విద్యలో శిక్షణయిచ్చేందుకు 4 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి ఆంధ్రప్రదేశ్ కు యింకా అధికంగా నర్సుల అవశ్యకతవున్నా, తగినంతమంది ముందుకు రావడంలేదని మన మంత్రివర్యులు చెప్పడం మన అందరికి విదితమే. సర్వత్రా నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తున్న యీరోజుల్లో నర్సింగుకు యోగ్యులు లభించికూడా ముందుకు రాకపోవటానికి కారణమేమిటి? లోపం యెక్కడుంది?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే నర్సుల దుర్భర పరిస్థితులను కొంచం గమనిస్తే యీ కొరత యెందుకేర్పడిందో కొంతవరకు బోధపడుతుంది.

పనిభారం

ఏడిపార్టుమెంటులోనూ లేనివిధంగా నర్సులు వుదయం 7 గంటలకే డ్యూటీలో వుండాలి. అంటే స్వంత విధులు, స్నానపానాలు చూచుకోటానికే మాత్రం అవకాశంలేదు ఆ డ్యూటీకూడా యే కాగితాలో, పనిముట్లో, యంత్రాలో గాక కేవలం మనుష్యుల ప్రాణాలతో సంబంధించి వుంటుందన్నది తెలిసిన విషయమే ఇది శారీరకంగానూ, మానసికంగాను అతిశ్రమతో కూడినపని. రకరకాల మనః

డ్యూటీ 4,6 గంటలకు మించివుంటుందనుకోను అప్పనా ఒక వారంరోజులు మాత్రమే

5 షాపు గుమాస్తాలు, హోటలు వర్కర్లకు వారానికొక రోజు సెలవిస్తారు ప్రభుత్వోద్యోగులకు ప్రతి ఆదివారము సెలవు, మధ్యలో పండుగ సెలవులుండును ఏంపాపం చేసారో కాని నర్సులకు మాత్రం యీ సదుపాయం లేదు. నెలకొకరోజు "ఆఫ్" అంటూ యిస్తారు. అది కూడా అతికష్టంలో పండుగలు, పబ్బాలు అనుకోటానికి వీల్లేదు

6 సంవత్సరానికొక నెల సెలవుకు హక్కుంది పేరుకేగాని ఆ సెలవు దొరకాలంటే తలప్రాణం తోకకు వస్తుంది పెళ్లిగాము వస్తే సెలవు ఆఖరికి క్యాజువల్ లీవైనా దొరకదు

7. నిరంతర మంటురోగాలమధ్య మసలుతూ, కర్మంకాలి యే క్షయ రోగమో, టైఫాయిడో అంటుకొంటే వాళ్ళగతి అంతటితోసరి. హక్కున్న వటుకు సెలవు తరువాత వుద్యోగం నుండి ఉద్వాసన.

8 సివిల్ సర్జన్ మొదలుకొని హౌస్ సర్జన్లదాకా అందరూ నర్సులపై పెత్తనం చెలాయించేవాళ్ళే చిన్న పొరపాటుకన్నా ఎంతో హీనంగా చిన్నబుచ్చుతూంటారు

9 ఇవన్నీ యిలా వుండగా పదిహేను సంవత్సరాలనుండి వీరికిస్తున్న రేషన్, యూనిఫారం మొదలయిన ఎలవెన్సులు 1-1-1958 నుండి కోతపెట్టింది మన ఆంధ్ర ప్రభుత్వం ఎన్ని విన్నపాలు పంపించినా వినె నాయికే లేదు

సర్వీసు కండిషన్లు

కోతపెట్టిన ఎలవెన్సులు జనవరి 1వ తేదీనుండి తక్షణం కట్టియివ్వాలి ఎలవెన్సులు, జీతభత్యాలు, సర్వీసు కండిషన్లు మద్రాసు రాష్ట్రంలో సమానంగా పెంచాలి నర్సింగు ఆకర్షవంతంగా వుండేట్లు రూపొందించాలి

ఒక నర్సు

ప్రవృత్తులుగల రోగులమధ్య అపస్మారంలో [illegible] పనిచేయాలి రోగులకు పండ్లు కడగించటం, స్నానాలు చేయించటం, పడకలు వేయటం, పుండ్లు కడగటం, కట్లు కట్టటం, మందులు తాగించటం, పథ్యం తినిపించటం మొదలగునవి కడు నేర్పుతోనూ, సున్నితంగానూ చేయాలి అస్వస్థపడే రోగులకు చురుకైన తెలివి నుపయోగించి వాళ్లకు ధైర్యం చెప్పాలి. జేయిక్కతో రోగసంబంధమైన ప్రతిచిన్న మార్పును అతి జాగ్రత్తతో గమనిస్తూ యెప్పటికప్పుడు డాక్టరుకు తెలియజేస్తుండాలి. క్షయ, కలరా, టైఫాయిడ్ మొదలైన భయంకర రోగపీడితుల మధ్య, చావులు, పెడబొబ్బలు, కుళ్ళు దుర్గంధ వాతావరణం కలిసివుండాలి. సమయం పడితే నిద్రాహారాలు మాని డ్యూటీ చేయాల్సి వుంటుంది టైము అయిపోయిందని దులుపుకొని పోవటానికి వీల్లేదు ఎంత గొప్ప డాక్టర్లు వచ్చినా కూడా సక్రమమైన నర్సింగ్ లేకపోతే రాణించదు ఎంతయక్కువ [illegible] లో జీతాలిస్తే మాత్రం వాళ్ళ శ్రమకు విలువ కట్టగలం?

కన్నతల్లి, కట్టుకున్న భార్య, సేవ చేయటానికి సందేహించే పనులన్నీ యిక చేస్తున్న నర్సుల దుస్థితిచూస్తే గుండె కరిగి నీరైపోక తప్పదు ప్రజారోగ్య శాఖలో ప్రధానాంగమైన నర్సులను మన ప్రభుత్వం యెంత నిర్లక్ష్యంగానూ, నీచంగానూ చూస్తుందో చూడండి

1 మొదటిది జీత భత్యాల్లో వ్యత్యాసాలు, ఎంతో చిన్నవైన యితర రాష్ట్రాల్లో కంటె మనరాష్ట్రప్రభుత్వం దాదాపు 35 రూపాయలు తక్కువ యిస్తున్నది కేంద్రప్రభుత్వం క్రింద పనిచేసేవారికంటే దాదాపు 70 రూపాయలు తక్కువ ఒకే రకమైన శిక్షణపొంది, ఒకేరకమైన సేవచేసే నర్సుల జీతాల్లో యింతతేడా యెందుకుండాలి?

2 పదిహేను సంవత్సరాలు సర్వీసు అయినా పర్మనెంటు చేయటంలేదు. ఇంక్రిమెంట్లు సక్రమంగా యివ్వరు

3 నర్సులకు ప్రైవేటు క్వార్టర్సు యివ్వాలని వున్నా ఆచరణలో నూటికి 90 మందికి యీ సౌకర్యం లేదు. క్వార్టర్సు వున్న చోట్ల పెండ్లి అయినవారికివ్వటంలేదు. క్వార్టర్సు సౌకర్యం యివ్వని చోట రు 20 లు యింటి అద్దె అలవెన్సుకు హక్కువుంది. కాని నూటికొకర్తిరు మాత్రమే ఎంతో కష్టంమీద యీ సౌకర్యం సాధించుకోగలుగుచున్నారు

4. [illegible] రాత్రిడ్యూటీ మరీదారుణం 8, 4 నెలలకు ఒక నెల పూర్తిగా నైట్ డ్యూటీ వుంటుంది ప్రతిరోజు రాత్రి 12 గంటలు డ్యూటీ చేయాలి ఇంకేడిపార్టుమెంటులోనూ రాత్రి

సర్వత్రా ఒక కమిటీని నియమించాలి క్వార్టర్సు లేనివారికి కనీసం రు 30లు యింటిఅద్దె ఎలవెన్సుయివ్వాలి వారాంతమున సెలవు, సంవత్సరానికొక నెల కంపల్సరీ సెలవు యివ్వాలి. పగలు డ్యూటీ 8 గంటలు, రాత్రి డ్యూటీ 6 గంటలుగా నిర్ణయించాలి, రాత్రిడ్యూటీ వారం రోజులకంటె మించకుండా చూడాలి క్షయ మొదలైన అంటువ్యాధుల ఆస్పత్రులలో పనిచేసేవారికి "రిస్కు" ఎలవెన్సు రు.30లు యివ్వాలి రోగగ్రస్తులైన నర్సులు తిరిగి ఉద్యోగంలో చేరేదాకా పూర్తి జీతమివ్వాలి వసతముగాని, రోగాల బారిపడినా, చనిపోయినా వారి కుటుంబాలకు పరిహారం యివ్వాలి సంవత్సరం సర్వీసున్న ప్రతినర్సును వెంటనే పర్మనెంటు చేయాలి సక్రమంగా వారికి ప్రమోషన్లు, యింక్రిమెంట్లు యివ్వాలి

ఈ సూచనలు మన ప్రభుత్వం సహృదయంతో స్వీకరించి, అమలు జరిపితే తగినంత మంది అర్హులు నర్సింగుకు తప్పకుండా వస్తారు.

పరిస్థితులు యింత అధ్వాన్నంగా వుండటానికి ముఖ్య కారణం ప్రభుత్వాన్ని నిద్రనుండి మేల్కొల్పటానికి తగిన ఐక్యం నర్సులలో లేకపోవటమే వారికి టి. యన్. ఎ. ఐ అనే సంఘముంది అది నామమాత్రానికే అది ప్రభుత్వంవారి జేబు సంస్థగా తయారైంది. (లేకపోతే నర్సులను ఆ సంఘంలో చేర ప్రోత్సహించండని డి. యం. ఓ. లకు శాఖను లెందుకు వస్తాయి?) ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే నర్సులలో నూటికి 5 గురికన్నా యిందులో సభ్యత్వం లేదు. ఆ చేరినవారైన బలవంతపు ప్రోత్సాహంవల్లనే చేరినట్లు కనిపిస్తుంది సంవత్సరానికి రు 12 లు సభ్యత్వ రుసుము రు 6 లు ప్రవేశ రుసుము వసూలుచేసి ఈ సంఘం దండికి అందుబాటులో లేదు సంఘాన్ని తమ [illegible] వుపయోగించుకుంటున్న పెద్దలందులోవున్నారు అప్పుడప్పుడు యీ సంఘం జరిపించే కాన్ఫరెన్సులు ఒక ఫార్సు. నర్సుల కడగండ్లు, దుర్భరజీవితం కాదు వాళ్ళ చర్చనీయాంశాలు ట్రాన్స్ యిన్ స్పెక్షన్లు, ఎగ్జిబిషన్లు మాత్రమే. అంతా ఒక షో

1951లో మద్రాసు ప్రభుత్వం నిర్బంధంగా చట్టవిరుద్ధంగా కాంట్రాక్టు పేరుతో రద్దుచేసి, పూర్తి ట్రైనింగ్ పుచ్చుకున్న నర్సులను రోడ్లపైకి తోలినవాడే టి యస్ ఎ ఐ బండారం బైటపడింది

ఈ విషవలయం నుండి బైటపడేదెట్లు? నర్సులు తమ కనీస కోర్కెలు సాధించుకోగలిగేట్లు? అందుకు రెండే మార్గాలు.

1. నిజాయితీయున్న నాయకత్వ క్రింద రాష్ట్ర ఆసుపత్రి పనివారు సంఘంలోనైనా చేరాలి, లేదా

2. ప్రత్యేకంగా వర్కర్ల సంఘం స్థాపించుకోవాలి.

సంఘ బలంతో దేన్నైనా సాధించగలుగుతారు. కనుక నర్సులంతా ఏకాభిప్రాయులై ఆలోచించుకొని ఏదో ఒక నిర్ణయానికి వెంటనే రావాలి లేకుంటే వారికీ జన్మలో, యీ ప్రభుత్వంలో మోక్షంలేదు.

పల్నాడు తాలూకా యువజన మహాసభ

గురజాల, ఏప్రిల్ 20

పల్నాడు తాలూకా ప్రథమ యువజన మహాసభ ఏప్రిల్ 19 వ జరిగింది శ్రీ జానపాటి జానకి రామారావుగారు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు సభను ప్రారంభించారు సర్వోదయ కార్యకర్త శ్రీ కోలా లక్ష్మారెడ్డిగారు కూడా మాట్లాడారు

ఉదయం ప్రతినిధుల సమావేశం జరిగింది 22 గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు చర్చలు ఉత్సాహవంతంగా జరిగాయి. జిల్లా యువజన సంఘం తరఫున శ్రీ టి రామాంజనేయులుగారు ఉద్యమచరిత్రను గూర్చి వివరించారు తరువాత ఈ క్రిందివారితో తాలూకా కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు శ్రీ జింకా అంకారావు (అడ్వకేట్) ఉపాధ్యక్షులు శ్రీ కోలా లక్ష్మారెడ్డి (సర్వోదయ కార్యకర్త) కార్యదర్శి శ్రీ జి పేరిరెడ్డి (అడ్వకేటు) సహాయ కార్యదర్శి శ్రీ జె బలరామశర్మగారలుగాక మరి 9 మంది కార్యవర్గ సభ్యులు

నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం త్వరలో అమలుజరుపాలని, గ్రామ గ్రామాన లైబ్రరీలు, క్రీడారంగాలు స్థాపించాలనీ, ఐక్య యువజనోద్యమం నిర్మించాలనీ, నాగార్జునకొండ శిల్పాలు [illegible] కొండపై నిర్మించబోయే మ్యూజియంకు ప్రభుత్వం తప్పించాలని తీర్మానాలు చేశారు

రాత్రికి శ్రీ జానకిరామారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ జె బలరామశర్మగారు యువజన సంఘ పతాకం ఆవిష్కరించారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్. ఏ, శ్రీ దిరుసు చంద్రశేఖరరావు (అడ్వకేటు), శ్రీ కె నాగభూషణశాస్త్రి (తాలూకా ఆర్ యస్ యస్. నాయకులు) శ్రీ టి. రామాంజనేయులు (జిల్లా యువజన సంఘ ఉపాధ్యక్షులు) గారలు యువజన సంఘాల అవసరం గురించి మాట్లాడారు.

తరువాత డాక్టర్ పార్వతీశంగారు ఆటల పోటీలలో, గెలుపొందినవారికి బహుమతులు పంచారు రాత్రి [illegible] ప్రదర్శనాలు జరిగాయి.

అగ్ని ప్రమాదము

నెల్లూరు, ఏప్రిల్ 20

నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకా బోదబండ గ్రామంలో 20వ తేదీన నిప్పంటుకొని సుమారు 40 యిండ్లు, రెండువందల గొర్రెలు, మేకలు కాలిపోయినవి ఇండ్లవారు తేరలను నిరుపేదరైతులు ఈ యిండ్లలోని గింజలు సుమారు 50 పుట్లు కాలిపోయినవి. మొత్తం రు 30000/ లు నష్టము

ప్రాథమిక పరీక్ష ఫలితాలు

(2వ పేజీ తరువాయి)

నుండి 24 27 30 32 34 35 37 38 39 42 44 45 48 49 51 61 63 67 నుండి 70 72 73 75 77 78 79 83 87 88 90 93 96 97.

2601 02 04 07 11 12 21 నుండి 26 28 34 44 46 54 56 57 74 78 82 నుండి 85 91 నుండి 94

2700 09 నుండి 12 15 17 22 23 26 29 37 38 45 48 53 నుండి 56 58 60 61 62 64 65 66 69 71 93 97

2800 01 06 07 08 11 12 17 18 20 22 నుండి 25 27 29 31 36 37 38 40 44 46 48 50 53 54 55 57 61 62 64 65 66 69 70 71 75 నుండి 78 80 81 82 85 87 89 90 91 93 94 98

2904 08 12 14 15 17 32 34 36 41 నుండి 45 47 50 52 53 55 61 62 64 67 70 76 85 88 91 97 98

3001 నుండి 04 06 07 10 12 15 17 18 22 26 27 29 31 32 33 36 నుండి 39 41 45 51 54 56 57 59 66 72 74 76 81 83 84 86 90 92 93 95 96 98 99

3100 02 05 07 నుండి 12 16 22 23 24 27 33 34 36 40 నుండి 45 47 52 55 56 57 61 62 65 67 68 70 71 79 81 85 86 88 89 91 93 94 97

3204 08 09 12 14 29 31 నుండి 34 37 38 46 47 48 53 55 56 57 62 63 65 నుండి 70 72 78 82 83 84 86 87 88 91 93 94 97.

3305 16 19 నుండి 26 28 29 30 33 38 39 40 42 46 48 50 53 54 55 59 60 63 65 66 67 69 70 72 నుండి 75 79 80 81 83 84 85 87 88 90 91 92 95 96 98 99.

3400 01 07 11 12 13 15 18 23 25 28 29 30 32 35 42 43 44 46 48 49 54 55 58 59 60 62 నుండి 65 67 70 నుండి 74 76 81 82 84 88 నుండి 91 94 96 97.

3502 04 05 08 09 11 నుండి 14 16 నుండి 20 24 25 27 32 33 36 37 39 42 47 48 50 51 53 54 55 58 60 63 66 67 69 71 72 73 79 82 85 88 89 92 95 98

3608 10 11 13 15 17 18 20 నుండి 25 41 42 43 45 51 52 55 56 57 68 69 70 73 74 76 88 90 92 94 95 97

3700 01 04 06 నుండి 09 13 15 23 25 32 40 42 43 45 47 48 52 58 61 66 67 70 నుండి 76 80 81 83 నుండి 86 87 90 95 97 99

3800 03 08 20 21 23 27 28 31 33 36 38 నుండి 41 44 45 47 నుండి 54 58 నుండి 63 64 68 69 70 79 నుండి 84 87 89 91 93 94 97.

3907 10 12 13 18 21 25 26 29 35 36 39 నుండి 42 48 49 51 56 57 58 63 73 78 83 86 88 89 92 95 97

4001 03 నుండి 08 10 11 12 15 నుండి 18 20 24 25 27 32 36 37 39 41 43 47 48 51 57 59 60 62 65 72 73 75 76 77 82 83 89 91 93 95 97 99

4101 05 06 10 12 19 20 21 24 25 29 35 38 50 53 56 57 58 64 65 66 69 70 71 78 79 80 83 85 86 93 96 98

4200 01 02 05 08 13 14 15 19 24 26 27 28 30 33 37 41 42 43 46 48 49 51 52 56 61 63 66 68 72 73 74 77 79 80 91 94

4302 17 19 20 22 30 33 నుండి 41 43 44 47 49 50 51 59 63 64 69 నుండి 73 75 77 79 81 83 84 85 87 88 89 91 92 97.

4405 06 13 14 17 19 30 33 35 37 38 39 41 46 53 55 56 57 69 70 71 78 82 84 నుండి 88 90 93 95 98

4502 05 09 11 13 18 19 21 24 25 27 28 30 33 36 నుండి 43 45 46 47 53 56 57 60 62 64 66 72 73 75 76 77 80 83 89 90 93 94

4601 04 05 07 09 11 12 14 15 17 18 23 24 25 27 29 31 33 34 35 41 43 45 48 49 52 55 56 59 60 62 63 65 నుండి 70 72 నుండి 75 77 78 79 86 నుండి 91 93 నుండి 97 99

4700 03 08 09 10 13 18 19 20 21 30 34 36 37 38 41 42 46 47 49 50 51 55 61 62 63 65 67 68 72 75 83 84 85 86 87 89 95 97

4801 02 03 06 నుండి 10 12 నుండి 16 20 22 24 31 33 నుండి 37 42 44 46 51 52 58 59 66 71 72 74 76 80 87 90

4902 04 09 10 12 24 25 34 40 43 49 58 59 60 62 63 64 66 71 73 76 77 78 80 81 83 85 88 89 92 నుండి 95 97.

5001 నుండి 04 06 08 09 13 16 17 23 25 26 29 33 36 41 42 43 49 52 59 65 68 72 84 87 89 91 92 94 96 97

5103 06 07 11 12 14 15 17 19 22 23 28 నుండి 31 38 40 41 43 44 47 56 58 59 63 64 66 69 71 73 77 78 79 82 84 90 91 95 నుండి 98

5201 03 04 05 నుండి 13 15 17 19 20 25 28 29 34 35 39 40 42 44 47 51 నుండి 54 58 59 62 నుండి 67 71 72 75 76 77 80 81 84 నుండి 87 90 93 96 98 99

5306 07 09 11 13 15 17 22 29 33 34 35 37 39 40 41 43 నుండి 46 48 51 నుండి 59 63 69 71 72 74 76 77 78 82 83 87 94 96

5402 12 13 15 18 20 నుండి 25 27 28 30 31 33 నుండి 36 38 39 40 43 44 46 52 56 59 62 72 నుండి 76 78 79 80 84 85 86 89 90 91 93 నుండి 99

5500 నుండి 06 08 10 11 12 15 18 19 21 24 26 31 నుండి 34 42 43 నుండి 50 52 56 58 61 62 64 నుండి 67 70 73 77 78 80 81 84 87 88 90 93 95 96

5602 04 నుండి 07 09 10 11 17 20 నుండి 26 31 32 40 43 46 55 57 58 70 నుండి 74 80 81 82 85 89 93 95 97 99

5703 04 05 09 12 18 20 25 నుండి 28 35 36 41 42 44 45 47 49 57 నుండి 61 63 65 66 67 74 77 86 93 నుండి 95 97 98.

5800 నుండి 03 05 06 07 09 11 నుండి 14 17 23 30 32 34 35 43 45 49 నుండి 52 56 58 నుండి 61 64 65 70 71 76 78 నుండి 82 85 నుండి 88 91 93 95 98 99

5900 01 02 04 11 12 14 19 21 23 24 25 32 33 34 36 42 43 44 49 51 54 56 నుండి 59 61 65 నుండి 68 70 నుండి 73 80 85 86 88 90 93 98.

6000 01 02 05 నుండి 09 13 17 21 23 24 28 నుండి 33 35 36 41 నుండి 47 49 50 51 53 నుండి 56 59 61 63 64 73 79 83 94 95 97.

6101 02 04 08 09 11 13 15 21 22 23 27 28 30 33 36 37 40 47 48 51 53 నుండి 61 68 74 నుండి 78 81 83 88 89 91 94 95 96 99

6203 నుండి 06 11 12 16 20 22 24 25 31 33 36 38 43 48 49 53 నుండి 60 74 నుండి 77 79 80 94 95

6306 09 10 12 15 16 18 19 24 25 32 34 35 38 39 41 44 46 నుండి 49 51 57 58 64 76 77 79 81 82 84 85 86 88 91 94 97.

6401 02 04 05 07 09 15 16 17 19 20 21 23 25 27 28 34 35 36 40 45 47 49 52 58 61 62 65 66 70 72 75 76 77 80 83 86 87 88 90 94 97.

6501 02 03 07 10 నుండి 15 17 18 19 25 నుండి 30 35 39 46 47 48 50 51 53 నుండి 57 61 63 నుండి 66 68 69 71 72 74 76 78 79 80 82 83 92 94 95 97 98

6601 05 నుండి 09 12 నుండి 17 21 23 24 29 34 35 37 39 44 45 46 50 55 56 63 65 66 68 83 88 నుండి 93 95 97.

6703 08 16 19 నుండి 22 24 31 32 33 35 36 38 40 41 44 50 52 54 55 57 66 67 71 78 82 నుండి 87 94 96 97.

6800 01 03 04 06 07 10 11 13 15 17 21 22 23 27 29 30 31 39 40 43 46 53 57 60 62 69 70 72 73 75 77 83 84 87 89 నుండి 93 96 97 99

6900 03 07 13 14 15 17 19 23 24 26 28 34 నుండి 38 41 43 45 48 49 50 53 55 56 59 60 61 63 64 68 69 73 75 76 78 79 85 89 92 93

7004 08 10 నుండి 13 16 17 18 21 23 24 28 30 32 నుండి 36 38 40 41 42 44 46 49 52 53 54 59 60 64 65 67 68 69 72 73 79 85 నుండి 88 91 93 97.

7104 06 08 09 11 13 14 15 19 20 22 23 25 26 27 31 32 33 37 39 43 44 48 నుండి 52 55 56 58 59 61 63 64 70 71 72 74 75 77 80 82 83 84 86 88 89 93 94 97 99.

7202 05 నుండి 09 11 12 14 నుండి 19 21 22 23 26 28 31 నుండి 34 36 37 40 నుండి 43 46 49 51 52 53 56 57 59 60 61 73 77 79 నుండి 86 90 91 92 95 నుండి 99.

7300 02 07 నుండి 10 13 14 17 19 21 23 26 29 నుండి 38 41 42 44 47 49 51 52 53 58 60 62 నుండి 66 70 71 73 76 77 80 82 83 నుండి 92

7401 07 08 09 11 15 16 25 29 30 36 37 38 41 48 51 52 54 55 59 నుండి 71 73 75 77 78 80 82 83 86 88 89 90 92 93 98.

7500 02 05 06 07 10 13 14 19 20 21 24 26 27 28 30 31 34 36 నుండి 41 44 47 48 49 53 55 నుండి 58 60 61 64 66 67 70 నుండి 74 76 79 84 86 87 90 92 93 94 96 97 98

7600 03 04 08 13 16 25 26 27 29 35 37 38 40 44 45 48 51 52 54 55 57 58 63 64 69 70 73 74 76 77 79 నుండి 83 86 87 91 93 94 96

7701 03 04 05 07 09 11 12 14 18 19 20 24 32 34 36 37 39 42 45 46 47 50 నుండి 53 56 57 61 నుండి 64 66 67 69 70 71 76 నుండి 80 82 85 93 96 97

7801 02 03 05 నుండి 08 10 11 14 15 17 18 20 23 24 27 29 32 36 37 38 40 41 44 46 47 49 50 58 61 64 67 68 70 71 80 నుండి 84 87 88 89 92 95

7907 10 14 15 16 21 22 26 27 నుండి 32 35 38 39 45 47 నుండి 50 52 54 55 57 58 59 62 64 65 72 73 76 84 85 91 92 95 96 99

8001 02 03 నుండి 8004

ఆంధ్రప్రదేశ్ నాలుగవ వ్యవసాయ కార్మిక మహాసభ

తణుకు తాలూకా పెనుమంట్రలో మే 25, 26 లలో జరుప నిర్ణయం

పాలమూరు, ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ ప్రయత్నాల సందర్భంలో ఒక ఆహ్వానసంఘాన్ని ఏర్పరచుటకుగాను, ఇక్కడ 16 వ తేదీన వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం [illegible] గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ కర్రి సత్తిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా అంతట నుండి సుమారు 50 మంది కార్యకర్తలు హాజరయ్యారు

మహాసభను పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుమంట్రలో జరపాలని, సభను జయప్రదం చేయుటకుగాను రు 2000 లు మేకలు ధన, వస్తురూపాలలో వసూలుచేయాలని నిర్ణయించారు.

రాజకీయ విభేదాలు లేకుండా సంఘ శ్రేయోభిలాషులందరు ఈ మహాసభను జయప్రదం చేయుటలో అన్ని విధాల తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు

శ్రీ కోండ్రు సుబ్బారావుగారు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగాను, శ్రీయుతులు జుత్తిగ మారియ్య, ద్వారంపూడి నాగిరెడ్డి, దారా వెంకటరత్నంగారలను ఉపాధ్యక్షులుగాను, దిగుపాటి పోలయ్య నారాజుగారిని కార్యదర్శిగాను, పడాల [illegible], మైలవరం రామారావుగార్లను సహాయ కార్యదర్శులుగాను, ఇంకా జిల్లా మొత్తంమీద 16 మందితో ఒక ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

ట్రేడ్ యూనియన్ భవన నిధికి విరాళాలు

గుంటూరు, ఏప్రిల్ 28

శ్రీ ఎస్. ఎ. డాంగే షష్టిపూర్తి మహోత్సవం సందర్భంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆఫీసు భవన నిర్మాణమునకు గాను, ఆంధ్ర ట్రేడ్ డెవలప్ మెంటు కార్పొరేషను పుగాకు కంపెనీ స్టాఫ్ వారు రు 60 లు, శ్రీ జమ్మల వెంకట్రామయ్యగారు రు 10 లు, శ్రీ పోలు సత్యనారాయణగారు రు 10 లు విరాళాలిచ్చారు.

సభలు సమావేశాలు

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం ఏప్రిల్ 27 వ పగలు 1 గం. నుంచి ఒంగోలులో జరుగుతుంది.

◆ ◆ ◆

ఈ నెల 29 వ తేదీన తాడేపల్లిగూడెం తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ, ఉంగుటూరు గ్రామంలో జరుగుతుంది

క్షౌరశాలలపై పన్నురద్దు

ఏలూరు, ఏప్రిల్ 2౦

క్షౌరశాలలపై విధిస్తున్న పన్నును తొలగిస్తూ, ఏలూరు మునిసిపాలిటీవారు ఏప్రిల్ 22 న జరిగిన తీర్మానం చేశారు

ధర్మసాగరంలో కాంగ్రెస్ దౌర్జన్యాలు

వరంగల్, ఏప్రిల్ 21

ఏప్రిల్ 14న కాంగ్రెసు వారు కొందరు రామాపురం గ్రామంలో కమ్యూనిస్టు కార్యకర్తలపైబడి దాడి చేసి ఆమగురిని విపరీతంగా కొట్టి గాయపరచినవార్త 'విశాలాంధ్ర' పాఠకులకు తెలిసినదే.

తిరిగి 18న మూర్కు వెంకటయ్య, మహ్మద్ మౌలాన (పోలీసు పటేలు) గార్లను కర్రలతో కొట్టారు. మరునాడు ఉప్పులయ్య అను గ్రామస్థుణ్ణి, మాతేల నాడు జీల్లుల మల్లయ్య అను వర్కర్నీ కొట్టారు. పిదప 21న ముకుందరెడ్డి మున్నగు దుండగులు దాడిచేసి ముప్పారపు కొమురయ్య, రామస్వామి, వెంకటాద్రిగార్లను తీవ్రంగా కొట్టారు. ఇందులో వెంకటాద్రిగారికి కాలు విరిగిపోయింది.

రామాపురం సంఘటనలలోను, ధర్మసాగరంలో జరిగిన దౌర్జన్యములలోను, మడికొండ పోలీసు [illegible] రత్నారెడ్డి ధర్మసాగరం మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రావుల ముకుందరెడ్డికి మద్దతునిస్తూ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడు కనుక ఈ [illegible] మడికొండ [illegible] వెంటనే బదిలీచేసి, ఇకపైనా కాంగ్రెసువాదుల దౌర్జన్య చర్యలు అరికట్టాలని, పోలీసు డి యస్. పి. గారికి వరంగల్ జిల్లా, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు మెమోరాండం సమర్పించారు.

సాంస్కృతికోత్సవాలు

సింగరాయకొండ, ఏప్రిల్ 23

నెల్లూరుజిల్లా సింగరాయకొండ సాంస్కృతిక మహోత్సవాలు మే నెల 20 వ తేదీనుండి జరుగుతాయి. పోటీదారులు తమ దరఖాస్తులను రుసుంతో పాటు మే నెల 12 వ తేదీలోగా క్రింది అడ్రసుకు అందజేయవలెను. పోటీలలో పాల్గొనువారికి భోజనం, వసతి గృహము ఉచితము

"శ్రీ పి అప్పిరెడ్డి సహాయ కార్యదర్శి సాంస్కృతిక ఉత్సవాల కమిటీ, సింగరాయకొండ, నెల్లూరుజిల్లా."

స్థాపితం 1920
మెహపాడ చర్మ సుఖవ్యాధులకు గ్యారంటీచికిత్స
కేటలాగుడిచితరు
రెడ్డి అండ్ కో.,
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం. (తూ.గో.జిల్లా)

గుర్తుతెలియని శవం

మానుకోట, ఏప్రిల్ 23

మానుకోట తాలూకాలో ఇటీవల హత్యలు తరచు జరుగుతుండటం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే

మానుకోటకు దగ్గరగా [illegible] గ్రామానికి దక్షిణంగా అడవిలో చెట్టుక్రింద గుర్తుతెలియని ఒక మనిషిని హతం చంపినట్లు తెలుస్తున్నది.

ముఖ్య గమనిక

వరిసంటపై కమ్మ అన్ని తెగుళ్ళకూ 'హెక్సరూర్, హెక్సాసాన్ అను పొడి మందుకు, విక్రయములలో కలిపి వాడు పోయినచో అద్భుతమైన ఫలితముంటుంది

వివరములకు

కృష్ణా అగ్రికల్చరల్ ఫర్టిలైజర్సు డిపో, పెద్ద[illegible] సందు, విజయవాడ-2.

రెమీ సౌందర్య పోషకాలు

రెమి, సౌందర్యనాటికం — ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ — 41 72 మీటర్ల మీద సా॥ 8-30 నుండి 8-45 వరకు వినండి

2 గిత్తదూడలు పోయినవి

ఒక దూడ వయసు 3 సం॥లు. కాలి కొమ్ములు 2" వుండును. మూడుమూర్ల మూడుగుడి వున్నది. రెండవ దూడకు 3 సం॥లు ఎర్రని కొమ్ములు 1" వుండును. పెద్ద గిత్తకన్నా కొంచెం పొట్టి. జాడ తెలిపినవారు [illegible] తగిన బహుమతి ఇవ్వబడును.

కేమూరి రంగయ్య,

కాటూరు, కృష్ణాజిల్లా.



శూలహరిణి

పరిణామ శూలకు, లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుండి యున్నను, ఎంత సోడాచప్పు సేవించియున్నను, ఏ వయస్సులో యున్నను ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

10 రోజుల మందు ఖరీదు రు 2½/- ముందుగా రు 5/- అడ్వాన్సు పంపవలెను

ఆనంద వైద్యశాల,

హెడ్ ఆఫీసు: నెల్లూరు.

బ్రాంచి: 177, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు—1

స్టాకిస్టులు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ.

గుడివాడ హనుమంతరావు, తెనాలి

పద్మనాభ మెడికల్ స్టోర్ - గుంటూరు.

పంచన్ లామా ప్రసంగంపై ప్రధాని నెహ్రూ విమర్శ

ముస్సోరి, ఏప్రిల్ 24

టిబెట్ సమస్య శాంతియుతంగా పరిష్కారమై దలైలామా తిరిగి టిబెట్ వెళ్ళగల పరిస్థితి ఏర్పడగలదని తానాశిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్టిలో అన్నారు. దలైలామా ప్రకటనపై పంచన్‌లామా ప్రకటన చాలా ఉద్రిక్తంగా ఉన్నదని, అది ఎవ్వరికీ న్యాయం చేకూర్చదని కూడా నెహ్రూ తెలియజేశారు.

దలైలామాను రెండు గంటల సేపు ప్రధాని నెహ్రూ కలుసుకొనబోయేముందు హడావిడిగా ఈ పత్రికా గోష్టి ఏర్పాటు చేయబడింది.

దలైలామాను గురించి రెండు రోజుల క్రితం పంచన్‌లామా చేసిన ప్రకటన, భారత దేశానికిగాని, దలైలామాకుగాని, కనీసం పంచన్‌లామాకుగాని న్యాయం కల్గించేటట్లులేదు.

భారతదేశానికి రావల్సిందిగా పంచన్‌లామాను తానాహ్వానిస్తున్నాననీ, ఆయన భారతదేశంవచ్చి దలైలామాతోగాని, తన కిష్టమైనవారిని మరెవ్వరినైనాగాని ఆయన కలుసుకోవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు.

పంచన్‌లామాను తాము అన్నివిధాల గౌరవంతో చూస్తామని, చైనా రాయబారిగాని, చైనా రాయబారి కార్యాలయానికి సంబంధించినవారెవ్వరైనాగాని దలైలామాను చూడవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు.

దలైలామాపై తన ప్రభుత్వం ఆంక్షలు విధించకుండా ఉండాలని ఆశ్రయంలో ఉండనీ, కాని దలైలామా మాత్రం ఇప్పుడున్న కష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పరిస్థితికి తగినట్లుగా వ్యవహరించడమూ, మాట్లాడడమూ చేస్తారని ఆశిస్తున్నానని నెహ్రూ అన్నారు. టిబెట్టు పరిస్థితులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని దలైలామా ఆశ్రయంతో ఉన్నారేతప్ప పత్రికా గోష్టి జరపడంలో కాదని ప్రధాని నెహ్రూ చెప్పారు.

భారతదేశం టిబెట్టుపై ఆసక్తి మామూలుగా, చారిత్రాత్మక, భాష, మత దృష్ట్యాయేగాని, రాజకీయదృష్ట్యా కాదని నెహ్రూ పునరుద్ఘాటించారు.

పత్రికా విలేఖరుల నుద్దేశించి మాట్లాడుతూ, వార్తాపత్రికలకు గల శ్రద్ధను తాను మెచ్చుకొంటున్నానని, అయితే యీవిషయాలు ముఖ్యమైనవనీ, అవి అత్యంత ముఖ్యమైన ఫలితాలకు దారితీయగల సంగతిని వారు గుర్తించాలని శ్రీ నెహ్రూ పత్రికా విలేఖరులకు విజ్ఞప్తి చేశారు.

దలైలామాతో తాను సంభాషించిన తర్వాత, సంయుక్త ప్రకటన గాని, ప్రత్యేక ప్రకటన గాని చేసే సమస్య లేదని ప్రధాని అన్నారు.

ఏదైనా ప్రకటన చేయవలసివస్తే అది మామూలు పద్ధతిలోనే చేయడం జరుగుతుందని అన్నారు.

దలైలామా చాల దూర ప్రయాణం చేశారని, ఆయనకు విశ్రాంతి కావాలని ప్రధాని చెప్పారు.

తాను ఒక పెద్ద ప్రయాణీకుని కలుసుకోవాలనే సంగతిని గుర్తించకుండానే, తాను లోగడ నిర్ణయించుకున్న కార్యక్రమం మేరకు ముస్సోరి వచ్చానని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రయాణ ఏర్పాట్లు కుదుర్చుకు ప్రారంభించడానికి శ్రీ నెహ్రూ వచ్చారు.

దలైలామా టిబెట్టుకు తిరిగి వెళ్లేందుకు పరిస్థితులు కల్పించబడ్తాయని తానాశిస్తున్నానని శ్రీ నెహ్రూ వ్యక్తం చేశారు. ఈ విషయాలపై ఉద్రేకపూరిత ధోరణులు, పరిస్థితులను మెరుగుపరచకపోగా, అధ్వాన్న స్థితికి తీసుకుపోతవని నెహ్రూ అన్నారు.

తాను నిర్బంధంలో లేనని దలైలామా చేసిన ప్రకటనకూ, దలైలామా నివాసం చుట్టూ, రక్షణాలయమూ, పోలీసు కాపలా, యినుప ముళ్ళతీగ కంచె [illegible] విషయానికి పరస్పరం [illegible] అని ఒక విదేశీయ విలేఖరి ప్రధానిని ప్రశ్నించాడు.

ఆ ప్రశ్నకు నెహ్రూ యీవిధంగా సమాధానం చెప్పారు.

మీరు రెండు విషయాలను కలగాపులగం చేస్తున్నారు. ఆ రెండూ ఒకటి కాదని నమ్మకం. దలైలామా తనకు తానుగానే ఇక్కడకు వచ్చారు భద్రత, మరికొన్ని జాగ్రత్తలకొరకు మేము కొన్ని ఏర్పాట్లు చేయవలసి వచ్చింది. అది వేరే విషయం.

పరిస్థితి ఏవిధంగా పరిణమిస్తుందో నాకు తెలియదు. దలైలామా కొంతకాలం పెద్ద బృందం అతనితో ఉంటారేమో ఎవరైనా రావాలనుకొంటే దలైలామాను చూడొచ్చు, దలైలామా అనుమతిస్తే చూడవచ్చు.

పంచన్‌లామా చేసిన ప్రకటన అత్యంత ఉద్రిక్తంగా ఉంది.

పెకింగ్ నుండి అధికారికంగా, అనధికారికంగా వెలువడుతున్న ప్రకటనల దృష్ట్యా, టిబెట్టు సమస్య శాంతియుతంగా పరిష్కారమవుతుందని తమకు విశ్వాసముందా అని శ్రీ నెహ్రూను విలేఖరులు ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు నెహ్రూ సమాధానమిస్తూ, ఆ సమస్య పరిష్కారం కావడానికి ఎక్కువ కాలమే పట్టవచ్చునని, త్వరగా పరిష్కారం కాకపోవచ్చు, అయినా ప్రతివారూ అందుకే ప్రయత్నిస్తున్నారు.

ఈ విషయంలో భారత ప్రభుత్వం దౌత్యమార్గాలద్వారా చైనాతో సంప్రదిస్తోందా అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ, అలాంటిదేమీ లేదనీ, కాని దలైలామా భారతదేశం వచ్చి రాజకీయాశ్రయం కోరినప్పుడు భారత ప్రభుత్వం ఆవిషయాన్ని చైనా వారికి తెలియపరిచిందన్నారు.

"భారతదేశంలో కొద్దిమంది దురాక్రమణ వాంఛాపరులు" అని పెకింగు ఆరోపణ చేయడమెందుకని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించాడు. నేనిప్పుడా ప్రశ్నకు సమాధానం చెప్పలేను. ఆ ప్రకటనలో [illegible] స్పష్టమే. టిబెట్టు [illegible] ప్రభావం వలన బాహాటంగా ప్రకటించి వుంటారని, నేననుకుంటున్నాను. అప్పటి బ్రిటిషు ప్రభుత్వం పెకింగు వార్తల్లో ఉన్నట్టుగా ప్రవర్తించారని నిర్ధారించడంగా చెప్పవచ్చు అని శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రధాని నెహ్రూ దలైలామాల సమావేశం దౌత్యచరిత్రలో అపూర్వమని ఒక విలేఖరి సూచించగా, దానికి నెహ్రూ యీలా అన్నారు:

ఇది సహజమే. 8 సంవత్సరాల క్రితం దలైలామా ఇక్కడకు వచ్చి, కొన్ని [illegible] కొన్ని వ్యక్తిగత సంబంధాలేర్పడ్డాయి. మాకిద్దరికీ అర్థంకాని వ్యక్తి కాదు. అతడొక మానవమాత్రుడే. ముస్సోరీలో వారికి కార్యక్రమం లేకపోతే, మేము ఆయనను కలుసుకొనేందుకు తొందరపడేవాళ్ళం కాదు.

మరోప్రశ్నకు నెహ్రూ సమాధానమిస్తూ, దలైలామా ప్రకటనగురించి భారతదేశంలో జరుగుతున్న చర్చలపై వారికి కోపాన్ని, ఆగ్రహాన్ని కల్గించాయని చెప్పవచ్చునని అన్నారు.

రష్యా ప్రముఖులతో కాశ్మీర్ యువరాజు భేటీ

మాస్కో, ఏప్రిల్ 24

కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ కరణ్‌సింగ్ యువరాజు నిన్న మాస్కో చేరుకున్నారు.

ఈవేళ ఆయన సోవియట్ ప్రధాన ఉపప్రధానులలో ఒకరయిన కోజ్లోవ్‌నీ, సుప్రీమ్ సోవియట్ అధ్యక్షవర్గ ఉపాధ్యక్షులలో ఒకరయిన అయిసాన్ యారవ్‌నీ క్రెమ్లిన్ భవనంలో కలుసుకొని మాట్లాడారు.

చైనా నెదుర్కొనేందుకు భారతదేశంతో పాక్ వియ్యం

కరాచీ, ఏప్రిల్ 24

చైనానుండి భారతదేశానికి ప్రమాదం వస్తే, ఆ ప్రమాదాన్ని నివారించడానికి భారత, పాకిస్తాన్ దేశాలు సంయుక్తంగా పోరాడాలంటూ పాకిస్తాన్ నియంత జనరల్ అయూబ్ ఖాన్ నేడు రావల్పిండిలో పత్రికాగోష్టిలో వెల్లడించారు.

వరకట్న నిషేధం బిల్లు: లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వరకట్న నిషేధం బిల్లును ఈవేళ లోక్‌సభలో న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు ప్రకారం వివాహ సందర్భంలో కట్నం పుచ్చుకోవడం, ఇవ్వడంకూడా నేరమవుతుంది. అలాంటి నేరస్థులకు ఆరునెలలవరకు శిక్ష, లేక అయిదువేల రూపాయల వరకూ జరిమానా, లేక రెండూ విధింపబడతాయి.

అయితే వస్త్రాలు, నగల రూపంలో ఇచ్చే కానుకలు దీనినుండి మినహాయింపబడ్డాయి. వీటి విలువ రెండువేల రూపాయలకు మించివుండకూడదు.

చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కట్నం ఇవ్వడానికిగాని, పుచ్చుకోవడానికిగాని చేసుకొన్న ఒడంబడిక చెల్లదు.

కట్నం పుచ్చుకొన్నవారు ఎవరైనా ఆ సొమ్మును వివాహం జరిగిన తేదీ నుండి సంవత్సరంలోగా, వధువుకు వాపసు చేయవలసి వుంటుంది. వధువు మైనర్ అయివుంటే ఆమెకు పద్దెనిమిదేళ్ళు నిండిన తర్వాత వాపసు చేయవలసి వుంటుంది. అంతవరకు ఆ సొమ్ము వధువు ఆస్తిగానే పరిగణించబడుతుంది.

ఇందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వ్యక్తి శిక్షార్హుడవుతాడు. శిక్ష అనుభవించినప్పటికీ, సొమ్ము వాపసుచేయడం మాత్రం తప్పదు.

ఈ బిల్లు ప్రకారం ఆస్తి రావలసిన స్త్రీ, అది చేతికి అందకముందే చనిపోతే, ఆమె వారసులకు ఆస్తి సంక్రమించవలసివుంటుంది.

ఈ బిల్లు చట్టం అయిన తర్వాత, ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో అమల్లో ఉన్న వరకట్న నిషేధ చట్టాలు రద్దు అయిపోతాయి.

చెరకు రైతులకు బోనసు

మంత్రికి రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 25

ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని నిన్న కలుసుకొని, [illegible] విజయవాడ సమావేశంలో రాష్ట్ర రైతుసంఘం చేసిన తీర్మానాన్ని అందజేశారు. [illegible] చెరకు రైతులకు బోనసు చెల్లింపు విషయం ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రి [illegible] ఈ తీర్మానంలో విచారం వెలిబుచ్చుతూ, బోనసు చెల్లింపు విషయంలో ఆంధ్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవాలని కూడా కోరారు.

శ్రీ వై. వి. కృష్ణారావుగారు మంత్రితో, రైతులకు సత్వర న్యాయం చేకూర్చవలసి ఉన్నదన్నారు.

అతనితో జరిగిన చెరకు రైతుల సంఘ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, వివిధ ఫ్యాక్టరీల ప్రతినిధులకు బోనసు సకాలంలో సక్రమంగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

తణుకులోని ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి మాట్లాడుతూ, తాము 1956-57కు, 1957-58కి టన్నుకు రెండు రూపాయల వంతున బోనసు చెల్లించారని అన్నారు. సామర్లకోట పంచదార ఫ్యాక్టరీ ప్రతినిధి మాట్లాడుతూ, 1956-57లో టన్నుకు 46నయాపైసలు చెల్లించామనీ, 1957-58లో దిగుబడి తక్కువగా ఉన్నందున తాము చెల్లించవలసిన అవసరం లేదని అన్నారు. ఉయ్యూరు తదితర ఫ్యాక్టరీల ప్రతినిధులు, తాము కూడా చెల్లిస్తామని చెప్పారు. (వి వి)

ఆంధ్రలో బియ్యం సేకరణ

మిల్లర్లవద్ద గల నిల్వలలో 40 శాతం వశపర్చుకోటానికి చర్యలు

విజయవాడ, ఏప్రిల్ 24

కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నిర్ణయించిన రేట్లకు ఆంధ్ర ప్రదేశ్‌లో కోస్తా జిల్లాల మిల్లర్లవద్దగల ఆహార నిల్వలలో నూటికి నలభై వంతులను కేంద్ర ఆహార అధికారులు స్వాధీన పరుచుకోవడం ప్రారంభించారు.

కేంద్ర ఆహారశాఖ ఈపూట ఇక్కడ [illegible] జాయింటు డైరెక్టర్ శ్రీ కె. ఎస్. కృష్ణన్ నేటి [illegible] పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వరిపంట పండిస్తున్న కోస్తా జిల్లాలలో బియ్యం, వడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, దీనిని అరికట్టే నిమిత్తం ఈ చర్య తీసుకోబడిందని చెప్పారు. ఆంధ్రలో ఆహార ధరలు ఇదివరకు ఎప్పుడూ లేనంత ఎక్కువగా ప్రస్తుతం వున్నాయనీ, ఆహార నిల్వల స్వాధీనం వల్ల ఇవి చాలవరకు తగ్గిపోగలవనీ అన్నారు.

ఈ జిల్లాల్లో [illegible] అసిస్టెంట్ డైరెక్టర్లకు నిల్వలను స్వాధీన పరచుకొనే అధికారం ఇవ్వబడిందని తెలియజేశారు.

జెనీవా చర్చలు

జెనీవా, ఏప్రిల్ 23

సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటనులు జెనీవాలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సాగిస్తున్న చర్చల్లో, అమెరికా ప్రతిపాదించిన ముసాయిదా ప్రణాళికపై అంగీకారం కుదిరే సూచనలు కన్పిస్తున్నవి.

కంట్రోలు కమిషన్ అధికారాన్ని గూర్చి చెబుతూ సోవియట్ ప్రతినిధి ఒక సవరణ ప్రతిపాదించారు.

జిల్లా కౌన్సిళ్ళ బిల్లు కేరళ శాసనసభలో తీర్మానం

తిరువనంతపురం, ఏప్రిల్ 24

కేరళ ప్రభుత్వం రూపొందించిన జిల్లా కౌన్సిళ్ల బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలన్న తీర్మానం నేడు రాష్ట్ర శాసనసభలో చర్చకు వచ్చింది.

స్థానిక స్వపరిపాలనా జిల్లా కౌన్సిళ్ళను నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయిలో వికేంద్రీకృత పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టడం ఈ బిల్లు యొక్క లక్ష్యం.

దీనిపై పి. ఎస్. పి సభ్యుడు శ్రీ కురూప్ మాట్లాడుతూ, పంచాయితీల, మునిసిపాలిటీల నిర్వహణలో ఈ జిల్లా కౌన్సిళ్ళు పెద్ద 'అవరోధాలుగా' వుంటాయన్నారు. దీనికి బదులుగా సలహా సమితులు ఏర్పడ్డం మంచిదన్నారు.

ఈ సూచనను కాంగ్రెసు సభ్యుడు శ్రీ మాథ్యూ బలపర్చారు.

ప్రథమంలో 50 వేల టన్నులు సేకరిస్తాం

హైదరాబాద్, ఏప్రిల్ 24

పెరుగుతున్న బియ్యం ధరలను అదుపులోకి తెచ్చేనిమిత్తం ప్రభుత్వం ప్రథమంలో యాభైవేల టన్నుల మధ్యరకం బియ్యాన్ని సేకరించి, దానిని పట్టణాలకు, ఇతర లోటు ప్రాంతాలకు హుటాహుటిగా పంపిస్తుందని ప్రదేశ్ వ్యవసాయ, ఆహార శాఖల మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

పంపిణీలో సహకార సంఘాలు ఏ విధంగా తోడ్పడగలవో తెలుసుకొనే నిమిత్తం ఈనెల 13వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేయబడిందని కూడ మంత్రి వెల్లడించారు.

బియ్యం సేకరణకై డిప్యూటీ కలెక్టరు హోదాగల ఒక స్పెషల్ ఆఫీసరును నియమిస్తారన్నారు.

స్పెషల్ తహశీల్దారు బియ్యం సేకరిస్తారు అతడు కొనుగోలు తహశీల్దారు అని పిలువబడతాడు.

ఆంధ్రప్రభ దిన, వార పత్రికల సిబ్బంది సమ్మె హెచ్చరిక

మద్రాసు, ఏప్రిల్ 23

"ఆంధ్రప్రభ", దినపత్రిక, "ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక"లను విజయవాడలోని ఒక కొత్త కంపెనీకి అమ్మివేసినట్లు మేనేజిమెంటువారు మొన్నటి రోజు ప్రకటించారు. కొత్త కంపెనీవారు ఈ పత్రికలకు సంబంధించిన సిబ్బంది నంతటినీ పనిలోకి తీసుకోవడం సాధ్యపడకపోవచ్చునని ఆ ప్రకటనలో సూచింపబడింది.

"ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్ ఎంప్లాయీస్ యూనియన్" సభ్యులు "ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్, మద్రాసు"లో పనిచేస్తున్న పత్రికా రచయితల సంఘ సభ్యులు ఏప్రిల్ 20వ తేదీన సమావేశమై మేనేజిమెంటు ప్రకటనపట్ల ఆందోళన వెల్లడించారు.

సిబ్బందికి ముందుగా తెలియజేయకుండా మేనేజిమెంటువారు ఈ నిర్ణయానికి రావడం సరిగాదనే అభిప్రాయం వెలిబుచ్చారు. పై రెండు సంఘాలవారు 1959 మార్చి 31వ తేదీ యాజమాన్యానికి వ్రాసిన జాబులో స్పష్టంగా [illegible] అయినా యజమానులు సిబ్బందితో ఈ విషయం ముందుగా చర్చించి యుండవలసిందన్నారు. [illegible] ఈ 'అమ్మకం' వ్యవహారంలో ఏదో మోసం ఉన్నదని అనుమానించవలసి వస్తున్నదన్నారు.

"ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్"వారు నిర్వహిస్తున్న ఇతర పత్రికల విషయంలో కూడ ఇలాంటి రహస్య పద్ధతులు అవలంబించబడుతున్నాయని అనుమానం వెల్లడించారు.

సిబ్బందిపై విశ్వాసం లేకుండా "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక"లను ఇతర కంపెనీకి అమ్మివేసిన మేనేజిమెంటు చర్యను ఖండిస్తూ తీర్మానించారు. వేతనాల సంఘం నిర్ణయాలవల్ల పత్రికా రచయితలు, అలాగే ఇతర సిబ్బంది న్యాయంగా పొందవలసిన సౌకర్యాలు వారికి లభించకుండా చేయదలచే ఉద్దేశమన్నారు. 1958 నవంబరులో చేసుకొన్న 2½ సంవత్సరాల ఒడంబడికను కాలదన్ని మేనేజిమెంటువారు ఈచర్య తీసుకొన్నారని తీర్మానంలో పేర్కొన్నారు.

ఒడంబడిక గడువు పూర్తి అయ్యేవరకు 1961 మే వరకు, "ఆంధ్రప్రభ"ను విజయవాడకు తరలించబోమని, ఈలోగా ఏ విధమైన రిట్రెంచిమెంట్ వుండదని "ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్" డైరెక్టర్ ఇచ్చిన హామీకి ఇది పూర్తి విరుద్ధమన్నారు.

మేనేజిమెంటువారు తమ నిర్ణయాన్ని మార్చుకొనకపోతే, సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయించిన తేదీన సమ్మె ప్రారంభిస్తామని హెచ్చరించారు.

తిరువనంతపురం, ఏప్రిల్ 23

కేరళ ప్రభుత్వానికి, తిరువాన్కూర్ [illegible] ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియనుకు మధ్య ఒప్పందం కుదిరినందువల్ల, ఆర్ ఎస్. పి నాయకుడు శ్రీ [illegible] తన నిరాహారదీక్షను విరమించారు.

ఆరోగ్యమే మహాభాగ్యము

తాము యింత బలహీనతతో బాధపడనేలా! సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనంద మయ జీవితమును పొందదలచినచో ఫల, పుష్ప రసములతోను, మూలికా సారములతోను తయారైన "నెర్వోటాల్" ఒక సీసాను వాడండి సీసా ఖరీదు రు 5-75 లు మాత్రమే. నూటికి నూరుపాళ్ళ గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి పొందివున్నది.

ఇండియన్ మెడిసన్ హౌస్,

ఫోన్ · 818 విజయవాడ - 2

నేడే చూడండి!

విజయవాడ - శ్రీలక్ష్మీ [illegible]లో

కాంటినెంటల్ ఫిలింస్

సి.ఐ.డి.గరల్

(హిందీ)

గీతాబాలి, బల్రాజ్ సహాని & హెలెన్

Released through · Rambhai Patel & Sons, Gandhinagar — Vijayawada-2.

నేడే
1
విడుదల!
ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి
ఇల్లరికం
నవయుగ రిలీజ్
దర్శకత్వం·టి.ప్రకాశరావు · నిర్మాత·ఎ.వి.సుబ్బారావు

NVKR Adity.

6th Smash Week

విజయవాడ - శ్రీ లీలామహల్‌లో

సిసిల్ బి. డిమిల్లీస్

ది టెన్ కమాండ్ మెంట్స్

THE TEN COMMANDMENTS

రోజూ 2 ఆటలు * సా॥ 5-30, రాత్రి 9-30

ఈ రోజు ఉదయం 9 గం॥ లకు ఆటు లదు

ప్రతి రోజూ పగలు 9 నుండి 12 గంటలవరకు 1. 2 తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

మిత్ర, కుటుంబ సమేతముగా నేడే చూడండి



ఈ నిండు వేసవిలో తొడుగుటకు అన్నివిధముల సదుపాయములు కలిగిన పూర్తిక్రోమ్ బాటా ఈజీని ఎన్నుకొనుట ఉత్తమమైనది.

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

సంపాదకవర్గం: [illegible] (అధ్యక్షుడు) [illegible]